RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 56, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 29 - మే - 2026 , వెల రూ.5/-

# ఇందిరా,ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ప్రజాపాలన







హైదరాబాద్,మే 28(నేటి శుభోదయ):దేశం గర్వించ దగ్గ గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.మైత్రీవనం సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహాన్ని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్ గౌడ్,అజారుద్దీన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ లతో కలసి ఆవిష్కరించిన అనంతరం మాట్లాడిన సీఎం..దేశ చరిత్రను మలుపు తిప్పిన ముగ్గురు మహనీయుల లను అందరు గుర్తుపెట్టుకోవాలన్నారు.అందులో ఒకరు దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన ఓటు హక్కు కల్పించిన బాబాసాహెబ్ అంబేద్కర్,లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచి ప్రపంచం ముందు దేశం తల ఎత్తుకునేలా చేసిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ..ఆ తర్వాత నీతి,నిజాయితీ,ఉక్కు సంకల్పంతో దేశం గర్వించేలా పాలన సాగించిన మూడో తరం గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తన జీవితాంతం గుర్తుండిపోతుందన్నారు.ఎన్టీఆర్ ఏ ఒక్క కులానికో,మతానికో,ప్రాంతానికో పరిమితమైన వ్యక్తి కాదని..ఆయన ఒక వ్యవస్థ అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.నాడు పటేల్,పట్వారీ వ్యవస్థను రద్దు చేసి..ఎప్పుడూ పాలితులుగా మిగిలిపోయిన బలహీన వర్గాలను పాలకులుగా మార్చిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు.ఎంతో మంది సామాన్యులకు ఆయన రాజకీయ భిక్ష పెట్టారని గుర్తు చేశారు.ప్రస్తుతం తమ ప్రభుత్వం ఇందిరమ్మ స్ఫూర్తితో పాటు ఎన్టీఆర్ ఆలోచనా విధానాన్ని కూడా అమలు చేస్తోందని సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు.నాడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పక్కా ఇండ్ల పథకమే..నేటి మా ఇందిరమ్మ ఇండ్లు..నాడు ఆయన తెచ్చిన జనతా వస్త్రాలే..నేటి ఇందిరమ్మ చీరలకు స్ఫూర్తి.ఆస్తిలో ఆడబిడ్డలకు హక్కు కల్పించిన ఎన్టీఆర్ స్ఫూర్తితోనే..నేడు రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తోంది అని రేవంత్ అన్నారు.వ్యవసాయాన్ని పండగ చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని రేవంత్ రెడ్డి చెప్పారు.నాడు ఎన్టీఆర్ యువతకు రాజకీయాల్లో పెద్దపీట వేస్తే..నేడు తమ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందని,మొదటి ఏడాదే రికార్డు స్థాయిలో 67 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని వెల్లడించారు.రాష్ట్రంలో ప్రజా రంజక పాలన సాగుతోందని,2034 వరకు తెలంగాణలో మాదే అధికారమని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ శాఖల చైర్మన్లు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు సంచలన రికార్డు సృష్టించింది నారా లోకేశ్



- మహానాడుకు 11 లక్షల మంది హాజరయ్యారన్న నారా లోకేశ్



## ఎన్టీఆర్ కు భారతరత్న... మహానాడులో ఏకగ్రీవ తీర్మానం

తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అన్న చంద్రబాబు

అమరావతి: చరిత్ర ఉన్నంత వరకు తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోతారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలనేది ప్రజలందరి డిమాండ్ అని చెప్పారు. మహానాడులో చంద్రబాబు మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి, దేశానికి విశేష సేవలు అందించిన ఎన్టీఆర్ కు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వాలని మహానాడులో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో భాగంగానే మహిళలకు 33 శాతం సీట్ల ప్రకటనను నారా లోకేశ్ చేశారని చంద్రబాబు తెలిపారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనేది టీడీపీ సిద్ధాంతమని... ఎన్టీఆర్ ఇచ్చిన ఆ సిద్ధాంతం శాశ్వతంగా కొనసాగుతుందని చెప్పారు. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకోవడం ఎన్టీఆర్ కు తప్ప చరిత్రలో మరెవరికీ సాధ్యం కాలేదని అన్నారు. సినీ చరిత్రలో ఎన్టీఆర్ కు ప్రత్యామ్నాయం లేదని... ఆయన చేసిన పాత్రలు మళ్లీ చేయాలంటే ఆయనే మళ్లీ పుట్టాలని వ్యాఖ్యానించారు.

# తడిసిన ధాన్యం కూడా మద్దతు ధరకే కొనుగోలు చేస్తాం

## ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోంది

- ఎట్టి పరిస్థితుల్లోనూ జూన్ 1 నాటికి కొనుగోళ్లు పూర్తి చేయాలి
- రాబోయే నాలుగు రోజులూ యంత్రాంగమంతా అప్రమత్తంగా వ్యవహరించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి
- అవసరమైతే ప్రైవేట్ లారీలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలు ఉపయోగించుకోవాలి



భువనగిరి: తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లపై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మిగతా 2 లో



## తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఝలక్!

- ఆర్టీసీలో కార్మిక సంఘాలు, గుర్తింపు సంఘం ఎన్నికలు, ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం
- ఈ రెండు అంశాలపై ప్రణాళికాబద్ధంగా కార్మిక సంఘాలే చర్చించుకుని నిర్ణయం వెల్లడించాలి'
- మేడే రోజున ఆర్టీసీ కార్మిక సంఘాలతో జరిగిన భేటీలో ముఖ్యమంత్రి వారికి సూచించిన మాట ఇది



## ఫ్యూచర్ సిటీ దేశానికే తలమానికం కానుంది

### ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోంది

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ నిలవబోతోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

### తిరుగుబాటుదారులపై మమతా బెనర్జీ

## ‘ఊసరవెల్లి’ పేరుతో కవిత!



టీఎంసీలో ముదురుతున్న అంతర్గత సంక్షోభం

‘ఊసరవెల్లి’ పేరుతో కవిత రాసిన మమతా బెనర్జీ

పార్టీలోని అసమ్మతి నేతలను లక్ష్యంగా చేసుకుని విమర్శలు

ద్రోహులకు తగిన శాస్తి తప్పదని పరోక్ష హెచ్చరిక

## యువతకు అవకాశాల వెల్లువ.. నైపుణ్యాలతో సిద్ధంగా ఉండండి

రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నామన్న మంత్రి లోకేశ్

- జెన్-జీతో మంత్రి లోకేష్
- అవకాశాలకు అనుగుణంగా యువతను నైపుణ్య వనరులుగా తీర్చిదిద్దుతాం
- సోషల్ మీడియాలోని ఫేక్ కంటెంట్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచన
- విజయానికి దగ్గరి దారులు లేవని, కష్టపడితేనే ఫలితం ఉంటుందన్నారు
- యువత రాజకీయాల్లోకి రావాలని, టీడీపీ అవకాశాలు కల్పిస్తుందని పిలుపు



అమరావతి: యువత అంకితభావం, సమష్టి కృషి, త్యాగనిరతి వంటి గుణాలను అలవర్చుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. మిగతా 2 లో


## జల వివాదాలు.. రాష్ట్రాలకు మోదీ కీలక సూచన

ఈ విషయంలో కెన్-బెట్వా ప్రాజెక్టు ఓ నమూనాగా నిలవాలి

ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై ప్రధాని సమీక్ష

అంతర్రాష్ట్ర జల వివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలి

ఢిల్లీ: అంతర్రాష్ట్ర జల వివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని రాష్ట్రాలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. మిగతా 2 లో



## హింసాత్మక రాజకీయాలకు తెలంగాణలో స్థానం లేదు

### భారాస నాయకుల వ్యాఖ్యలు ప్రమాదకరం

- భారాస నాయకుల అసలు స్వరూపాన్ని బయట పెట్టింది
- “తెలంగాణ ప్రజల చెమటతో నిర్మించిన సింగరేణి లాంటి సంస్థలను కాలబెట్టండి అని చెప్పడమంటే ఆర్థిక వ్యవస్థపై దాడి చేయడమే
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం



దిల్లీ: మిలిటెంట్ యాక్టివిటీ చేయండి.. సింగరేణి భవనాలు కాలబెట్టండి.. మిగతా 2 లో

## ఆ మాటకు మంత్రి పొంగులేటి కట్టుబడి ఉండాలి: కేటీఆర్

20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా?



సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటే

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదు

# బీజేపీలో కీలక మార్పులు..
# నాలుగు రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులు

ఢిల్లీ: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధిష్ఠానం పలు రాష్ట్రాల్లో పార్టీ నాయకత్వంలో కీలక మార్పులు చేసింది. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, త్రిపుర రాష్ట్రాలకు కొత్త పార్టీ అధ్యక్షులను నియమిస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని బీజేపీ జాతీయ కార్యదర్శి అరుణ్ సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. తాజా మార్పుల ప్రకారం కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డు రవాణా శాఖ సహాయ మంత్రిగా ఉన్న హర్ష్ మల్హోత్రాకు ఢిల్లీ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. వీరేంద్ర సచ్‌దేవా స్థానంలో ఆయన ఈ పదవిని చేపట్టనున్నారు. హర్యానా బీజేపీ నూతన అధ్యక్షురాలిగా డాక్టర్ అర్చనా గుప్తాను, పంజాబ్ రాష్ట్ర అధ్యక్షుడిగా సర్దార్ కేవల్ సింగ్ ధిల్లాన్‌ను, త్రిపుర సారథిగా డాక్టర్ అభిషేక్ దేబ్రాయ్‌ను నియమించారు. నితిన్ నబిన్ బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీలో జరిగిన తొలి పెద్ద పునర్వ్యవస్థీకరణ ఇదే కావడం గమనార్హం. ఈ నియామకాల్లో పంజాబ్ అధ్యక్షుడి ఎంపికకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. వచ్చే ఏడాది పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ మార్పు కీలకంగా మారింది. ప్రస్తుతం ఆప్ పాలనలో ఉన్న పంజాబ్‌లో కాంగ్రెస్ నాయకత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ రాజకీయ అవకాశాన్ని అందిపుచ్చుకుని కీలక శక్తిగా ఎదగాలని బీజేపీ భావిస్తోంది. ఈ కొత్త అధ్యక్షులు త్వరలోనే పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, ఇతర కేంద్ర నాయకులతో సమావేశం కానున్నారు. వీరి నేతృత్వంలో రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో కొత్త కార్యవర్గాల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కానుంది.

# మహానాడు సంచలన
# రికార్డు సృష్టించింది నారా లోకేశ్

అమరావతి: తొలిసారి హైబ్రిడ్ మోడల్ లో నిర్వహిస్తున్న మహానాడు సంచలన రికార్డు సృష్టించిందని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మహానాడు కార్యక్రమాలకు 11 లక్షల మంది క్యాడర్ హాజరయ్యారని ఆయన వెల్లడించారు. ఈ-అటెండెన్స్ లో వీరంతా నమోదు చేయించుకున్నారని తెలిపారు. మహానాడులో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఆయన ఈ వివరాలను వెల్లడించారు. పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలను తీసుకురావాల్సిన అవసరం ఉందని లోకేశ్ అన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచే ఎప్పటికప్పుడు మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. సిద్ధాంత పరంగానే తాము సంస్కరణలు తీసుకొస్తున్నామని... ఎన్నికల కోసం కాదని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామని వెల్లడించారు. జెన్ జీ యువత ఏం ఆశిస్తుందో ఆలోచించి దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీ సిద్ధంగా ఉందని లోకేశ్ తెలిపారు. జగన్ మాదిరి తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోబోమని చెప్పారు. టీడీపీ ప్రజాస్వామ్యబద్ధంగానే ముందుకు సాగుతుందని అన్నారు. జగన్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల పేపర్లను లాక్కుని ఎలాంటి అరాచకాలకు పాల్పడ్డారో అందరం చూశామని చెప్పారు. డీఎస్సీపై జగన్ వేయించిన కేసులన్నింటినీ కోర్టు కొట్టివేసిందని తెలిపారు. జగన్ తన కుటుంబ చరిత్రను తానే తవ్వి తీయించారని లోకేశ్ ఎద్దేవా చేశారు. రాజారెడ్డి అరాచకాలు, బెరైటీస్ గనుల కోసం చేసిన హత్యలు అన్నింటినీ ప్రజలకు తెలియజేసిన ఘనత జగన్ దేనని అన్నారు.

# ఆ మాటకు మంత్రి పొంగులేటి
# కట్టుబడి ఉండాలి

హైదరాబాద్: సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. "ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం. డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాం. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? శపథం చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించాలి. 20 లక్షల గృహ ప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుగుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలి. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత మాది. రూ.70 వేలతో మేం అగ్గిపెట్టె ఇళ్లు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానం. వీకెండ్‌లో ప్రజలు ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్నారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇళ్లు ఎన్నిపడగొట్టిన ఇళ్లు ఎన్ని?.. దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? మీరెన్ని ప్రగల్భాలు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టం" అని కేటీఆర్ పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు..
# కేంద్రానికి కొలీజియం సిఫార్సు

ఢిల్లీ: సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు న్యాయమూర్తుల నియామకానికి రంగం సిద్ధం అయింది. సర్వోన్నత న్యాయస్థానంలో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టుల భర్తీకి సుప్రీంకోర్టు కొలీజియం కసరత్తు చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం, నలుగురు సీనియర్ హైకోర్టు న్యాయమూర్తులను, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ జాబితాలో పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీచంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్ దేవ, జమ్మూ కశ్మీర్ లడఖ్ సీజే జస్టిస్ అరుణ్ పల్లి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వి. మోహన ఉన్నారు. సుప్రీంకోర్టులో పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించి, న్యాయ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ నియామకాలు అత్యంత కీలకమని కొలీజియం తన సిఫార్సులో పేర్కొంది. కొలీజియం పంపిన ఈ జాబితాను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ పరిశీలించి, కేబినెట్ ఆమోదం కోసం పంపుతుంది. కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేయగానే ఈ నియామకాలు ఖరారవుతాయి. ఆ తర్వాత నూతన న్యాయమూర్తులుగా వీరు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ నియామకాలతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య పెరిగి, కార్యకలాపాలు మరింత చురుగ్గా సాగే అవకాశం ఉంది.

# తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఝలక్!

హైదరాబాద్: 'ఆర్టీసీలో కార్మిక సంఘాలు, గుర్తింపు సంఘం ఎన్నికలు, ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం.. ఈ రెండు అంశాలపై ప్రణాళికాబద్ధంగా కార్మిక సంఘాలే చర్చించుకుని నిర్ణయం వెల్లడించాలి'.. మేడే రోజున ఆర్టీసీ కార్మిక సంఘాలతో జరిగిన భేటీలో ముఖ్యమంత్రి వారికి సూచించిన మాట ఇది. 'మాకు యూనియన్ ఎన్నికలు అవసరం లేదు, ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనమే ముఖ్యం, ఆ మేరకే ఆమోద లేఖ సమర్పించాలి' అని కార్మికులు ముక్త కంఠంతో డిమాండ్ చేయటంతో కార్మిక సంఘాల నేతలు ముందు విలీన ప్రక్రియే జరపాలని, జూన్ రెండు రాష్ట్రావతరణ దినోత్సవం రోజున అపాయింటెండ్ డేట్‌ను ప్రకటించాలని పేర్కొంటూ యూనియన్ల వారీగా ప్రభుత్వానికి లేఖలు సమర్పించారు. దీంతో జూన్ రెండున అపాయింటెడ్ డేట్‌పై ప్రభుత్వం నుంచి ప్రకటన వస్తుందని వెయ్యి కళ్లతో కార్మికులు ఎదురు చూస్తున్నారు. అయితే, బుధవారం కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్న రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, త్వరలో ఆర్టీసీలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఆ తర్వాతనే ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన ప్రక్రియ ఉంటుందని ప్రకటించారు. ముఖ్యమంత్రి చేసిన సూచనల ప్రకారం తాము వెల్లడించిన అభిప్రాయానికి ఇది విరుద్ధంగా ఉండటంతో కార్మికులు కంగు తినాల్సి వచ్చింది. మొదట గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించి, ఎన్నికైన సంఘం ప్రతినిధులను.. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీన ప్రక్రియ విధివిధానాలు రూపొందించేందుకు సిఫారసు చేసే అధ్యయన కమిటీలో అధికారులతోపాటు నియమించనున్నట్టు మంత్రి వెల్లడించారు.

### నేతల ఒత్తిడితోనే?

ముఖ్యమంత్రి సూచించటంతో, కార్మికుల ఆకాంక్షల మేరకు కార్మిక సంఘాల నేతలు విలీనమే కావాలంటూ ప్రభుత్వానికి లేఖలు సమర్పించారు. కానీ, లోపాయికారిగా మాత్రం యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని పలువురు నేతలు గట్టిగా ప్రయత్నించారు. యూనియన్లు లేకుంటే ప్రభుత్వం కార్మికులను పట్టించుకోదని, యూనియన్లు ఉండాల్సిందేనని కొందరు నేతలు మాట్లాడిన ఆడియో రికార్డులు ఆ సమయంలో వైరల్ అయ్యాయి. దీంతో యూనియన్లు కాదు, విలీనం కోసమే ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కార్మికులు సంఘాలకతీతంగా నేతలను డిమాండ్ చేశారు. కానీ, చివరకు కొందరు నేతల ఒత్తిడే ఫలించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన ప్రకటనను యూనియన్ల నేతలు ఖండించారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం
# అన్న క్యాంటీన్లు నిర్వహిస్తోంది: పవన్ కల్యాణ్

అమరావతి: దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి సందర్భంగా జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కథానాయకుడిగా ప్రేక్షకుల నీరాజనాలు అందుకుని, ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా పక్షాన నిలిచిన గొప్ప నేత ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ఆయన ప్రవేశపెట్టిన 'రెండు రూపాయలకే కిలో బియ్యం' పథకం చారిత్రాత్మకమైనదని గుర్తుచేశారు. ఎన్టీఆర్ చూపిన అదే స్ఫూర్తితో ప్రస్తుత కూటమి ప్రభుత్వం 'అన్న క్యాంటీన్ల'ను నిర్వహిస్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. పేదలకు అండగా నిలవాలన్న ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళుతున్నామని తన సందేశంలో స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు.

## జల వివాదాలు.. రాష్ట్రాలకు
# మోదీ కీలక సూచన

మొదటి పేజి తరువాయి

సకాలంలో అనుమతులు, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ ద్వారా ఈ సమస్యలను అధిగమించాలన్నారు. ఈ విషయంలో కెన్-బెట్వా ప్రాజెక్టు ఓ నమూనాగా నిలవాలని చెప్పారు. కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు సహా ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై ప్రధాని సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం.. ఖర్చుల పెరుగుదలకు దారితీయడమే కాకుండా, పౌరులకు అవసరమైన సౌకర్యాలను సకాలంలో అందకుండా చేస్తుందని మోదీ వ్యాఖ్యానించినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జల సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవం వంటి అంశాల్లో అవకాశాలను గుర్తించాలని రాష్ట్రాలకు మోదీ సూచించారు. 'స్వచ్ఛభారత్ మిషన్- అర్బన్ 2.0'ను కూడా సమీక్షించారు. నగరాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. కాల్వల వెంబడి, కాల్వలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మార్గాలనూ అన్వేషించాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.

## రాజ్యసభకు వెళ్లాలని హైకమాండ్ కోరింది...
# నేను వెళ్లనని చెప్పాను


కర్ణాటక: కాంగ్రెస్ హైకమాండ్ తనకు రాజ్యసభ సీటును ఆఫర్ చేసిందని, కానీ తాను దానిని సున్నితంగా తిరస్కరించానని కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన సిద్ధరామయ్య వెల్లడించారు.

తనకు జాతీయ రాజకీయాలపై ఏమాత్రం ఆసక్తి లేదని, ఎమ్మెల్యేగా కొనసాగుతానని తెలిపారు. భవిష్యత్తులోనూ రాష్ట్ర క్రియాశీల రాజకీయాల్లోనే కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు, గురువారం మధ్యాహ్నం బెంగళూరులోని లోక్ భవన్‌లో సిద్ధరామయ్య తన రాజీనామా లేఖ అందజేశారు. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ వ్యక్తిగత పనులపై తన సొంత ఊరైన ఇండోర్‌లో ఉండటంతో, ఆయన అందుబాటులో లేరు. దీంతో గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి ప్రభు శంకర్‌కు సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ సమయంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఇతర కేబినెట్ సహచరులు ఆయన వెంట ఉన్నారు. రాజీనామా చేయడానికి ముందు సిద్ధరామయ్య తన నివాసంలో కేబినెట్ మంత్రులకు అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా, కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాల మేరకు తాను సీఎం పదవి నుంచి వైదొలగుతున్నానని, తదుపరి ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపడతారని మంత్రులకు తెలియజేశారు. తాను రాజీనామా లేఖను స్వీకరించానని, దీనిపై గవర్నర్ తుది నిర్ణయం తీసుకుని ఆమోదిస్తారని ప్రత్యేక కార్యదర్శి ప్రభు శంకర్ మీడియాకు తెలిపారు.

## తిరుగుబాటుదారులపై
# మమతా బెనర్జీ 'ఊసరవెల్లి' పేరుతో కవిత!

ఢిల్లీ: తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో అంతర్గత పోరు తీవ్రమవుతున్న వేళ ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ తనదైన శైలిలో స్పందించారు. పార్టీలోని అసమ్మతి నేతలను లక్ష్యంగా చేసుకుని 'ఊసరవెల్లి' అనే పేరుతో పదునైన కవిత రాసి తన ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు. ఎన్నికల పరాజయం తర్వాత పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీని టార్గెట్ చేస్తున్న తిరుగుబాటు నేతలకు ఈ కవిత ద్వారా ఆమె గట్టి హెచ్చరిక పంపారు. "ఆదాయ వనరుల కోసం ఊసరవెల్లి కంటే వేగంగా రంగులు మార్చేవారే అత్యంత ప్రమాదకరం" అంటూ ఆమె కవిత ప్రారంభమవుతుంది. తమ సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం గంటల్లోనే రంగులు, నైజం మార్చేస్తారని, పార్టీ కోసం రక్తం చిందించిన కార్యకర్తల ఆత్మగౌరవాన్ని అమ్ముకుంటారని మమత ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నమ్మకద్రోహానికి పాల్పడేవారికి భవిష్యత్తులో తగిన శిక్ష తప్పదని ఆమె పరోక్షంగా హెచ్చరించారు. "రథ చక్రాలు కదిలినట్లే మీ చక్రాలూ కదులుతాయి. దీనికి తగిన ఫలితం అనుభవిస్తారు" అంటూ కవితలో తీవ్ర స్వరంతో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యేల సమావేశంలో పార్టీని వీడాలనుకునే వారు వెళ్లొచ్చని మమత స్పష్టం చేసినా.. అసమ్మతి చల్లారకపోవడంతో ఈ కవితాస్త్రం సంధించినట్లు తెలుస్తోంది. బుధవారం రాత్రి పోస్ట్ చేసిన ఈ కవిత ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## చంద్రుడి దక్షిణ ధ్రువంలో
# భూగర్భ మంచు.. చంద్రయాన్-2 గుర్తింపు!




ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో అద్భుతమైన ఆవిష్కరణతో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. ఏడేళ్ల క్రితం ప్రయోగించిన చంద్రయాన్-2 మిషన్‌లోని ఆర్బిటర్, చంద్రుని దక్షిణ ధ్రువంపై భారీగా భూగర్భ మంచు నిల్వలు ఉన్నట్లు బలమైన ఆధారాలను గుర్తించింది. ఈ ఆవిష్కరణ భవిష్యత్ అంతరిక్ష యాత్రల గతిని మార్చే కీలక పరిణామంగా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. 2019లో చంద్రయాన్-2 ల్యాండర్ చంద్రుడిపై దిగడంలో విఫలమైనప్పటికీ, దాని ఆర్బిటర్ మాత్రం కక్ష్యలో తిరుగుతూ విలువైన సమాచారాన్ని పంపుతూనే ఉంది. తాజాగా, ఆర్బిటర్‌లోని 'డ్యుయల్ ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపెర్చర్ రాడార్' పంపిన డేటాను అహ్మదాబాద్‌లోని ఫిజికల్ రీసెర్చ్ లాబొరేటరీ శాస్త్రవేత్తలు విశ్లేషించారు. చంద్రుడిపై ఎన్నడూ సూర్యరశ్మి సోకని, అత్యంత శీతలంగా ఉండే శాశ్వత చీకటి ప్రాంతాల ఉపరితలం కింద ఈ మంచు నిల్వలు ఉన్నట్లు వారు నిర్ధారించారు. ముఖ్యంగా, ఫాస్టిని బేసిన్‌లోని ఒక బిలం కింద మంచు ఉనికికి బలమైన ఆధారాలు లభించాయని తెలిపారు. ఈ ఆవిష్కరణ అంతరిక్ష రేసులో వ్యూహాత్మకంగా భారత్‌కు గొప్ప ఆధిక్యాన్ని ఇచ్చింది. చంద్రుడిపై కనుగొన్న ఈ నీటి మంచును భవిష్యత్తులో తాగునీరుగా, శ్వాసకు అవసరమైన ఆక్సిజన్‌గా, రాకెట్లకు అవసరమైన హైడ్రోజన్ ఇంధనంగా మార్చుకోవచ్చు. దీనివల్ల భూమి నుంచి ఇంధనాన్ని మోసుకెళ్లే ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. ప్రస్తుతం అమెరికా, చైనా వంటి దేశాలు చంద్రుని దక్షిణ ధ్రువంపై స్థావరాలు ఏర్పాటు చేసేందుకు పోటీ పడుతున్నాయి. ఈ తరుణంలో, నీటి వనరులు ఎక్కడ ఉన్నాయో కచ్చితమైన సమాచారాన్ని అందించి భారత్ కీలక పాత్ర పోషించింది. చంద్రయాన్-3 విజయంతో పాటు, ఇప్పుడు చంద్రయాన్-2 అందించిన ఈ డేటా ప్రపంచ అంతరిక్ష సమాజానికి అత్యంత విలువైనదిగా మారింది.

# తడిసిన ధాన్యం కూడా మద్దతు ధరకే కొనుగోలు చేస్తాం

భువనగిరి: తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లపై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబుతో కలిసి సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితిని కలెక్టర్ అనురాగ్ జయంతి వివరించారు. సమీక్షకు ముందు యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు పరిశీలించి రైతులతో మాట్లాడారు. రానున్న నాలుగు రోజులూ యంత్రాంగమంతా అప్రమత్తంగా వ్యవహరించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అధికారులకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. అవసరమైతే ప్రైవేట్ లారీలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలు ఉపయోగించుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జూన్ 1 నాటికి కొనుగోళ్లు పూర్తి చేయాలని చెప్పారు. ఎమ్మెల్యేలు కూడా దీనికి సహకరించాలని ఆయన సూచించారు. తమ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి కనీవినీ ఎరుగని రీతిలో దిగుబడులు వచ్చాయని.. ప్రతి గింజనూ రాష్ట్ర ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని ఉత్తమ్ తెలిపారు. ప్రతిపక్షాలు రాజకీయం చేయడానికి యాత్రలు చేపడుతున్నాయన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. భాజపా నాయకులు బస్సు యాత్రలు చేయడం కాదని.. దిల్లీ యాత్ర చేసి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన నిధులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. వడ్లు అంటే తెలియని వారు వాటి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. రైతులకు సంకెళ్లు వేసి నడిరోడ్డుపై తిప్పిన బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేల్ తదితరులు పాల్గొన్నారు.

# హింసాత్మక రాజకీయాలకు తెలంగాణలో స్థానం లేదు

దిల్లీ: మిలిటెంట్ యాక్టివిటీ చేయండి.. సింగరేణి భవనాలు కాలబెట్టండి.. రైలు పట్టాలు కోసేయండి అంటూ భారాస నాయకుడొకరు బహిరంగ వేదిక నుంచి చేసిన వ్యాఖ్యలు అత్యంత ప్రమాదకరమైనవని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. రాజకీయాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడాల్సిందిపోయి యువతను హింస, విధ్వంసం, చట్ట వ్యతిరేక కార్యకలాపాల వైపు ప్రేరేపించడం.. భారాస నాయకుల అసలు స్వరూపాన్ని బయట పెట్టిందని ధ్వజమెత్తారు. ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. "తెలంగాణ ప్రజల చెమటతో నిర్మించిన సింగరేణి లాంటి సంస్థలను కాలబెట్టండి అని చెప్పడమంటే ఆర్థిక వ్యవస్థపై దాడి చేయడమే. ముందు కాలబెట్టు... తర్వాత డబ్బులొస్తాయని వ్యాఖ్యలు చేసిన నాయకులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజంలో హింస, భయాందోళనలు, అరాచక వాతావరణం సృష్టించి రాజకీయ ప్రయోజనం పొందాలని భారాస ప్రయత్నిస్తోంది. జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ కూడా ఇలాగే రెచ్చగొట్టే రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారింది. ఇలాంటి పార్టీల నుంచి అభివృద్ధి రాజకీయాలు ఆశించడం వృథా అని మరోసారి రుజువైంది. తెలంగాణలో హింసాత్మక రాజకీయాలకు తావులేదు. ప్రజలు ఇలాంటి బాధ్యతారాహిత్య నాయకులను, సమాజంలో అశాంతిని సృష్టించే పార్టీలను తిరస్కరించాలి" అని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా
# చెప్పినా జగన్ వినలేదు: అచ్చెన్నాయుడు

అమరావతి: వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు గుప్పించారు. మహానాడులో ఆయన మాట్లాడుతూ... జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని అన్నారు. ఏ రాష్ట్రానికైనా పరిశ్రమల ద్వారానే ఆదాయం, ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. 24 నెలల కూటమి పాలనలో రాష్ట్రానికి రూ. 24 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. పేదలకు రూ. 5కే కడుపు నింపే అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా చెప్పినా.. ఆనాడు జగన్ వినిపించుకోలేదని అచ్చెన్న విమర్శించారు. అన్న క్యాంటీన్లను తొలగించారని దుయ్యబట్టారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకే జగన్ మూడు రాజధానులు అన్నారని విమర్శించారు. మూడు ప్రాంతాల్లోనూ ఎన్నికల్లో జగన్ కు ఎదురుదెబ్బ తగిలిందని ఎద్దేవా చేశారు. 2014-19 మధ్య కాలంలో టీడీపీ హయాంలో ఏపీలో ఎంతో అభివృద్ధి జరిగిందని... కానీ దాన్ని మనం చెప్పుకోలేదని అచ్చెన్న అన్నారు. అదే సమయంలో జగన్ చెప్పిన అబద్ధాలను ప్రజలు నమ్మడంతో 2019లో టీడీపీకి నష్టం జరిగిందని చెప్పారు. ఈసారి ప్రజలకు అలాంటి ఛాన్స్ ఇవ్వొద్దని... మన ప్రభుత్వం చేసిన మంచి పనులను, అభివృద్ధిని ప్రజలకు వివరించి వారిని చైతన్యపరచాలని అన్నారు. రాష్ట్రంలో మరోసారి వైసీపీ అధికారంలోకి రాకుండా పాతిపెడదామని చెప్పారు.

## ఆ పొలాలను కొనుగోలు చేసిన
## తర్వాతే విద్యుత్ టవర్లు వేయండి: పేర్ని నాని

అమరావతి: హై ఓల్టేజ్ విద్యుత్ లైన్ల కారణంగా తమ భూములకు విలువ పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తెలిపారు. మచిలీపట్నం సమీపంలోని కొత్తపూడి గ్రామంలో పోర్టు కోసం విద్యుత్ టవర్ల కోసం అధికారులు మార్కింగ్ చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ రైతులు ఆందోళనకు దిగారు. ఈ రోజు ఆ గ్రామానికి వెళ్లిన పేర్ని నాని రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ... 1994-95లో కొత్తపూడి గ్రామంలోని దళిత, పేద కుటుంబాలకు ప్రభుత్వం పట్టాల రూపంలో భూమి ఇచ్చిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పట్టాలన్నింటినీ ఫ్రీ హోల్డ్ గా మార్చేశారని వెల్లడించారు. ఇప్పుడు పోర్టు అవసరాల కోసం ఆ పొలాల్లో హెవీ విద్యుత్ లైన్ టవర్లను వేయడానికి అధికారులు మార్కింగ్ వేశారని తెలిపారు. రైతులకు ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుండానే మార్కింగ్ వేశారని విమర్శించారు. హై ఓల్టేజ్ విద్యుత్ టవర్ల కారణంగా తమ భూములకు విలువ తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. హై ఓల్టేజ్ విద్యుత్ టవర్లు వేయాలనుకుంటే... ఆ పొలాలను పూర్తిగా కొనుగోలు చేయాలని పేర్ని నాని అన్నారు. ఈ గ్రామ రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## గొడ్డలి పార్టీ అరాచకాల్ని ప్రజలకు పదేపదే చెప్పాలి

అమరావతి: రక్తచరిత్ర రాసేవారు స్వర్ణాంధ్ర ఎలా సాధించగలరని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. వైకాపా పాలనలో రాష్ట్రాభివృద్ధిపై గొడ్డలివేటుతో జరిగిన నష్టాన్ని ప్రజలకు మళ్లీ మళ్లీ వివరించడంతోపాటు, ఆ పార్టీ నైజాన్ని ఎండగట్టాల్సిన బాధ్యత కార్యకర్తలు, నేతలదేనని సూచించారు. తెలుగుదేశంలో ఏ స్థాయి నాయకుడికైనా పార్టీయే ముఖ్యమని.. క్యాడర్, క్యాడర్, క్యాడర్ అనే లక్ష్యంతోనే పనిచేయాలని స్పష్టం చేశారు. 'ఎమ్మెల్యేలు, ఎంపీలే నాయకులు కాదు.. బూత్‌స్థాయిలోని ప్రతి కార్యకర్తా నాయకుడే. మనం తయారు చేయాల్సింది అనుచరుల్ని కాదు.. నాయకుల్ని. కార్యకర్తల్ని గౌరవంగా చూసుకోవాలి. వారికి సముచిత స్థానం కల్పించాలి. ఎవరు విస్మరించినా ఉపేక్షించేది లేదు' అని తేల్చిచెప్పారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం వేదికగా 1,875 క్లస్టర్లను అనుసంధానిస్తూ హైబ్రిడ్ విధానంలో రెండు రోజులపాటు నిర్వహించే మహానాడును బుధవారం ప్రారంభిస్తూ చంద్రబాబు స్వాగతోపన్యాసం చేశారు. విద్య, ఉద్యోగాలతోపాటు స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చామని.. మోదీ నాయకత్వంలో చట్టసభల్లోనూ మహిళలకు 33% రిజర్వేషన్లు సాధిస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. కూటమి విజయంలో మహిళలదే కీలక పాత్రని, ఈ మహానాడును ఆడబిడ్డలకే అంకితం చేస్తున్నామని ప్రకటించారు.

# యువతకు అవకాశాల వెల్లువ.. నైపుణ్యాలతో సిద్ధంగా ఉండండి

: జెన్-జీతో మంత్రి లోకేష్

అమరావతి: యువత అంకితభావం, సమష్టి కృషి, త్యాగనిరతి వంటి గుణాలను అలవర్చుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు యువతను నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మహానాడు సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో "జెన్-జీ" యువతతో ఆయన ప్రత్యేకంగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువత అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ, రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వ దార్శనికతను వివరించారు.

### క్లస్టర్ విధానంతో పారిశ్రామిక ప్రగతి

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ప్రజా ప్రభుత్వం క్లస్టర్ ఆధారిత విధానంతో ముందుకు సాగుతోందని లోకేష్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించామని, డేటా, ఐటీ, క్వాంటం టెక్నాలజీ, రాయలసీమలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధన వనరుల వంటి రంగాల్లో ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. దీనివల్ల ఒకేచోట ప్రధాన పరిశ్రమలతో పాటు, వాటికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, విడిభాగాల తయారీ యూనిట్లు ఏర్పాటవుతాయని, తద్వారా పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ (ఎకోసిస్టమ్) నిర్మితమవుతుందని అన్నారు. "రాష్ట్రానికి ఇప్పటివరకు రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు ముందుకొస్తున్నాయి. ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి" అని ఆయన సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠ్యప్రణాళికలో మార్పులు తెచ్చి, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతకు అందిస్తామన్నారు.ః



### సోషల్ మీడియా ఫేక్ కంటెంట్‌పై అప్రమత్తత అవసరం

సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే తప్పుడు సమాచారం పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని లోకేష్ హెచ్చరించారు. డీఎస్సీ విషయంలో ప్రతిపక్ష నేత నిరాధార ఆరోపణలు చేసి లక్షలాది మంది యువతను ఆందోళనకు గురిచేశారని విమర్శించారు. "మేం పారదర్శకంగా 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేశాం. సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని గుడ్డిగా నమ్మకుండా, వాస్తవాలను సరిచూసుకోవాలి," అని ఆయన యువతకు హితవు పలికారు.

విజయానికి దగ్గరి దారులు లేవు

కష్టపడటం ఒక్కటే విజయానికి మార్గమని, దానికి దగ్గరి దారులు ఉండవని లోకేష్ తన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. "నేను మా నాన్నగారితో పోటీ పడాలంటే ఆయన కంటే ఎక్కువ కష్టపడాలి. నా పాదయాత్రలో రోజూ పోరాటం ఎదుర్కొన్నాను. 2019లో ఓడిపోయినా భయపడలేదు, 2024లో 91 వేల మెజారిటీతో గెలిచాను. ఆ రోజు భయపడి ఉంటే ఇది సాధ్యమయ్యేది కాదు" అని అన్నారు. పరీక్షల్లో విఫలమైతే ఆత్మహత్యలకు పాల్పడటం సరికాదని, ఒక్క ఓటమి జీవితాన్ని నిర్ధారించదని విద్యార్థులకు ధైర్యం చెప్పారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

యువత రాజకీయాల్లోకి రావాలని, తెలుగుదేశం పార్టీ వారికి సముచిత అవకాశాలు కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాలని సూచించారు. మహిళా సాధికారత ప్రతి ఇంటి నుంచే మొదలుకావాలని, వారికి 33 శాతం రిజర్వేషన్ల అమలుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. యువతకు ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ ఏకైక అజెండా అని, పెద్ద పరిశ్రమలతో పాటు ఎంఎస్ఎంఈలకు కూడా అంతే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలు యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులు వేమూరి సాత్విక్, చరణ్ యాదవ్, సత్యసాయి పవన్ కుమార్, ఖ్యాతి వర్ధిని పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ ఈద్గాల వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )సిరికొండ మండలం లోని అన్ని గ్రామాల్లో బక్రీద్ సంబరాలు జరుపకున్నారు త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనా ప్రాంగణాల్లో (ఈద్గా/మసీదులలో) ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. లోకకల్యాణం, శాంతిసౌభాగ్యాలు వర్ధిల్లాలని దైవాన్ని ప్రార్థిస్తూ ప్రత్యేక దుఆలు చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు 'ఈద్ ముబారక్' చెప్పుకుంటూ ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## వివాహిత ఆత్మహత్య కేసులో ముగ్గురి రిమాండ్




(నిజామాబాద్ రూరల్ ధర్పల్లి నేటి శుభోదయ ప్రతినిధి )?ధర్పల్లి: గోవింద్ పల్లి గ్రామంలో అదనపు వరకట్నం కోసం వేధింపుల ఘటనలో వివాహిత కర్రోళ్ల లక్ష్మిత అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో ఆమె భర్త నెహ్రూ, మామ రాజులు, అత్త సత్తెమ్మలను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా ముగ్గురికి 14 రోజుల రిమాండ్ విధించడం జరిగిందని సబ్ ఇన్స్పెక్టర్ కే. వినయ్ తెలిపారు.పంచుల సమక్షంలో విచారించి వారి వద్ద నుండి చరవాణి, ఉరి వేసుకోవడానికి ఉపయోగించిన చీరను, కేసుకు సంబంధించిన పలు ఆధారాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్సై పేర్కొన్నారు.ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన సీఐ బిక్షపతి, ఎస్సై వినయ్, ధర్పల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఏసీపీ ప్రకాష్ యాదవ్ అభినందించారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు..

**పండుగలను సుఖ:సంతోషాల నడుమ, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి.. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులను నమ్మవద్దు -- షేర్ చేయవద్దు.బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఈద్గాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ఐపిఎస్. గురువారం 28 మే 2026 బక్రీద్ పండుగను పురస్కరించుకొని, జిల్లా వ్యాప్తంగా అన్ని ఈద్గాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వివరించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణాలలో హాస్టల్ గడ్డ, నాలసాబ్ గడ్డ, ఇంద్రాకాలనీ, కల్వకుంటా ఈద్గాలను సందర్శించిన జిల్లా ఎస్పీ అక్కడి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ముస్లిం సోదరులకు



బక్రీద్ పండుగా శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలను సుఖ:సంతోషాల నడుమ, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుందని ఎస్పీ పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739కు సమాచారం అందించాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.

## ప్రజలకు సమర్థవంతంగా సేవలందించాలి

ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి:



హనుమకొండ జిల్లా ప్రతినిధి:నేటి శుభోదయ(మే 28); ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతంగా పనిచేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డి అన్నారు.హనుమకొండ జిల్లా నూతన రెవెన్యూ డివిజనల్ అధికారి ( ఆర్డీవో ) గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్, గురువారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఆర్డీఓకు ఎమ్మెల్యే నాయిని శుభాకాంక్షలు తెలుపుతూ మొక్కను బహూకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నూతన ఉత్సాహంతో సమర్థవంతమైన సేవలను అందించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ వేగంగా అందేలా చూడటంలో అధికారుల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వివిధ శాఖల అధికారులందరినీ సమన్వయం చేసుకుంటూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆర్డీఓ వెంకటేష్‌కు ఎమ్మెల్యే నాయిని సూచించారు

# అన్నదాతలు ఆలోచించండి ప్రాణ వాయు వృక్షాలను కాపాడండి




(నిజామాబాద్ రూరల్ నేటి శుభోదయ ప్రతి నిధి )పర్యావరణ ప్రేమికుడు గ్రీన్ జనార్దన్ ఆవేదన మనం చూస్తున్నాము, వరి కోతలు అయిన తర్వాత మిగిలిన వరి కొయ్యలను కాల్చడానికి, వరి కొయ్యలను తొలగించడానికి ఈ మధ్యన రైతు సోదరులు వెనకా ముందు ఆలోచించకుండా వాటికి నిప్పు పెట్టడం జరుగుతున్నది.?అలా నిప్పు పెట్టడం వల్ల ఆ వరి కొయ్యలు కాలుకుంటూ కాలుకుంటూ వచ్చి ఆ పంట పొలాలన్నీ, బీడు భూములన్నీ, పంట పొలాల్లో ఉన్న వరి కొయ్యలు మొత్తం కాలిపోతున్నాయి, గట్ల మీద ఉన్న చెట్లు కాలిపోతున్నాయి. అలాగే కాలుతూ కాలుతూ వచ్చి రోడ్డు పక్కన హరితహారంలో నాటిన (ప్రభుత్వం వారు నాటిన) మొక్కలు, భారీ వృక్షాలు మొత్తం కాలిపోవడం జరుగుతున్నది.ఈ విధంగా కాలిపోతే, ఒక వరి కొయ్యలను కాలుస్తున్నాము అనుకుంటున్నారు. కానీ, ఇది వరి కొయ్యలను కాల్చడం కాదు. ఆ వరి కొయ్యలతో పాటు మన పర్యావరణాన్ని, ప్రకృతిని, మన భూమాతను, బంగారు పండించే భూమాతను కాల్చేస్తున్నాము మనం. మీరు ఒక్కసారి ఆలోచించండి రైతు సోదరులారా. రైతు సోదరులు మన దేశానికి వెన్నెముక. మన వెన్నెముక లాంటి రైతు సోదరులు ఒక చిన్న తప్పిదం వలన ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయి. ఏ విధంగా అంటే, మనం వరి కొయ్యలను కాల్చడం వలన భూమి అంతా సగ భాగం నాశనమైపోతున్నది. ఆ భూమిలోని మిత్ర పురుగులు, నత్తలు లాంటి ఇంకా ఎన్నో రకాల మిత్ర పురుగులు ఉంటాయి పంటలకు మేలు చేసేటివి. ఆ మిత్ర పురుగులు మొత్తం కాలిపోతున్నాయి. మరి ఈ భూసారం మొత్తం కోల్పోతున్నాం. ఈ భూసారం మొత్తం కోల్పోయిన తర్వాత, పంటలు పండించడానికి భూమిలో సారం లేకుండా అయిపోతున్నది. సారం లేకుండా అయిపోతే మనం ఏం చేస్తున్నాం? విషం లాంటి రసాయన ఎరువులు తీసుకొస్తున్నాం. ఆ విషం లాంటి రసాయన ఎరువులు తీసుకొచ్చి మనం మళ్లీ విపరీతంగా రసాయన మందులు చల్లడం జరుగుతున్నది. ఈ విధంగా సారం లేకుండా చేసి, మళ్లీ విషపూరితమైన మందులు చల్లుతున్నాం. దానితో పాటు ఈ పంట పొలాలను, పంట భూములను తగలబెట్టడం వల్ల, దాని నుంచి వచ్చే పొగ వల్ల కాలుష్యం మన వాతావరణం విపరీతంగా కాలుష్యం అయిపోతుంది. దానివల్ల వాతావరణంలోకి, గాలిలోకి చాలా చాలా స్థాయిలో కార్బన్ డై ఆక్సైడ్ రిలీజ్ అవుతుంది. దీనివల్ల మనకు ఈ వేడి, ఎండాకాలంలో గాని వేడి, చలికాలంలో గాని, వర్షాకాలంలో గాని విపరీతంగా వేడి పెరిగిపోతున్నది. వాతావరణంలో వేడి పెరగడానికి ఈ మంటలు (చెత్తను కాల్చడం గానీ, ఈ వరి కొయ్యలను కాల్చడం గానీ) ఇదొక పెద్ద ప్రధాన కారణం. మనం ఈ మధ్యనే చూశాం కదా ఢిల్లీలో. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాలు, ఏది మన హర్యానా, పంజాబ్ లాంటి రాష్ట్రాల్లో, ఆ చుట్టుపక్కల రాష్ట్రాల్లో పంటలకు పంటలకు మధ్యలో ఆ గ్యాప్‌లో, ఆ గ్యాప్‌లో మరి వరి కొయ్యలను గానీ, గోధుమ కోసిన తర్వాత మిగిలిన వాటి కొయ్యలను గానీ కాల్చడం వలన విపరీతమైన కాలుష్యం, పొగ. ఆ పొగకు ఢిల్లీలోని వాహనాల పొగ తోడై, ఢిల్లీలో విపరీతంగా కాలుష్యం పెరిగిపోతున్నది. బయటికి రావాలంటేనే ప్రజలు భయపడే పరిస్థితి వచ్చింది. ఆ విధంగా మరి మనం కూడా ఆ విధంగా కాకుండా ఉండాలంటే, వరి కొయ్యలను మరి ఏ విధంగా తొలగిస్తారో మీరు చూడండి.వీలైనంత మటుకు హార్వెస్టర్లతో కోస్తున్నప్పుడు మనం వీలైనంత మటుకు కిందికి, ఎంత వీలైతే అంత కిందికి కోయించే ప్రయత్నం చేయండి. లేదంటే ఆ వరి కొయ్యలను అలాగే కలిపి దున్నండి, అది ఎంతో బలమైనది. ఆ వరి కొయ్యలను కలిపి దున్నండి. ఆ కలిపి దున్నితే, వరి కొయ్యలను అలాగే కలిపి దున్నితే మనకది ఎంతో సారవంతమైనది. అవి కుళ్లి మన పంటలకు బలాన్ని చేకూరుస్తాయి. బలాన్ని చేకూరుస్తాయి అని తెలిపారు

## ఖమ్మం పరిసర ప్రాంతాల్లో ఉన్న దాబాలపై పర్యవేక్షణ నిల్

**పుడ్ సేఫ్టీ అధికారి కే తీవ్రమైన అనారోగ్య సమస్య**

**మామూళ్ల మత్తులో పుడ్ సేఫ్టీ యంత్రాంగం**



ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో ఉన్న హోటళ్ళు, పరిసర ప్రాంతాల్లో ఉన్న దాబాలపై పర్యవేక్షణ నిల్ అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. కనీసం వారానికి ఒకసారి అయినా తనిఖీలు నిర్వహించిన పాపాన పోలేదు అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఈ తనిఖీలకు సంబంధించిన వివరాల కోసం ఇటీవల కాలంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తే అనేక ఆసక్తికరమైన విషయాలు బట్టబయలైన నమ్మలేని నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే... ఖమ్మం నగరానికి కూత వేటు దూరంలో ఉన్న అనేక దాబాలలో పరిస్థితి చూస్తే అపరిశుభ్రంగా, కల్తీ నూనెలు, బూజు పట్టిన నాన్ వెజ్ పదార్థాలు దర్శనం ఇస్తున్నాయి. అయా దాబాలలో బాల కార్మికులతో పనులు చేపట్టినట్లు తెలుస్తోంది. ఎందుకు తనిఖీలు నిర్వహించడం లేదు అని ప్రశ్నించే దైర్యం ఏ ఒక్క అధికారి లేదంటే ఆ శాఖ పనితీరు ఎలా ఉంటుందో అర్థం అవుతుంది మరి. జీవితాలకు సంబంధించిన ఆహారం విషయంలో ఇలాంటి అనారోగ్యంతో బాధపడుతున్న జిల్లా స్థాయి అధికారి మన జిల్లాకు అవసరమా అనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఆ శాఖ పరిధిలో పని చేస్తున్న సిబ్బందిని చూస్తే ముచ్చట వేస్తోంది. పొంతన లేని సమాధానాలు వారి నుంచి వినబడుతున్నాయి. కేవలం ఉద్యోగం కోసం మొక్కుబడిగా విధులకు హాజరు అవుతున్నాం అంతే అనే సమాధానం వినిపిస్తోంది. మామూళ్ల కోసం మాత్రమే మేము విధుల్లో ఉంటున్నాం అని చెప్పక తప్పదు. ఇక్కడ పని చేస్తున్న జిల్లా స్థాయి అధికారి నెల నెలా కోట్ల రూపాయల విలువైన ఆస్తులను కూడా బెట్టుకోవడం



షరా మామూలే అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఇక్కడ పనిచేస్తున్న అధికారి ఖమ్మం రూరల్ మండలంలోని ఒక గ్రామంలో కోట్ల విలువైన భూములను కొనుగోలు చేసి వ్యవసాయ క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇక్కడ ఖరీదైన పంటలను సాగు చేస్తున్నారు అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. మరోవైపు బంగారం, వెండి తదితర వస్తువులను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇంతా జరుగుతున్నా ఏసిబి అధికారులు ఎందుకు ఆ అధికారి పై దృష్టి సారించటం లేదు అని ప్రశ్నిస్తున్నారు.



ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, ఏసిబి అధికారులు తక్షణమే దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. ఇది ఇలా ఉండగా ఆ శాఖ ఇన్ చార్జి అధికారి లోకేష్ ను వివరణ కోరగా తాను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కార్యక్రమంలో ఉండటం కారణంగా తనిఖీలు నిర్వహించ లేక పోతున్నామని చెప్పడం కొసమెరుపు.

## - తెలుగు ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి వేడుకలను కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో స్వర్ణభారతి కమ్మవారి కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో నేతలు మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆయన అమలు చేసిన పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ లోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, ఉపాధ్యక్షురాలు కర్నాటి రమాదేవి, సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, నల్లమల ఆనంద్, మేదరమెట్ల స్వరూపరాణి, పోతినేని భూమేశ్వరరావు, కోలేటి నవీన్, నంబూరి ప్రసాద్, తాళ్లూరి మురళీకృష్ణ, బండి రవికుమార్, బతినేని ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న మంత్రి సీతక్క



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 28,(నేటి శుభోదయ),తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు కూడా పాల్గొన్నారు. అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. సమ్మక్క-సారక్క దేవాలయాన్ని అభివృద్ధి చేసినట్లుగానే భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని కూడా మొదటి విడతలో రూ.351 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులకు సహకరించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.భవిష్యత్తులో భద్రాచలం దేశవ్యాప్తంగా ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క ఆశాభావం వ్యక్తం చేశారు. తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వరరావు, ఆలయ ఈవో దామోదర్, సర్పంచ్ పూనెం కృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## చెట్లను తగలబెట్టే నిర్లక్ష్యం, తృటిలో తప్పిన ప్రాణాపాయం

**ఖమ్మం జిల్లా వైరా మండలం రెబ్బవరం గ్రామం వద్ద ఘోర ప్రమాదం: టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు కారుపై పడ్డ భారీ కొమ్మ, బోల్తా కొట్టిన ఫార్చునర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: పంట పొలాల్లో వ్యర్థాలను కాల్చడం, రోడ్డు పక్కన చెట్లకు నిప్పు పెట్టడం ఎంత ప్రమాదకరమో హెచ్చరించే మరో ఘోర ఉదంతం గురువారం వెలుగుచూసింది. టిజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ప్రయాణిస్తున్న ఫార్చునర్ కారు ప్రమాదానికి గురైంది. ఖమ్మం జిల్లా వైరా మండలం రెబ్బవరం గ్రామం సమీపంలో రోడ్డు పక్కన ఉన్న ఒక పెద్ద చెట్టుకు ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. మంటల తాకిడికి ఆ చెట్టు లోపల పూర్తిగా కాలిపోయి బలహీనపడింది. సరిగ్గా ఏలూరి శ్రీనివాసరావు కారు ఆ ప్రాంతాన్ని దాటుతున్న సమయంలో, ఒక్కసారిగా ఆ చెట్టు భారీ కొమ్మ విరిగి కారుపై పడింది.దీంతో నియంత్రణ కోల్పోయిన ఫార్చునర్ కారు రోడ్డుపైనే బోల్తా కొట్టింది.కారు అద్దాలు పూర్తిగా పగిలిపోయి వాహనం తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, అదృష్టవశాత్తూ కారులో ఉన్న ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. తృటిలో ఒక పెద్ద ప్రాణాపాయం తప్పింది.- ఇప్పటికైనా మారదాం, ప్రాణాలను పణంగా పెట్టొద్దు పొలాల్లో నిప్పు పెట్టకండి, పంట కోతల తర్వాత చేలల్లో మిగిలిన వ్యర్థాలను, గడ్డిని తగలబెట్టడం వల్ల ఆ మంటలు రోడ్డు పక్కన ఉన్న చెట్లకు వ్యాపిస్తున్నాయి.- చెట్లను కాల్చడం నేరం పచ్చని చెట్లను, రోడ్డు పక్కన నీడనిచ్చే మహావృక్షాలను కాల్చడం వల్ల అవి లోపల గుల్లబారి ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. --- ప్రయాణికులకు శాపం మీ చిన్న నిర్లక్ష్యం రోడ్డుపై వెళ్లే అమాయక ప్రయాణికుల ప్రాణాలను బలితీసుకునే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా పంట పొలాలను, రోడ్డు పక్కన ఉన్న చెట్లను తగలబెట్టే అలవాటును మానుకోండి. ప్రకృతిని రక్షించండి. తోటి మానవుల ప్రాణాలను కాపాడండి.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

**మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం అని తెలంగాణ రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఖమ్మం నగరంలో గల ఐఎంఏ హాల్ నందు నిరుద్యోగ యువత కోసం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి రూపొందించిన రాకేష్ రెడ్డి క్లాసెస్ యాప్ ను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తో కలిసి కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత ప్రతి ప్రభుత్వం మీద ఉంటుందన్నారు.రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులను పట్టించుకోకుండా ఉద్యోగాల ఊసే లేకుండా మెస్సిలను పట్టుకొని తిరుగుతున్నాడు.కేసీఆర్ ప్రభుత్వంలో 1.60 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చాం అని తెలిపారు. 2014-2023 వరకు 40వేల ఉద్యోగాలకు నియామకాలు చేపట్టి ఉద్యోగాలు ఇచ్చే క్రమంలో ఎన్నికలు నోటిఫికేషన్ వల్ల ఇవ్వేలేక పోయాం అని తెలిపారు. వాటినే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్టుగా చెప్పుకుంటుంది.ఏ ఉద్యోగం ఖాళీ అయిన వాటికీ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పెట్టి భర్తీ చేయ్యాలి కానీ ఇప్పటివరకు ఈ ప్రభుత్వం ఏ ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదు అని చెప్పారు. నేను ఎమ్మెల్యే అయిన కొత్తలో ఖమ్మం జిల్లా గ్రంథాలయంలో నిరుద్యోగులు చదువుకోవడం కోసం కనీసం కూర్చోడానికో కుర్చీ కూడా లేదు అలాంటి దానికి అన్ని సదుపాయాలు కల్పించనం అని తెలిపారు.శలైబ్రరిలో చదువుకునే స్టూడెంట్స్ తినడానికి ఇబ్బందిగా ఉంది అని అడగ్గా 5రూపాయలు భోజనం ఏర్పాటు చేసాం అని గుర్తు చేశారు. ప్రియాంక గాంధీని పిలిచి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి 4000వేలు ఇస్తాం అన్నారు. చదువుకునే పిల్లలకు స్కూటీలు ఇస్తాం అన్నారు.వారు ఇచ్చిన స్కూటీలతో ఖమ్మంలో ట్రాఫిక్ జాం అవుతుంది అని ఏద్దేవా చేసారు.ప్రభుత్వంలో లేకపోయినా నిరుద్యోగుల కోసం ఎంతో కొంత సాయం చేయాలనే ఉద్దేశంతో రాకేష్ రెడ్డి ఉచితంగా యాప్ రూపొందించి ఇవ్వడం చాలా ఆనందదాయకం అని అభినందించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, బొల్లం మల్లయ్య యాదవ్, నాయకులు ఆర్ జే సి కృష్ణ,బచ్చు విజయ్ కుమార్, పగడాల నాగరాజు, నాగండ్ల కోటేశ్వరరావు,కూరాకుల వలరాజు,బత్తుల మురళి, గిరిబాబు,గాదె అనిల్,మోరంపూడి సాయి,మాటేటి కిరణ్, సంజీవరావు,రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## 46వ డివిజన్ అభివృద్ధి అంతా గత పాలనలో - పువ్వాడ అజయ్ కుమార్ హయాంలోనే




ఖమ్మం, నేటి శుభోదయ ::: మురికి కూపంలా ఉన్న ప్రాంతంలో పార్క్ నిర్మించి ప్రజలకు ఆహ్లాదాన్ని అందించింది మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హయంలోనే అని బిఆర్ ఎస్ నాయకులు స్పష్టం చేశారు. పార్క్ పక్కన రోడ్డు వేసింది అజయ్ కుమార్ అని తెలిపారు. అనేక ప్రాంతాల్లో ఉన్న షాప్పుల దగ్గర రోడ్డు వేసింది అజయ్ కుమార్ అని అన్నారు. ఆర్ జే సి కాలేజీ ముందు రోడ్డు వేసింది అజయ్ కుమార్ అని, సమీకృత కూరగాయల మార్కెట్ కట్టింది అజయ్, కురుమ సంఘం ముందు రోడ్డు వేసింది అజయ్, సైడ్ డ్రైన్లు నిర్మించింది అజయ్, 5 బ్లాక్‌లో రోడ్డు వేసింది అజయ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఇంటికే తీసుకెళ్లి అందించింది అజయ్ కుమార్ మాత్రమే అని తెలిపారు. కరెంట్ కష్టాలు రాకుండా 2 ఫేజ్ నుండి 3 ఫేజ్‌కు మార్చింది అజయ్ కుమార్ హయంలోనే అని తెలిపారు. అభివృద్ధి పేరుతో పార్టీలు మారిన నాయకులకు నా సూటి ప్రశ్నా అని తెలిపారు. ఏ ఒక్క పేదవాడి జీవితం అయినా మార్చారా నిన్ను నమ్ముకుని నీతో నడిచిన వారిలోఎవరికైనా నిజమైన న్యాయం చేశారా అని ప్రశ్నించారు. అభివృద్ధి అంటేనే ఆర్థిక అభివృద్ధి కాదు, డివిజన్ ప్రజల జీవిత ప్రమాణాలు పెంచడం అని తెలిపారు. మాటలు కాదు, మార్పు కనిపించాలి. హామీలు కాదు, అభివృద్ధి జరగాలి.ప్రజలు అన్నీ గమనిస్తున్నారు అని తెలిపారు.

## దండా జ్యోతి రెడ్డి కి పరామర్శల వెల్లువ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల నాలుగోవ డివిజన్ మాజీ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి కి గురువారం ఉదయం ఛాతి నొప్పితో మమత హాస్పిటల్ నందు జాయిన్ అయ్యాడు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు, ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉంది. హైదరాబాద్ నుండి వచ్చిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఆ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు.

## నా చిన్నప్పటి నుండి ఎన్టీఆర్ అంటే అభిమానం

**: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ నందు ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, తాటి వెంకటేశ్వర్లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచే రూపం నందమూరి తారక రామారావు అని అన్నారు. కుల వివక్షరహిత పార్టీని నిర్మాణం చేసిన ఘనత ఎన్టీఆర్ ది అని చెప్పారు. నా చిన్నప్పుడు దివిసీమ ఉప్పెన వచ్చినప్పుడు ఎన్టీఆర్ ఖమ్మం వచ్చినప్పుడు అభిమానులు బ్రహ్మరథం పట్టారు అని గుర్తు చేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ పార్టీ స్థాపించి అందరి మన్ననలు పొందారు.ప్రాంతీయ పార్టీలు 25 సంవత్సరాల పైబడి వున్న పార్టీలు తెలుగు దేశం పార్టీ ఆ తరువాత భారత రాష్ట్ర సమితి మాత్రమే అని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ట్యాంక్ బండ్ ఎక్కడలేని విధంగా ఎన్టీఆర్ విగ్రహాని ఏర్పాటు చేసి ఎన్టీఆర్ చరిత్రని శిలా ఫలకాలపై లికించ్చాం వాటిని ధ్వసం చేశారు. అంత ద్వేషం ఎందుకని ఎన్టీఆర్ అందరివాడని పార్టీలకు అతీతంగా అయనపై అందరికి గౌరవం ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో అధ్యక్షులు వల్లభనేని రామారావు నాయకులు కూరాకుల నాగభూషణం, ఆర్ జే సి కృష్ణ,పగడాల నాగరాజు,బచ్చు విజయ్ కుమార్,కర్నాటి కృష్ణ,తాళ్లూరి జీవన్,బిక్కసాని ప్రశాంతి లక్ష్మి జస్వంత్,నాగండ్ల కోటేశ్వరరావు, బత్తుల మురళి,సామినేని హరిప్రసాద్,వీరు నాయక్,పొన్నం వెంకటేశ్వర్లు, సిరిపురపు సుదర్శన్,మోరంపూడి ప్రసాద్ కొల్లు పద్మ, షకీనా, జయకర్, రావూరి శ్రీను, హరిప్రసాద్, కోటేశ్వరరావు, గుత్తా రవి,రామారావు, ప్రదీప్, వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత ఆన్లైన్ విద్యను సద్వినియోగం చేసుకోండి

**: మాజీ ఎంపీ నామ – లక్ష్యంతో చదివి రాణించండి యువతకు మాజీ ఎంపీ నామ పిలుపు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో "రాకేష్ రెడ్డి ఈ – క్లాసెస్ యాప్ "ను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన కోచింగ్ అందించాలనే లక్ష్యంతో చక్రవర్తి రూపొందించిన ఈ యాప్‌కు ఎనుగుల రాకేష్ రెడ్డి ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమన్నారు. నిపుణుల బోధనతో ఇంటి నుంచే మొబైల్ ద్వారా క్లాసులు వినే అవకాశం ఉందన్నారు. తక్కువ ఖర్చుతో పోటీ పరీక్షలకు సిద్ధమవ్వొచ్చని, యువత క్రమశిక్షణతో చదివి లక్ష్యాలు సాధించాలని సూచించారు. బిట్స్ పిలానీ యూనివర్సిటీ నుంచి విద్యాభ్యాసం పూర్తి చేసిన రాకేష్ రెడ్డి మంచి ఉద్యోగా వకాశాలను వదులుకొని స్వగ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు. ప్రతి ఒక్కరి వద్ద ఉన్న మొబైల్‌ను సద్వినియోగం చేసుకొని ఈ యాప్ ద్వారా ఉచిత ఆన్‌లైన్ విద్యను పొందాలని, పోటీ పరీక్షల్లో రాణించాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, బొల్లం మల్లయ్య యాదవ్, ఆర్జెసి కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్, నాయకులు పగడాల నాగరాజు, నాగండ్ల కోటేశ్వరరావు, లకావత్ గిరిబాబు, మోరంపోడి ప్రసాదరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, మాటేటి కిరణ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి అంతర్జాతీయ రూపురేఖలు

**- మంత్రి పొంగులేటి ఆదేశాలతో రూపుదిద్దుకుంటున్న సమగ్ర మాస్టర్ ప్లాన్**

**- చారిత్రక క్షేత్రంలో వారసత్వ శాఖ ఉన్నత స్థాయి బృందం క్షేత్రస్థాయి పరిశీలన**



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: నేలకొండపల్లి బౌద్ధ మహాస్తూపాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కసరత్తును వేగవంతం చేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ క్షేత్రం అభివృద్ధి కోసం రూ. 2.50 కోట్ల నిధులు మంజూరైన సంగతి తెలిసిందే. అయితే ఈ నిధులతో పాటు ఈ చారిత్రక క్షేత్రానికి అంతర్జాతీయ స్థాయి హంగులు అద్దేందుకు ఇంకా ఎంత వ్యయం అవుతుంది, ఎలాంటి పనులు చేపట్టాలనే అంశాలపై సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించిన నేపథ్యంలో గురువారం వారసత్వ శాఖ ఉన్నత స్థాయి బృందం ఇక్కడ క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది.

**- డి.పి.ఆర్ రూపకల్పన కోసం ఉన్నత స్థాయి బృందం**

తెలంగాణ వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాటి, బుద్ధవనం ప్రాజెక్ట్ మెంటార్ సి.ఆంజనేయ రెడ్డి నేతృత్వంలోని ఉన్నతాధికారులు, పురావస్తు నిపుణుల బృందం నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని విస్తృతంగా పరిశీలించింది. మంజూరైన రూ. 2.50 కోట్ల నిధుల వినియోగంతో పాటు, భవిష్యత్ నిధుల అంచనాలు, ల్యాండ్ స్కేపింగ్, పర్యాటక హంగుల రూపకల్పనపై నిపుణుల బృందం క్షేత్రస్థాయిలోనే సుదీర్ఘంగా సమీక్షించింది.

**- ఎన్‌జీఆర్ఐ సహకారంతో భూగర్భ సర్వే**

మాస్టర్ ప్లాన్‌లో భాగంగా, కేవలం ఉపరితల తవ్వకాలకే పరిమితం కాకుండా ఎన్‌జీఆర్ఐ సహకారంతో భూగర్భ జియోఫిజికల్ సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. దీనిద్వారా భూగర్భంలో దాగివున్న చారిత్రక అవశేషాలను శాస్త్రీయంగా వెలికితీసి రక్షించనున్నారు. అలాగే, పర్యాటక వసతుల విస్తరణ కోసం సుమారు నాలుగు ఎకరాల భూమిని సేకరించాలని తీర్మానించారు.

**- ఆధునిక పర్యాటక వసతులు**

ఇక్కడ పర్యాటకుల కోసం చరిత్రను ప్రతిబింబించే త్రీడీ ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, ఆడియో-విజువల్ గ్యాలరీలు, ఓపెన్ ఎయిర్ అంఫీ థియేటర్, అంతర్జాతీయ స్థాయి వాకింగ్ మార్గాలు, లైటింగ్ వంటి మౌలిక వసతులను ఈ నివేదికలో చేర్చనున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు, పూర్తి వ్యయ అంచనాలతో కూడిన ఈ 'సమగ్ర నివేదిక' ను రాబోయే రెండు నెలల్లో ప్రభుత్వానికి సమర్పిస్తామని వారసత్వ శాఖ డైరెక్టర్ వెల్లడించారు.

## ఎన్టీఆర్ జననమే ఒక చరిత్ర

**: మాజీ ఎంపీ నామ**

**- సినీ, రాజకీయ రంగాల్లో చరిత్ర సృష్టించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ : మాజీ ఎంపీ నామ**

**- ఎన్టీఆర్ కు కేంద్రం భారతరత్న ప్రకటించాలి : మాజీ ఎంపీ నామ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎన్టీఆర్ జననమే ఒక చరిత్ర అని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా గురువారం ఖమ్మం నగరం లోని లకారం ట్యాంక్ బండ్ నందు ఉన్న 54 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు నివాళ్లు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగాల్లో చరిత్ర సృష్టించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి డా. నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని ఆయన సేవలను స్మరించుకుంటున్నట్లు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్టీఆర్ వ్యక్తిత్వం, సినీ మరియు రాజకీయ రంగాల్లో ఆయన సాధించిన ఘనతలు భావితరాలకు కూడా స్ఫూర్తిగా నిలుస్తున్నాయని నామ తెలిపారు. తెలుగు చలనచిత్ర రంగానికి ఆయన అందించిన విశిష్ట సేవలు, రాష్ట్ర ప్రజల కోసం చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజకీయ నాయకుడిగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూనే విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఎన్టీఆర్ తన హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. పటేల్--పట్వారీ వ్యవస్థ రద్దు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, రూ.2 కిలో బియ్యం, జనతా వస్త్రాల పంపిణీ, పేదలకు గృహ నిర్మాణాలు వంటి కార్యక్రమాలు సామాజిక న్యాయానికి నిదర్శనంగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ పథకాలు పేదలకు ఆర్థికంగా, సామాజికంగా ఎంతో భరోసా కల్పించాయన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించడం తెలుగు ప్రజల చిరకాల కోరిక అని నామ పేర్కొన్నారు. ఆయన దేశానికి, తెలుగు జాతికి చేసిన సేవలను గుర్తించి భారతరత్న పురస్కారం ప్రకటించాలని తాను 17వ లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు కోసం ఆనాడు పార్లమెంటరీ పార్టీ నేతగా ఉండి 15వ లోక్‌సభలో తాను చేసిన పోరాటం అలాగే ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల సహకారం, అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో పాటు నాటి లోక్‌సభ స్పీకర్‌తో ప్రత్యేకంగా మాట్లాడి పార్లమెంట్ ప్రాంగణంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు జరిగిందన్నారు. ఎన్టీఆర్ మరణించిన 17 సంవత్సరాల తర్వాత 2013 తాను తాను ఎంపీ గా ఉన్న సమయంలో ఆ విగ్రహం ఏర్పాటులో భాగస్వామ్యం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అంతేకాకుండా ఖమ్మంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 54 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, తెలుగు జాతి గర్వించదగ్గ మహానేతకు ఇది నిజమైన నివాళిగా నిలిచిందని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటు కార్యక్రమాల్లో కూడా తాను భాగస్వామ్యం అయినట్లు తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ స్ఫూర్తిని భావితరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఆయా ప్రాంతాల్లో విగ్రహాల ఏర్పాటుకు కృషి చేసినట్లు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కేసీఆర్ కూడా తన హయాంలో ఎన్టీఆర్ లా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, బొల్లం మల్లయ్య యాదవ్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బచ్చు విజయ్ కుమార్, ఆర్జేసీ కృష్ణ తో పాటు పలు మండలాల నుండి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



## మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**- కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం**

**- గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**- ఎస్సీ కాలనీల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయింపు**

**- ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం**



ఖమ్మం, ఎర్రుపాలెం, నేటి శుభోదయ ::: మధిర నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి రహదారులు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ఆలయ పునర్నిర్మాణ పనులకు వరుసగా శంకుస్థాపనలు చేశారు.ముందుగా ఎర్రుపాలెం మండలం గోసవీడు గ్రామంలో" 2 కోట్ల 80 లక్షలతో గోసవీడు నుండి రామకృష్ణాపురం వరకునిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, 35 లక్షలతో గోసవీడు ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, 2 కోట్లతో రామన్నపాలెం నుండి కట్లేరు చెరువు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఇనగాలి గ్రామంలో 6 కోట్ల 75 లక్షలతో ఇనగాలి నుండి సైదెల్లిపురం వరకు, 3 కోట్ల 75 లక్షలతో ఇనగాలి నుండి సిద్ధినేని గూడెం వరకు నిర్మించనున్న బిటీ రోడ్డు నిర్మాణ పనులకు, 31 లక్షలతో ఇనగాలి ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ములుగుమాడు గ్రామంలో కోటి 29 లక్షలతో చేపట్టిన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు, ములుగుమాడు నుండి నాగవరప్పాడు వరకు 3 కోట్ల 75 లక్షలతో,ములుగుమాడు నుండి సైదెల్లిపురం వరకు 3 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, ములుగుమాడు ఎస్సీ కాలనీలో 63లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.తక్కెలపాడు గ్రామంలో 4 కోట్ల 50 లక్షలతో తక్కెళ్ళపాడు నుండి మధిర ఆర్ అండ్ బి రోడ్డు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, 69 లక్షలతో తక్కెల పాడు ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.పెద్ద గోపవరం గ్రామంలో 132/33 కేవీ ఎర్రుపాలెం సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, జమలాపురం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. నిధుల కొరత లేకుండా పనులు వేగంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ప్రధాన రహదారులతో పాటు మారుమూల గ్రామాల అనుసంధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, మౌలిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టడం జరిగిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్వశక్తి మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందనీ, సబ్‌స్టేషన్ల ఏర్పాటుతో స్థానిక రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## అయిల్ సువర్ణ,సత్తయ్య గౌడ్ కుమారుడు శ్రీధర్ (రాగి అంబలి)పంపిణి

-వేసవి కాలం(రాగి అంబలి)తో ఆరోగ్యం సుభిక్షం

-మానవసేవ యే మాధవసేవ అంటు మాదాయిపల్లి అయిల్ సువర్ణ,సత్తయ్య గౌడ్ కుమారుడు శ్రీధర్(రాగి అంబలి)పంపిణి




నేటిశుభోదయ:తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గర మాదాయిపల్లిఅయిల్ సువర్ణ,సత్తయ్య గౌడ్ కుమారుడు శ్రీధర్కుమార్ (రాగి అంబలి) పంపిణి,చేసి వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ... వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆయిల్ శ్రీశైలం గౌడ్,మదవులు,రాములు,,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ వేడుకల్లో పాల్గొని మైనారిటీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన పులిమామిడి రాజు



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: సదాశివపెట్టపట్టణ సమీపంలోని ఎంక్కెపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఫారూక్ నివాసంలో ఏర్పాటు చేసిన బక్రీద్ పండుగ వేడుకల్లో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని వారి కుటుంబ సభ్యులందరికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, ప్రేమకు, సహనానికి ప్రతీక అని పేర్కొన్నారు. మత సామరస్యాన్ని పెంపొందించే గొప్ప పండుగలలో బక్రీద్ ఒకటని అన్నారు.ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో, ఆనందాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని కోరుకున్నారు. పేద ప్రజలకు సహాయం చేయడం బక్రీద్ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ప్రతి కుటుంబంలో సంతోషం, ఆరోగ్యం నెలకొనాలని ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. చివరగా మరోసారి ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి వారు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో వారి మిత్రులు రమేష్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, రహాన్, ఫారూక్, అనిల్, గుణాకర్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## బక్రీద్ పర్వదిన పండుగకు శుభాకాంక్షలు తెలియజేసిన చింత సాయినాథ్



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి :సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు, యువ ఐకాన్, తెలంగాణ బీఆర్ఎస్ నాయకుడు చింతా సాయినాథ్, సదాశివపేటలోని ఆధునిక ఈద్గా వద్ద ముస్లింలందరికీ ఈద్-ఉల్-అధా శుభాకాంక్షలు తెలిపారు. పండుగల సందర్భంగా సదాశివపేటలో గంగా జామన నాగరికతను ప్రోత్సహించే పని చాలా కాలంగా ఒక సంప్రదాయంగా వస్తోందని ఆయన అన్నారు. దేశ భద్రత, అభివృద్ధి కోసం, ముఖ్యంగా సంగారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రార్థించాలని ఆయన ముస్లింలందరినీ కోరారు. సంగారెడ్డి నియోజకవర్గం నుండి హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులందరికీ ఆయన అభినందనలు తెలిపారు. వారి ప్రార్థనలలో సంగారెడ్డి అభివృద్ధి, శ్రేయస్సు కోసం ప్రార్థించాలని వారిని కోరారు.



## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

రైతుల పక్షపతి మంత్రి శ్రీధర్ బాబు. బిజెపి నేతల ఆరోపణలు ఆవాస్తవం

డిసిసి అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్




మంథని, మే -28, నేటిశుభోదయ :రాష్ట్రంలోని రైతులందరి సంక్షేమమే లక్ష్యంగా తమ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పెద్దపల్లి డిసిసి అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్ స్పష్టం చేశారు. రైతు భరోసా పర్యటన భాగంగా మంథనిలో పర్యటించిన బిజెపి నాయకులు తమ నేత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండించారు. రాజకీయంగా తమ ఉనికిని చాటు కోవడం కోసం బిజెపి నాయకులు చేసిన ఆరోపాలు అవాస్తవమన్నారు. మంథని నియోజకవర్గం తో పాటు రాష్ట్రంలోని రైతులందరికీ సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. వారి కోసం ఎరువులు, విత్తనాలు, సాగు నీరు అందుబాటులో ఉంచు ఉంచుతూ ఆదుకుంటున్నారన్నారు. పండించిన పంటలకు మద్దతు ధర చెల్లించడంతోపాటు అదనంగా మరో 500 బోనస్ చెల్లిస్తూ రైతులను ఆదుకుంటున్నారన్నారు. ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో కురిసే అకాల వర్షాలతో తడిసిన రంగు మారిన ధాన్యాన్ని సైతం తమ ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసి ఆదుకుంటామని ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఐటీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబులు ప్రకటించిన విషయం బిజెపి నాయకులకు తెలియకపోవడం విచారకరమన్నారు. రైతులకు అందుబాటులో గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలను కల్పించిందన్నారు. అక్కడక్కడ ఉన్న చిన్న సమస్యలను భూతద్దంలో పెట్టి చూపెట్టడం సరికాదు అన్నారు. బిజెపి నాయకులు ఎన్నడు రైతుల పక్షాన నిలబడి మాట్లాడింది కానీ వారిని ఆదుకున్న తీరు చరిత్రలో లేదన్నారు. ఇప్పటికైనా రాజకీయశీ కోసం బిజెపి నేతలు తమ ప్రభుత్వాన్ని బదనాం చేయడం మానుకోవాలన్నారు.

## త్యాగానికి ప్రతీక -"బక్రీద్ పండుగ"

పరకాలలో ఘనంగా బక్రీద్ వేడుకలు: చైర్మన్-డిసిసి-అధ్యక్షులు: ఇనుగాల.



పరకాల: నేటి శుభోదయ, (సీనియర్ జర్నలిస్ట్ మౌళి ఆర్షం) మే 28; త్యాగానికి భక్తికి ప్రతీక బక్రీద్ పండుగని వరంగల్ కూడా చైర్మన్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామిరెడ్డి అన్నారు.పరకాల పట్టణంలోని ఈద్గా ప్రాంగణంలో గురువారం బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పర్వదిన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం ప్రజలందరికీ హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ త్యాగానికి, భక్తికి, కరుణకు ప్రతీక బక్రీద్ పండుగ అని కొనియాడారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాలు వర్ధిల్లాలని, ప్రజలందరూసుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. మన ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. ముస్లిం సోదరుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లౌకికవాదానికి పెద్దపీట వేస్తూ, ముస్లిం మైనారిటీల దీర్ఘకాలిక స్థిరమైన అభివృద్ధి, సంక్షేమం కోసం బడ్జెట్లో రికార్డు స్థాయిలో నిధులు కేటాయించిందని స్పష్టం చేశారు. ముస్లిం సోదరుల సామాజిక, ఆర్థిక, విద్యా అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కీలక పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ముస్లిం ప్రజలు పాల్గొన్నారు.



## త్యాగ సందేశాన్ని చాటిన బక్రీద్ వేడుకలు



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో గురువారం బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సమీపంలోని ఈద్గా వద్ద ప్రత్యేక సామూహిక ప్రార్థనలు నిర్వహించిన మత పెద్దలు బక్రీద్ పర్వదినం త్యాగం, ప్రేమ, సహనానికి ప్రతీక అని వివరించారు.ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ భాస్కర్ గౌడ్ ముస్లిం సోదరులకు పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామంలో సౌహార్ద వాతావరణం మరింత బలపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు ఎండి. మక్బుల్, జబ్బార్ ఖాన్, హఫీజ్ ఖాన్, ఖాలిక్ మౌలిసాబ్, నసీరుద్దీన్, అర్మాన్ మౌలిసాబ్, జాహెద్, ఇస్మాయిల్, అజిస్ ఖాన్, అమేర్, మోహిజ్, ఖాజా, పాషా, సిరాజ్, వాజీద్, బద్రుద్దీన్, అజహర్, జాకీర్, శాబొద్దీన్, మజహర్, స్థానిక సింగిల్ విండో డైరెక్టర్ పల్లాటి కృష్ణయ్య, జంగయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పర్యటన

అభివృద్ధి కార్యక్రమాలతో సందడి కానున్న అల్వాల్, పాటిగడ్డ, కేశంపేట గ్రామాలు

మండల అధ్యక్షులు అనుమగల్ల రమేష్ పిలుపు




కేశంపేట, నేటి శుభోదయ:తెలంగాణ రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మరియు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్లు ఈ రోజు కేశంపేట మండలంలో విస్తృత పర్యటన చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు.ఉదయం 9:30 గంటలకు అల్వాల్ గ్రామంలో అంగన్వాడీ భవనం, గ్రామీణ మహిళా సమైక్య భవనం, ఇందిరమ్మ నూతన ఇళ్లను ప్రారంభించనున్నారు. అనంతరం ఉదయం 10:30 గంటలకు పాటిగడ్డ గ్రామంలో గ్రామపంచాయతీ నూతన భవనం మరియు మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించనున్నారు.తదుపరి కేశంపేట గ్రామంలో ఉదయం 11:30 గంటలకు ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. అలాగే ఎద్యుకోజ్ స్కూల్ నిర్వహించిన ఫుట్బాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు. మధ్యాహ్నం 1 గంటకు ఎడ్య్ కోజ్ స్కూల్ ఆవరణలో భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం వేముల నర్వ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొననున్నారు.ఈ పర్యటనను విజయవంతం చేయాలని కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన మరియు మహిళా కాంగ్రెస్ నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## అందరం బావుండాలి...!!

"కాంగ్రెస్ నేత జలంధర్ రెడ్డి"-ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆర్థికంగా బాగుండాలని" భక్తి శ్రద్ధలతో జీవించాలని"



నేటి శుభోదయ, : హన్మకొండ జిల్లా, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి అన్నారు. గురువారం రోజున బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం ప్రజలందరికీ పవిత్ర బక్రీద్, ఈద్ ముబారక్ శుభాకాంక్షలు జలంధర్ రెడ్డి తెలియజేశారు. ముస్లిం కుటుంబాల పై "అల్లా "అనుగ్రహం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐక్యమత్యంతో జీవించాలని అందరూ భక్తిశ్రద్ధలు పెంపొందించుకోవాలని రేవూరి జలంధర్ రెడ్డి పేర్కొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని సన్మానించిన క్యారగారి శ్రీధర్



( నేటి శుభోదయ మహేశ్వరం మే 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన క్యార గారి శ్రీధర్ మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్గా ఎన్నికైన సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది అలాగే టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నివాసానికి వెళ్లి ఘనంగా సన్మానించడం జరిగింది . ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రేతం ని కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఎంసి వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్ మరియు కాంగ్రెస్ నాయకులు మాధారి భాస్కర్ పాల్గొన్నారు

# మధురఫలం మామిడి- ఉత్తరాంధ్ర లో తగ్గుతున్న దిగుబడి

విశాఖపట్నం, నేటి శుభోదయ ::: ఫలాల్లో రారాజు మామిడి. పోషక విలువలు గల ఈ ఫలం వేసవిలో ఓ వరం. ప్రకృతి ప్రసాదించిన ఈ అమృతాన్ని మితంగా ఆస్వాదిస్తే ఆరోగ్యపరంగా లాభాలెన్నో అయితే ఆ మామిడిని సాగు చేస్తున్న రైతులను మాత్రం కష్టాలు వెంటాడుతున్నాయి. నీటి ఎద్దడి, మంచు, గాలివానల వల్ల ప్రతీ సంవత్సరం దిగుబడి పడిపోతోంది. కాయ దిగుబడి తగ్గితే గిట్టుబాటు ధరలు పెరగాలి. కానీ వ్యాపారులు ధరలను నియంత్రిస్తుండటంతో నష్టాల భారం రైతులకు, అధిక ధరలు ప్రభావం , కొనుగోలుదారులపై పడుతోంది. ఉత్తరాంధ్రలోనూ రాను రాను మామిడి దిగుబడి తగ్గుతోంది. ఒకప్పుడు ఉత్తరాంధ్రలో మామిడి వ్యాపారం జోరుగా సాగేది. ఈ ప్రాంతంలో పండే మామిడి రకాలకు మంచి గిరాకీ ఉంది. అయితే ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం లేకపోవడం, సంరక్షణ చర్యలు సరిగ్గా పాటించకపోవడం, అరుదైన రకాలు కాపాడేందుకు శాస్త్రీయ ప్రయత్నాలు జరగకపోవడం, భూములు విలువ పెరగడంతో మామిడి పంట పండించే స్థలాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జరగడంతో ఉత్తరాంధ్రలో మామిడి తోటలు తగ్గుతున్నాయి.

### - రసాయనాల వినియోగంతో నాణ్యతకు గండి

మరోపక్క మాధుర్యాన్ని పంచి ఆరోగ్యాన్నిచ్చే మామిడి పండ్లు విషతుల్యమవుతున్నాయి. పక్వానికి వచ్చిన మామిడి కాయలను గడ్డిలో మగ్గ బెట్టాల్సిన వ్యాపారులు త్వరితగతిన సొమ్ము చేసుకోవడానికి రసాయనాలు వాడి కృత్రిమంగా మగ్గిస్తున్నారు. ఇలా మధురమైన మామిడి పండ్లను విషపూరితం చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించలేని జనం రోగాలను 'కొని' తెచ్చుకుంటున్నారు.

### - విశాఖలో మే 28 నుంచి 3వ మామిడి మేళా

ఆరోగ్యమే మహాభాగ్యం- అందరూ ఆరోగ్యంగా జీవించాలనే తలంపుతో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం, విశాఖపట్నం వారు మామిడి రైతులు సహజ సిద్ధంగా పండించి ముగ్గించిన వివిధ రకాల జాతుల మామిడి పళ్ళును విశాఖ ప్రజలకు అందించాలని తద్వారా ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలనే తలంపుతో 3వ మామిడి మేళా మామిడి




రైతులుతో మే నెల 28,29,30,31 తేదీలలో ఉదయం నుండి రాత్రి 8గంటల వరకూ విశాఖపట్నం లో , బీచ్ రోడ్, కామత్ హోటల్ ప్రక్కన, లాసన్స్ బే కాలనీ నందు మామిడి పళ్ళు, మామిడి ఉత్పత్తులు ప్రదర్శన, అమ్మకం నిర్వహించనున్నారు.ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని ఉత్తరాంధ్ర జిల్లాల ఆర్గానిక్ మామిడి రైతులకు చేయూతనివ్వాలని నిర్వాహకులు పిలుపునిస్తున్నారు.సీజన్లో ఉత్తమమైన, రుచికరమైన మామిడిపండ్లను ఆస్వాదించడం శ్రేయస్కరమని చెబుతున్నారు.

### - కనుమరుగవుతున్న అరుదైన మామిడి రకాలు

ఉత్తరాంధ్రలో ప్రభుత్వ చేయూత ఇవ్వకపోవడం,సమన్వయ లోపంతో అరుదైన మామిడి పండ్ల రకాలలు కనుమరుగవుతున్నాయి. ఫిరంగి లడ్డువా, గుర్రం మామిడి, శ్వేతామృతం, మెట్టవలస పీచు, ఖల్లాల మామిడి, కొవ్వాడ మామిడి, నూర్జహాన్ మామిడి, రసామృతం లాంటి అనేక రకాలు ఎక్కడో అరుదుగా ఒకటి రెండు మామిడి మొక్కలు మిగిలి ఉన్నాయి. - ఉత్తరాంధ్రలో అందుబాటులో ఉన్న మామిడి రకాలు ఉత్తరాంధ్రలో ప్రసిద్ధిగాంచిన మామిడి రకాలు అందుబాటులో ఉన్నాయి.గత ఏడాది అంచనాల ప్రకారం సువర్ణ రేఖ, బంగినపల్లి, పెద్ద రసాలు, చిన్న రసాలు, చెరుకు రసాలు, తోతాపూరి, దసేరి, హిమాంప సందు, సుందరి అటు ఇటుగా కొంత మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. అయితే ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడం, రియల్ ఎస్టేట్ వ్యాపారం గ్రామాలకు విస్తరించడంతో మామిడి తోటలు తగ్గిపోతున్నాయి.

### - మామిడి దిగుబడిలో రెండో స్థానంలో ఆంధ్ర ప్రదేశ్





మామిడి పళ్ళు ఆరోగ్యానికి అమృతం. కానీ అవి తినే పద్ధతి తెలిస్తేనే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు చెప్తున్నారు. దానిలో దాదాపు 200 పైగా వివిధ రకాలు ఉన్నాయి. ఎంత అనారోగ్యం ఉన్నా మామిడి పండ్లు మితంగా తింటే ఆరోగ్య లాభాలు ఎన్నో. ఓ విధంగా పోషకాల నిధి మామిడిపండు అని చెప్తారు. ప్రపంచానికి ఎగుమతుల్లో దేశంలో ఆంధ్ర రాష్ట్రం రెండో స్థానంలో ఉంది. దేశంలో మామిడి దిగుబడి 2024-25 మొత్తం ఉత్పత్తి 228.37 లక్షల టన్నులు. గత ఏడాదితో పోలిస్తే 4.39 లక్షల టన్నుల ఎక్కువ దిగుబడి నమోదు చేసుకుంది. ప్రపంచ మామిడి ఉత్పత్తుల్లో మన దేశం నుంచి 40శాతం వాటా ఆంధ్రప్రదేశ్ అందిస్తుంది. మొదటి స్థానంలో ఉత్తరప్రదేశ్ 45 లక్షల టన్నులు, రెండో స్థానంలో ఆంధ్రప్రదేశ్ 38 లక్షల టన్నులు దిగుబడి సాధించగా మూడో స్థానంలో కర్ణాటక 20 లక్షల టన్నులు. తర్వాతి స్థానంలో బీహార్, గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ తదితర రాష్ట్రాలు ఉంటాయి. ఉత్తరప్రదేశ్ లోని ముజఫర్ నగర్ ను "మ్యాంగో బౌల్ ఆఫ్ ఇండియా" అంటారు. ఆంధ్రప్రదేశ్ లో బంగినపల్లి మామిడి పండు రకానికి జియో టాగ్ ఉంది. భారత దేశం నుంచి ఎక్కువగా యూఏఈ, సౌదీ అరేబియా, యూకే, ఖతార్, బంగ్లాదేశ్,అమెరికా దేశాలకు ఎగుమతి చేస్తున్నారు.మామిడి రకం ఆల్ఫన్సో మహారాష్ట్ర నుంచి, దసేరి ఉత్తరప్రదేశ్ నుంచి, బంగినపల్లి, రసాలు ఆంధ్రప్రదేశ్ నుంచి, కేసరి గుజరాత్ నుంచి. ముఖ్యం గా తోతాపూరి అనే మామిడి రకం ఆంధ్ర,కర్ణాటక నుంచి ప్రాసెసింగ్ చేసి మ్యాంగో పల్ప్ ఎక్కువ ఎగుమతి చేస్తారు. రసాయనాలతో పండించే మామిడి రకాల కన్నా ఆర్గానిక్ మామిడికి మంచి డిమాండ్ ఉంది. ప్రభుత్వం సబ్సిడీలు, ఎగుముతుల ప్రమోషన్ లాంటి కార్యక్రమాలు అవసరానికి, అవకాశానికి తగినంత లేదు. మనదేశంలో మామిడి ని సంరక్షించుకోవడంలో వెనుకబడిపోతున్న తరుణంలో విదేశీ మోజుతో ఏమాత్రం నాణ్యతలేని, అరోమా లేని మామిడి రకాలు ఇప్పటికే ప్రధాన నగరాల్లో దిగుమతి చేసుకోవడం దురదృష్టకరం.థాయిలాండ్, బంగ్లాదేశ్,మలేషియా తదితర దేశాల నుండి బ్లాక్ మ్యాజిక్, టామీ ఆక్సి, మెజిస్టిక్, మిటోజా, కేనెంట్, మియాబార్కు లాంటి మామిడి రకాలు విదేశాల నుంచి దిగుమతి అవుతున్నాయి. నాణ్యమైన, పోషక విలువలు కలిగిన స్వదేశీ మామిడి రకాలకు విదేశాల్లో మంచి గిరాకీ ఉన్న నేపథ్యంలో వీటి పంట విస్తరణకు, గిట్టుబాటు ధర కల్పనకు, మార్కెట్ సదుపాయాల కల్పనకు పాలకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. నాణ్యతలేని విదేశీ మామిడి రకాలను అధిక ధరలకు కొంటున్న నేపథ్యంలో వాస్తవ పరిస్థితులపై ప్రజలకు అవగాహన కలిగించాలి. అప్పుడే పోషక విలువలు గల మామిడి ఫలాలు అందరికీ అందుతాయి. డా " యం. అర్. యన్. వర్మ. సీనియర్ జర్నలిస్ట్, విశాఖపట్నం.

## అశ్వాపురంలో ఘనంగా బక్రీద్ పండగ వేడుకలు....

పెద్ద సంఖ్యలో పాల్గొన్న ముస్లిం సోదరులు.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 28.( నేటి శుభోదయ),అశ్వాపురం మండల కేంద్రంలోని మంచికంటినగర్ నందు అశ్వాపురం జామా మసీద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈద్గా ప్రాంగణంలో ఈదుల్ అదా (బక్రీద్ ) నమాజులు మండలంలోని ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మత గురువు జమాల్ మాట్లాడుతూ, త్యాగానికి ప్రతిరూపమైన ఈ బక్రీద్ పండగ పర్వదినాన దానధర్మాలు, కుర్బానీ చేయడంతో పాటు మనోవాంఛ, స్వార్థం, అసూయ,రాగద్వేషాలు విడిచిపెట్టి పరమత సహనాన్ని పాటించి, అందరితో సోదర భావంతో, జాలి, దయా, కరుణ అలవాట్లతో మెలగాలని సూచించారు. అదేవిధంగా బక్రీద్ పండగ సారాంశమును వివరిస్తూ ఇబ్రహీం తన కుమారుడు ఇస్మాయిల్ ప్రాణ త్యాగానికి సిద్ధమైన తరుణంలో తన త్యాగానికి మెచ్చుకొని అల్లాహ్ ఆదేశాలు అనుసారం ఒక వంటేను బలిదానం చేయమని చెబుతారు. ఈ విధంగా త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండగను పురస్కరించుకొని యావత్ ముస్లిం సోదరులందరూ బక్రీద్ పండగ పర్వదిన రోజు వంటే, ఆవు,ఎద్దు, గొర్రె, మేక వంటి జంతువులను బలిదానం చేసి అందులో మూడు భాగాలుగా విభజించి ఒక భాగం పేద ప్రజలకు, రెండో భాగం బంధువులకు, మూడో భాగంతమ కుటుంబీకులకు పంచుతారు. ఈ పర్వదినాన సమస్త మానవాళికి శాంతిని ప్రసాదించాలని ఆ అల్లాను ప్రార్థించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో... జామా మసీద్ కమిటీ సభ్యులు, ముస్లిం మత గురువులు , మత పెద్దలు, మండలంలోని ముస్లిం సోదరులందరూ పాల్గొన్నారు.

## మరో మహిళతో భర్త లవకుశ లాడ్జిలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న భార్య



ఖమ్మం, నేటి శుభోదయ ::: మరో మహిళతో భర్తను లవకుశ లాడ్జిలో రెడ్ హ్యాండ్ గా పట్టుకున్న భార్య,కుటుంబ సభ్యులు ఈ సంఘటన ఈనెల 23న జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భార్య,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలాయపాలెం మండలం గోపాలపురం గ్రామానికి చెందిన కొర్లపాటి వంశీ గత మూడు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకొని నన్ను మానసికంగా శారీరకంగా వేధింపులకు గురిచేస్తూ ఇతర మహిళలతో అక్రమ సంబంధం పెట్టుకొని నేను ఇలాంటివి చేస్తాను, నన్ను నీవు ఏం చేస్తావు అంటూ బెదిరింపులకు దిగాడు. నేను మా తల్లి ఇంటికి వెళ్లగా ఈనెల 23న ఖమ్మం లోని లవకుశ లాడ్జిలో మరో మహిళతో ఉండగా నేను మా కుటుంబ సభ్యులు అక్కడకి వెళ్లి ఇది ఏమిటి అని అడగ వారిద్దరూ మాపై హత్యాయత్నకు ప్రయత్నించారు.మాపై ఇద్దరు కలిసి దాడి చేశారని తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఖానాపూరం హవేలీ పోలీసులు వచ్చి ఇద్దరిని పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి హత్యాయత్నం, దాడి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కొర్లపాటి వంశీ ప్రశాంతి హాస్పిటల్ లో అకౌంటెంట్ గా పని చేస్తున్నాడు. వీరి కుటుంబం నుండి మాకు ప్రాణహాని ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. వీరు నుండి మమ్మల్ని రక్షించాలని పోలీసులు కోరుచున్నారు.

## చెత్త మంటలతో చెలరేగిన ప్రమాదం.. 172 మొక్కజొన్న బస్తాలను కాపాడిన బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గం

ఇంకెంతకాలం రోడ్ల పక్కనే పంటలు.. రైతుల ప్రాణాలతో చెలగాటం ఆపాలి"

అధికారుల నిర్లక్ష్యంపై సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ఆగ్రహం



బోనకల్, మే 28:బోనకల్ -- వత్సవాయి ప్రధాన రహదారిలో గురువారం పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. రహదారి పక్కన ఉన్న పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు చెత్తకు నిప్పు పెట్టడంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించి సమీపంలో నిల్వ ఉంచిన మొక్కజొన్న బస్తాల వరకు చేరుకున్నాయి. అక్కడ నిల్వ ఉంచిన సుమారు 172 మొక్కజొన్న బస్తాలు మంటలకు ఆహుతయ్యే పరిస్థితి నెలకొంది. సమయానికి మొక్కజొన్న పంట రైతు యార్లగడ్డ వెంకటేశ్వర్లు అక్కడ లేకపోవడంతో అతను భార్య వెంకటేశ్వర్లకు సమాచారం ఇవ్వగా వెంటనే బోనకల్ గ్రామ సర్పంచ్ జ్యోతి ఉప సర్పంచ్ బానోతు కొండకు మొక్కజొన్న పంట రైతు వెంకటేశ్వర్లు వెంటనే బోనకల్ గ్రామ ఉపసర్పంచ్ బానోతు కొండ కు పరిస్థితిని వివరించారు వెంటనే స్పందించిన బానోతు కొండ హుటహుటిన గ్రామపంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేశారు. వెంటనే వాటర్ ట్యాంక్తో ఘటనాస్థలికి చేరుకుని సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో భారీ నష్టం తప్పి రైతు పంట సురక్షితంగా నిలిచింది.ఈ సందర్భంగా రైతు యార్లగడ్డ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "కొద్ది నిమిషాలు ఆలస్యమైతే మా ఏడాది శ్రమ బూడిదయ్యేదని , వెంటనే స్పందించి పంటను కాపాడిన ఉపసర్పంచ్ బానోతు కొండతో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గానికి జీవితాంతం రుణపడి ఉంటాం" అని భావోద్వేగంగా తెలిపారు.ఘటన అనంతరం ఉపసర్పంచ్ బానోతు కొండ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, రహదారుల పక్కన మరియు పొలాల వద్ద నిల్వ ఉంచిన మొక్కజొన్న పంటను వెంటనే కొనుగోలు కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉంచాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరం అన్నారు. ఎండలు, అగ్నిప్రమాదాలు, అకాల వర్షాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉంది. ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి. రైతు పంట రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.అలాగే రహదారుల పక్కన చెత్తకు నిప్పు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అజాగ్రత్త వల్ల రైతుల ఆస్తి నష్టం జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు.అగ్నికి హాహుతేనా కూరగాయల దుకాణం 20 వేలు అస్తి నష్టం ఇవే మంటలు వ్యాపించి అక్కడే కూరగాయల దుకాణం ఏర్పాటు చేసుకున్న బోనకల్ గ్రామానికి చెందిన గంగుల సత్యం అనే వ్యాపారస్తుడి కూరగాయలు దుకాణం డబ్బా కొట్టు కూడా పూర్తిగా దద్దమైనట్లు సుమారుగా 20 వేలు ఆస్తి నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు. మంటల వల్ల నష్టపోయిన వారికి నష్టపరిహారం అందించాలని ఉపసర్పంచ్ కొండ అధికారులను కోరారు. గతంలోను శ్రీ గంధం చెట్లు కాలిపోయాయి బోనకల్ గ్రామానికి చెందిన తెల్లాకుల శ్రీనివాసరావు కి సంబంధించిన శ్రీ గంధం చెట్లు ఇలాగే మంటలు వ్యాపించి కాలిపోయాయని వారికి కూడా తీవ్రంగా ఆస్తి నష్టం జరిగినట్లు వారు తెలిపారు. ఈ ఘటనతో గ్రామ ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, రైతు పంట భద్రతపై అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



## సముద్రాలకు ఘన నివాళి అర్పించిన శెట్టి



ఖమ్మం, నేటి శుభోదయ ::: మున్నూరు కాపు పెద్దలు సముద్రాల సూర్యనారాయణ దశ దిన కర్మ ఖమ్మం త్రీ టౌన్ నందు ఉన్న రత్న గార్డెన్ నందు జరిగింది.కీర్తి శేషులు సూర్య నారాయణ చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించిన మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, సువర్ణపురం సర్పంచ్ పసుపులేటి నాసరయ్య, కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హనుమంతరావు, బచ్చు మధు, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు జాబిశెట్టి శ్రీనివాస్ రావు,జిల్లా కోశాధికారి మదూరీ పూర్ణ చందర్ రావు, త్రీ టౌన్ వ్యాపార వర్గాలు సంకినేని శ్యామ్ సుందర్, గుమ్మడి వల్లి గాంధీ, యర్రా అప్పారావు, బైరిశెట్టి శ్రీనివాస్,కె కె సి చైర్మన్ సి హెచ్ విప్లవ కుమార్, మాజీ కౌన్సిలర్ కొప్పెర నరసింహారావు, గుండపనేని నరసింహారావు, గుంటుపల్లి శ్రీదేవి తదితరులు ఉన్నారు. అనంతరం వారి కుమారులు సముద్రాల సత్యనారాయణ, సముద్రాల శ్రీనివాసరావును కలిసి పరామర్శించడం జరిగింది.

## చిన్న వర్షానికే కొట్టుకుపోతున్న వంతెన అప్రోచ్ రోడ్డు

ప్రమాదాల అంచున ప్రయాణికులు.నిజామాబాద్ రూరల్ సిరికొండ



నేటి శుభోదయప్రతినిధి: నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం కొండూర్ గ్రామశీ కప్పల వాగు పై నిర్మించి వంతెన గత వర్ష కాలం భారీ వర్దకు బిడ్జి తెగిపోయినది తాత్కాలిక మట్టి రోడ్డు వేసి సంవత్సరీ గడిచిన పూర్తి స్థాయిలో మరమ్మాత్తులు జరగక ఇటీవల కురిసిన స్వల్ప వర్షాలకే స్థానిక వంతెన (బ్రిడ్జ్) సమీపంలోని మట్టి రోడ్డు (అప్రోచ్ రోడ్డు) పూర్తిగా కుంగిపోయి, తెగిపోయే స్థితికి చేరుకుంది. గత కొంతకాలంగా సరైన నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు కావడంతో, చిన్న వర్షపు నీటి ఉధృతికే మట్టి కొట్టుకుపోయి పెద్ద గోతిగా మారింది.వంతెన ఇరువైపులా ఉన్న ఈ రహదారి గుండా నిత్యం వందలాది వాహనాలు, ప్రజలు జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు పక్కనే భారీ కందకం ఏర్పడటంతో రాత్రి సమయాల్లో ప్రయాణించే వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఏమాత్రం అదుపు తప్పినా వాహనాలు లోయ లాంటి ఆ గోతిలో పడిపోయే ప్రమాదం పొంచి ఉంది.ప్రమాదం తీవ్రతను గమనించిన స్థానిక గ్రామ సర్పంచ్ చొరవ తీసుకుని రోడ్డు కుంగిన ప్రాంతంలో కర్రలు పాతి, వాటికి ఎర్రటి బట్టలు (హెచ్చరిక జెండాలు) కట్టారు. వాహనదారులు దూరం నుంచే గమనించి అప్రమత్తం కావాలనే ఉద్దేశంతో ఈ తాత్కాలిక ఏర్పాట్లు చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు తక్షణమే స్పందించి, తాత్కాలిక ముస్తాబులతో సరిపెట్టకుండా, వంతెన అప్రోచ్ రోడ్డుకు శాశ్వత ప్రాతిపదికన పటిష్టమైన మరమ్మతులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పెద్ద ప్రమాదం జరగకముందే యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఆదర్శప్రాయుడు బోజెడ్ల రవికుమార్ : సీపీఎం

– తండ్రి బాటలోనే పయనిస్తా రవి కుమారుడు అజయ్





ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: బోజెడ్ల రవికుమార్ మరణించి 28 సంవత్సరాలైనా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అజరామరుడని సీపీఎం నాయకులు తాటికొండ శ్రీను, పడిగల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని రామన్నపేట కాలనీలో బోజెడ్ల రవికుమార్ 28 వ వర్ధంతినిరామన్నపేట శాఖ కార్యదర్శి కూచిపూడి మధు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ రామన్నపేట,దానవాయిగూడెం ప్రాంతంలోబోజెడ్ల రవికుమార్ వారి తండ్రి వెంకటనారాయణ చేసిన సేవలు వెల కట్టలేనివన్నారు.సంపన్నుల కుటుంబంలో పుట్టిన,అనుక్షణం అట్టడుగు వర్గాలఅభ్యున్నతకు కృషి చేసిన మహనీయుడు రవి కుమార్ అన్నారు.రవి కుమార్తన జీవితాంతం పేదల సమస్యలపై పోరాటం చేశాడని, రవిచనిపోయినప్పుడు కుమారుడు అజయ్ చిన్నపిల్లవాడైన రవి



వారసత్వాన్నిపుణికి పుచ్చుకొని 28 సంవత్సరాలుగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా రవి వర్ధంతి నిర్వహించడం అభినందనీయమన్నారు.రవి ఆశయ సాధన కొరకు నేటి యువత కృషి చేయాలని కోరారు.రవి కుమారుడు అజయ్ మాట్లాడుతూ తన తండ్రి,తాత వారసత్వాన్ని కొనసాగిస్తానని,వారు ఎత్తిన ఎర్రజెండాను జీవితాంతం వదిలిపెట్టనని,ఈ ప్రాంత వాసులకు ఏ కష్టం వచ్చినా తాను ముందుండి నడుస్తానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కూచిపూడి వెంకటేశ్వర్లు,రాందాస్ నాయక్,పడిగల వీరయ్య,చావా బాబ, రామనబోయిన సంగయ్య, చింతకాయల రాజయ్య,అరేంపుల రామారావు, యాకయ్య,తిరపయ్య,గుమ్మడి నర్సయ్య,కాంగ్రెస్ నాయకులు నూకారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని బీజేపీ డిమాండ్

–కల్వకుర్తి నియోజకవర్గం, తలకొండపల్లి మండలం కేంద్రంలో....వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి. –బీజేవైఎం రాష్ట్ర నాయకులు నిలకంఠ పాండు




కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకునే వసతి లేక ఇబ్బంది పడుతున్న రైతన్న,తలకొండపల్లి మండల కేంద్రంలో పి ఎస్ సి ఎస్ కేంద్రాలలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బీజేవైఎం రాష్ట్ర నాయకులు నిలకంఠ పాండు డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ..తలకొండపల్లి మండల కేంద్రంలో రైతులు పండించిన పంటను కనీసం మద్దత్తు ధరకు అమ్ముకునే అవకాశం లేకుండా పోయింది,రైతుల కోసం వెంటనే పంటను కొనుగోలు కోసం సీసీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిరుపేద, సన్న కారు, కౌలు రైతులులను ,దృష్టిలో ఉంచుకొన్ని వెంటనే కొనుగోలు కేంద్రంలు ఏర్పాటు చేయాలి అన్ని ప్రభుత్వంనికి డిమాండ్ చేయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం లో బీజేవైఎం తాలూకా అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్,పుట్ట నాగారజు, విజయ్ పాల్గొన్నారు

## - పశువుల తరలింపు ను అడ్డుకట్ట వేశాం

- జిల్లా వ్యాప్తంగా ఏడు చోట్ల ప్రత్యేక చెకోపోస్టులు మూడు కేంద్రాలలో 65 పశువుల స్వాధనీం, కేసులు నమోదు : పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ పురందర్



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: జిల్లా లో బక్రీద్ సందర్భంగా ఎలాంటి పశువుల తరలింపు జరగకుండా అడ్డుకట్ట వేశామని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్.బీ.పురందర్ పేర్కొన్నారు. మండలం లోని నేలకొండపల్లి, రాజేశ్వరపురం పశు వైద్యశాల లను. చెక్ పోస్టు లను గురువారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...బక్రీద్ సందర్భంగా పశువుల ను అక్రమంగా తరలింపు చేయకుండా పోలీస్–పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఇందు కోసం జిల్లాలో కూసుమంచి, ఖమ్మం రూరల్, బోనకల్, కల్లూరు, వల్లభి,తిరుమలాయపాలెం తో పాటు మొత్తం 7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కల్లూరు, తిరుమలాయపాలెం, కామేపల్లి కేంద్రాల "వద్ద మొత్తం 65 పశువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిర్వహాకుల పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. బక్రీద్ సందర్భంగా పశువధ జరగకుండా పోలీస్, పశువర్ధక శాఖ అధికారులు పలుచోట్ల కు వెళ్లి అడ్డుకున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న 143 పశు వైద్యశాలలకు వచ్చే నెల మొదటి వారంలో మందులను అందించనున్నట్లు తెలిపారు. 75 శాతం రాయితీ పై పశుగ్రాసం విత్తనాలను సిద్ధంగా ఉంచినట్లుతెలిపారు. కావాల్సిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువులకు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తొలకరి సీజన్ ప్రారంభం కాగానే గొంతు జబ్బు వాపుల నివారణ కు టీకాల కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్: భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా రైతు వేదికలు.. పట్టించుకోని అధికారులు



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలోని న్యావనంది గ్రామపంచాయతీ పరిధిలో గత ప్రభుత్వం ఉమ్మడి న్యావనంది, రావుట్ల, చిన్నవాల్గోట్ గ్రామ రైతుల కోసం నిర్మించిన రైతు వేదిక.. సిరికొండ మండల కేంద్రంలో మొత్తం ఎన్ని రైతు వేదికలు ఉన్నవి, వాడకంలో ఉన్నవి, లేనివి వాటి పని తీరు మీద మండల వ్యవసాయ అధికారులకు ఏమైనా అవగాహన ఉన్నదా..రాజుల పైసా రాళ్లపాలు అన్నట్టుగా నిరుపయోగంలో రైతు వేదికలు. పాపం మందుబాబులు నిరుపయోగంగా పడి ఉండడం చూసి తమ అడ్డాగా మార్చుకున్నారు. ప్రధాన ద్వారం పగలగొట్టి తాము మత్తులో ఏం చేస్తున్నారో కూడా తెలియకుండా చిందరవందరగా పగలగొట్టిన సీసాలు దర్శనమిస్తాయి. గతంలో మండల వ్యవసాయ అధికారులకు విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్టుగా పట్టించుకునే నాథుడే లేడు. ఇప్పటికైనా అధికారులు రైతు వేదికను రైతులకు ఉపయోగ పడే విదంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు

## నెక్కొండలో మునగ తోటల మోసం..

--రూ.30 లక్షలు దుర్వినియోగం:




వరంగల్ ప్రతినిధి, మే 28 (నేటి శుభోదయ) :వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని చంద్రుగొండ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మునగ తోటల పేరుతో భారీగా నిధుల దుర్వినియోగం జరిగిన ఘటన వెలుగులోకి వచ్చింది. సుమారు 30 లక్షల వరకు ప్రభుత్వ నిధులు అక్రమంగా డ్రా చేసినట్లు ప్రాథమిక విచారణలో అధికారులు గుర్తించారు.గ్రామానికి చెందిన 40 మంది రైతులు 2025–26 సంవత్సరానికి 40 ఎకరాలలో మునగ తోటలు సాగు చేస్తున్నట్లు ఎన్ఆర్జీఎస్ పథకం కింద దరఖాస్తులు సమర్పించారు. సంబంధిత అధికారులు అనుమతులు మంజూరు చేయగా రైతులు తోటలు ఏర్పాటు చేసినట్లు నివేదించారు. అయితే అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించకుండా రికార్డుల్లో మునగ మొక్కలు నాటినట్లు నమోదు చేసి ఎంబి రికార్డులు పూర్తి చేసినట్లు తెలుస్తుంది. అనంతరం రైతుల ఖాతాల్లో 30 లక్షల నిధులు జమయ్యాయి.ఈ వ్యవహారంపై గ్రామస్తులు ఈ నెల 25న ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం డీఆర్‌డీఏ పీడీ నాగపద్మజ, ఎంపీడీవో లావణ్య గ్రామంలో ప్రత్యక్షంగా పరిశీలనలో చేపట్టారు. విచారణలో కేవలం నాలుగు ఎకరాలలో మాత్రమే మునగ తోటలు ఉన్నట్లు మిగతా 36 ఎకరాల్లో ఎలాంటి సాగు జరగలేదని అధికారులు గుర్తించారు.అయితే సాంక్షన్ జాబితాలో మాత్రం 40 మంది రైతుల పేర్లు నమోదయి ఉండడంతో నిధులు తోటలు లేకుండానే విడుదలైనట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉపాధి హామీ సిబ్బంది పర్యవేక్షణ లోపమే ఈ అవినీతికి కారణమై ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఏ పీడీ నాగ పద్మజా తెలిపారు

## గ్రామదీపికల శిభిరంలోకి దూసుకెళ్లిన బైక్ మద్యం మత్తులో అతి వేగంతో వెళ్లిన వైనం

--- ముగ్గురు గ్రామదీపికల కు తీవ్ర గాయాలు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: గ్రామ దీపికల శిభిరం లోకి బైక్ దూసుకెళ్లిన ఘటన లో ముగ్గురు గ్రామ దీపికలకు తీవ్ర గాయాలైయ్యాయి. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలో గ్రామదీపికలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరవదిక సమ్మె ను చేపట్టారు. గురువారం మద్యం మత్తులో ఓ వ్యక్తి బైక్ పై అతి వేగంగా నడుపుతూ ప్రమాదవశాత్తు శిభిరంలోకి దూసుకెళ్లింది. అప్పటి వరకు దీక్షలో కూర్చున్న గ్రామదీపికలు ఒక్కసారిగా శిభిరం నుంచి పరుగులు తీశారు. భయంతో వణికిపోయారు. శిభిరంలోకి బైక్ దూసుకరావటంతో గ్రామదీపికలు ఉమామహేశ్వరీ, చంద్రకళ. రమ లు తీవ్ర గాయాలైయ్యాయి. వీరిని సహాచర గ్రామదీపికలు వైద్యం కోసం స్థానిక ప్రభుత్వ హస్పిటల్ కు తీసుకెళ్లారు. ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 వాహానంలో ఖమ్మం తరలించారు. మద్యం మత్తులో బైక్ నడిపిన వ్యక్తి ని స్థానిక పోలీసులకు అప్పగించారు. కాగా శిభిరం లో ప్రమాదం జరిగి ముగ్గురు కు తీవ్ర గాయాలైనప్పటకీ స్థానిక ఐకెపి ఏపీయం, సీసీ లు ఎవరూ కూడ స్పందించకపోవటం, పరామర్శ 'చేయకపోవటంతో గ్రామదీపికలు భగ్గుమంటున్నారు. దీక్ష శిభిరం ను కార్యాలయం వద్ద వేయకుండా ఏపీయం



అడ్డుకోవటం వలనే రహాదారి పక్కన చేయటంతోఈ ప్రమాదం జరిగిందని ఏపీఎం తీరు పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు "చేయనున్నట్లు గ్రామదీపికలు పేర్కోన్నారు. ప్రమాదంలో గాయపడ్డ గ్రామ దీపికలను వివిధ రాజకీయ పార్టీల నాయకులు పరామర్శించారు.

## ప్రపంచ స్థాయి నగరంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

**ఎఫ్‌సీడీఏ కార్యాలయ పనులపై మంత్రుల సమీక్ష**

**-- జూన్ 2 లేదా 3న ప్రారంభోత్సవానికి సన్నాహాలు**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 28:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఫ్యూచర్ సిటీ" ప్రాజెక్టు పనులు వేగంగా కొనసాగుతున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఎఫ్‌సీడీఏ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జూన్ 2 లేదా 3 తేదీల్లో నిర్వహించే అంశంపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవానికి ముందుగా పనుల పురోగతిని పరిశీలించేందుకు తాము వచ్చినట్లు చెప్పారు.ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఇక్కడ చేపట్టే ప్రతి కార్యాచరణ గ్లోబల్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రభుత్వం స్పష్టమైన దృక్పథంతో ముందుకు సాగుతోందన్నారు. ప్రస్తుతం వేస్తున్న పునాదులపై భవిష్యత్తులో ఆధునిక నిర్మాణాలు వెలిసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని తెలిపారు.ఇప్పటికే పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, గ్లోబల్ ప్రెజెన్స్ కలిగిన ప్రభుత్వ కార్యాలయాలను కూడా ఇక్కడి నుంచే నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. యువత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక చట్టం ద్వారా "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ"ని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు.ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎదురైన ఆటుపోట్లు అధిగమిస్తూ సానుకూల దృక్పథంతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఫ్యూచర్ సిటీ తెలంగాణకే కాక దేశానికే తలమానికంగా నిలిచే ప్రాజెక్టుగా రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా లక్షలాది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రపంచంలోని అనేక దేశాలు, రాష్ట్రాలు సైతం ఆలోచించని విధంగా రాష్ట్ర అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం తాత్కాలిక క్యాంపస్‌లో కొనసాగుతున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి శాశ్వత క్యాంపస్ నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు.అనంతరం మంత్రులు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీడీఏ కమిషనర్ కె. శశాంక, మహేశ్వరం డీసీపీ కె. నారాయణ రెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీ రామారావు 103వ జయంతి వేడుకలు :

వరంగల్ ప్రతినిధి,మే 28 (నేటి శుభోదయ ):గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి 14వ డివిజన్ అధ్యక్షుడు పాషికంటి రమేష్ ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను జరపడం శుభ పరిణామం అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత దక్కిందన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు తెలంగాణలో నేటి ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి 14వ డివిజన్ కార్యదర్శి లాసాని నర్సింగరావు బీసీ సెల్ నాయకుడు ముంద్రాతి శరత్ ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కొత్తపల్లి యాదగిరి, ఈర్ల రాజేందర్, పిట్ట నగేష్, ఈర్ల రాజు, కర్రు రాజేందర్, ఆర్మూర్ కుమార్, ల్యాగల బిక్షపతి, పల్లెపాటి రమేష్ రెడ్డి, మరుపాటి దేవేందర్ రెడ్డి, యంసాని సందీప్, కస్తూరి భరత్, పిట్ట సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.50కోట్లతో చింతల చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు

**- చెరువును మరింత ఆధునీకరించి, సుందరంగా తీర్చిదిద్దుతాం**

**- ప్రాంత ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేలా ప్రణాళికలు**

**- చెరువు అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం**

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**



చుంచుపల్లి, నేటి శుభోదయ ::: చుంచుపల్లి మండల, విద్యానగర్ పంచాయతీ పరిధిలోని చింతల చెరువు చుట్టూ రూ.1.50కోట్లతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి జరుగుతోందని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే ప్రభుత్వానికి పంపి అనుమతులు మంజూరు చేయించడం జరిగిందని, నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం ఆయన చింతల చెరువును క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతల చెరువును మరింత ఆధునీకరించి, అద్భుతంగా సుందరీకరిస్తామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. స్థానికులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి, సర్పంచి శాంతి శ్రీ, భాగం నాగమణి, మాధవరావు, తాటి కృష్ణవేణి, ఏపూరి కృష్ణమూర్తి, కె రామారావు, కృష్ణ, నర్సింహారావు, సురేష్, గంగయ్య, భద్రం, ప్రసాద్, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు

## సింగిడి మల్లారెడ్డి మృతికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న నివాళి



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలం కాకునూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, రిటైర్డ్ ఎంఈఓ సింగిడి మల్లారెడ్డి అనారోగ్య కారణాలతో మరణించడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. వారి మరణ వార్త తెలుసుకున్న షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకరన్న గ్రామానికి చేరుకొని మల్లారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీకి, గ్రామ అభివృద్ధికి మల్లారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్, మాజీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం, సర్పంచులు లంకల సురేష్ రెడ్డి, కొట్టం నరేందర్ రెడ్డి, చెదురువల్లి భాస...

# ఖమ్మంలో యదేచ్ఛగా చీకటి రాజ్యం

**- రెచ్చిపోతున్న కబ్జాకోరులు, ఎన్ఎస్పీ కాలువపై యథేచ్ఛగా దొడ్డ దారిన నిర్మాణాలు.**

**పట్టించుకోని అధికార యంత్రాంగం**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో ప్రధానంగా నాలుగు డివిజన్లలో భూకబ్జాదారులు యదేచ్ఛగా రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ స్థలాలు, ప్రైవేటు స్థలాలు అనే భేదం లేకుండా కాలువలు, పార్కులతో పాటు కంటికి కనిపించిన ప్రతి ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకొనడం వారి నైజం. తాజాగా నగరంలోని గొల్లగూడెం రోడ్డు, మధురానగర్ రోడ్ నెంబర్ మూడు ప్రాంతంలో ఎన్ఎస్పీ కాలువ భూములను లక్ష్యంగా చేసుకుని, తప్పుడు పత్రాలతో యథేచ్ఛగా అక్రమ గృహ నిర్మాణాలు చేపట్టి అమ్మకాలు చేపడుతున్న తీరు స్థానికులను విస్మయానికి గురిచేస్తోంది. ఒక వ్యక్తి ఎలాంటి మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేకుండా అక్రమంగా మూడు ఇండ్లను నిర్మించిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వస్తోంది. ఈ మూడు ఇండ్లకు ఏకంగా యాభై నుండి అరవై వేల రూపాయలు అద్దెలు వస్తున్నట్లు స్థానికులు చెప్పడం కొసమెరుపు. కానీ అక్రమ నిర్మాణాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంపై ప్రజల్లో అనేక సందేహాలకు తావిస్తోంది.

**- తప్పుడు పత్రాలతో అక్రమ రిజిస్ట్రేషన్లు**

ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన 59 జీవో ఇప్పుడు కబ్జాకోరులకు వరంగా మారింది. ఈ జీవోను ఆసరాగా చేసుకుని పక్కనే ఉన్న ఖాళీ ప్లాట్లకు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టిస్తున్నారు.59 జీవోలో క్రమబద్ధీకరించిన 150 గజాల స్థలం డాక్యుమెంట్లను అడ్డం పెట్టుకుని, ఇద్దరు వ్యక్తులు వందల గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఇళ్లు నిర్మిస్తున్నారు.ఈ వ్యవహారంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తీరు మరింత వివాదాస్పదంగా మారింది. 1982 సంవత్సరంలో భూములు అమ్ముకున్న యాజమానుల కుటుంబ సభ్యుల సంతకాలతో, ఎలాంటి లింక్ డాక్యుమెంట్లు లేకపోయినా వందల గజాల ప్రభుత్వ స్థలాన్ని ఖమ్మం సబ్ రిజిస్ట్రార్ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడం విమర్శలకు దారి తీస్తోంది. కనీస ఆధారాలు, సరైన పత్రాలు లేకుండా ఏ విధంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారో అర్థంకాక స్థానికులు తలపట్టు కుంటున్నారు. ఈ తప్పుడు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఒక బ్యాంక్ ఉద్యోగి చేసిన సంతకాలు చర్చకు దారితీస్తోంది.

**- మీకు ఏమి కావాలి మీరు ఏమి కోరుకుంటున్నారు'**

ఎన్ఎస్పీ కాలువ భూములను అడ్డగోలుగా ఆక్రమించి వందల గజాల్లో ఇండ్లు నిర్మిస్తున్నా ఖమ్మం కార్పొరేషన్ అధికారులు చూసీచూడనట్లు గా వ్యవహరిస్తున్నారు. ఈ అక్రమ గృహాలకు మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఎలాంటి అనుమతులు లేవు. కనీసం ఇంటి నెంబర్లు కూడా కేటాయించలేదు. ఈ తప్పుడు డాక్యుమెంట్లతో నిర్మిస్తున్న కట్టడాలకు టౌన్ ప్లానింగ్, కార్పొరేషన్ రెవెన్యూ అధికారులు ఏ విధంగా సహకరిస్తున్నారన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. అక్రమాలపై స్థానికులు ఫిర్యాదు చేస్తే, కబ్జాలను అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు "మీకు ఏమి కావాలి? మీరు ఏమి కోరుకుంటున్నారు?" అని ఫిర్యాదుదారులనే బేరసారాలకు గురిచేస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, టౌన్ ప్లానింగ్ అధికారుల పాత్ర, అవినీతిపై స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.


**- మున్సిపల్ పార్కుకు కేటాయించిన స్థలంపై కన్నేసిన అధికార పార్టీ నాయకుడు**

ఒకవైపు అధికారుల నిర్లక్ష్యం కొనసాగుతుండగా, మరోవైపు అధికార పార్టీ నాయకుల అండదండలతో కబ్జాల పర్వం మరింతగా ముదిరింది. ఏకంగా మున్సిపల్ పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని కూడా వదలడం లేదు. మున్సిపల్ పార్కు నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి వర్క్ ఆర్డర్ తీసుకుని వచ్చిన ఒక కాంట్రాక్టర్‌పై, ఓ అధికార పార్టీ నాయకుడు ఓ కీలక అధికార పార్టీ నాయకుడి ద్వారా ఇటు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులపై అటు కాంట్రాక్టరుపై తీవ్ర ఒత్తిడి తెచ్చి ఎట్టకేలకు పార్కు నిర్మాణాన్ని అడ్డుకోవడమే కాకుండా, రాత్రికి రాత్రే ఆ స్థలం చుట్టూ ప్రహరీగోడ నిర్మించడం జరిగింది. ఈ మొత్తం భూకబ్జాల వ్యవహారంలో అధికార పార్టీ నాయకుల ప్రత్యక్ష ప్రమేయం ఉండటం, వారికి రెవెన్యూ, మున్సిపల్ అధికారులు వత్తాసు పలుకు తుండటంతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి ఈ అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపించాలని, కబ్జాదారులతో పాటు వారికి సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ, ఎన్ఎస్పీ భూములను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయ అధ్యక్షునిగా నామినేషన్ దాఖలు చేసిన బొగ్గుల సురేష్



గజ్వేల్ 28 మే 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్ష పదవికి బొగ్గుల సురేష్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. జూన్ 7న జరగబోయే ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆయన అధికారికంగా ప్రకటించారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం బొగ్గుల సురేష్ మీడియాతో మాట్లాడారు. ఆలయ అభివృద్ధే ఏకైక లక్ష్యంగా తాను ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణంలోనూ, దాని క్రమశిక్షణాయుత



అభివృద్ధిలోనూ తనకు మొదటి నుంచి క్రియాశీల పాత్ర ఉందని ఆయన గుర్తుచేశారు. ఆలయ కమిటీ శాశ్వత సభ్యులంతా ప్రస్తుతం మార్పును కోరుకుంటున్నారు. నాపై నమ్మకంతో, పూర్తి సహకారంతో వారంతా నాకు అండగా నిలుస్తారనే నమ్మకం ఉంది. రాబోయే రోజుల్లో ఆలయాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు నా వద్ద సిద్ధంగా ఉన్నాయని సురేష్ పేర్కొన్నారు. జూన్ 7న జరగబోయే ఎన్నికల్లో ఆలయ శాశ్వత సభ్యులంతా తమ అమూల్యమైన ఓటును తనకు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన శిరస్సు వంచి నమస్కరిస్తూ అభ్యర్థించారు. అయ్యప్ప స్వామి ఆలయ సర్వతోముఖాభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు.

## సేవ చేయాలనే ఆలోచన చాలా గొప్పది...

**- మసీద్‌కు సామగ్రి అందించడం అభినందనీయం**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**




మంథని, మే-28,నేటి శుభోదయ:సేవ చేయాలనే ఆలోచన చాలా గొప్పదని, సేవ చేసే వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాటారం మండలం విలాసాగర్ గ్రామంలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని గ్రామ ఉపసర్పంచ్ మునిమంద మధు గ్రామంలోని మసీద్‌కు కుర్చీలు, గ్యాస్ స్టౌవ్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ చేయడం అందరి బాధ్యతగా గుర్తించాలన్నారు. ఆనాడు తాను ఎమ్మెల్యేగా అయిన తర్వాత, కాక ముందు తన తల్లిపేరున అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. తాము ఓ వైపు సేవ చేస్తూనే మరోవైపు సేవ చేసే వారిని ప్రోత్సహించే వారమని అన్నారు. మనం సేవ చేస్తే కొంతమంది తమ పేరునే చేయాలని చెప్పే వారు ఈనాడు ఉన్నారని ఆయన అన్నారు. కానీ తాము ఏనాడు అలాంటివి చేయలేదని సేవ చేసే వారికి అండగా ఉంటూ మరికొందరు సేవ చేసేలా ప్రోత్సాహం అందించేవారమన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా మసీద్‌కు అవసరమైన వస్తు సామగ్రి అందించిన మునిమంద మధు ఆలోచన అభినందనీయమని, ఆయనకు ఆయన కుటుంబానికి అల్లా దీవెనలు ఎల్లప్పుడు ఉండాలని, మరింత సేవ చేసేలా మీ ప్రార్థనలు ఉపయోగపడాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## దళిత రత్న అవార్డు గ్రహీతకు..

**గ్రామస్తుల ఘన సన్మానం**



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళి అర్షం) నేటి శుభోదయ:(ఊరుగొండ) మే 28); హనుమకొండ జిల్లా దామెర మండలంలోని దుర్గంపేట మాజీ సర్పంచ్ కునమల్ల రవీందర్ కు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దళిత రత్న అవార్డు పొందారు. సామాజిక సేవ లో పాల్గొంటూ అంబేద్కర్ భావజాలాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, దళిత సమాజానికి అభివృద్ధికి తోడ్పడుతూ ప్రజల సమస్యల్లో పాలుపంచు కుంటున్నారు. దుర్గంపేట, ఊరుగొండ గ్రామ ప్రజలు అందరూ దళిత రత్న అవార్డు పొందిన మాజీ సర్పంచ్ కునమల్ల రవీందర్ ను ఘనంగా గురువారం నాడు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసి శ్రీకాంత్, ఉప సర్పంచ్ పుచ్చకాయల నరసింహారెడ్డి, వార్డ్ సభ్యులు పురాణం రమేష్ మోతే మమత తిరుపతి, పురాణం మౌనిక వీరస్వామి, బిజెపి గ్రామ్ పార్టీ అధ్యక్షులు నూకల రవీందర్, మల్ల మల్ల దశరథం, కర్ణాటక రామ్ కి రాజ్ కుమార్ కరుణాకర్, గ్రామంలోని దళిత సంఘ నాయకులు బలుగు బలహీన వర్గాల నాయకులందరూ పాల్గొన్నారు

## ప్రలకాల వర్షాలతో తడిసినా ధాన్యం కొంటాం

**: జిల్లా కలెక్టర్ అంకిత్.మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ఆలస్యమైతే చర్యలు**

**రవాణా సమస్యల పరిష్కారానికి శాఖల సమన్వయం**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 28,(నేటి శుభోదయ),ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అడ్డంకులను అధిగమిస్తూ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.రవాణా, రెవెన్యూ శాఖల సమన్వయంతో అన్ని రకాల వాహనాలను ధాన్యం రవాణాకు వినియోగిస్తున్నామని, ప్రతి రైస్ మిల్లుకు ప్రత్యేక ఇన్‌ఛార్జులను నియమించి, అదనపు హమాలీలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియలో ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రస్తుత అకాల వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక అలర్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసిందని తెలిపారు. వర్షాల కారణంగా ధాన్యం తడిసినా రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని వెంటనే గుర్తించి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా ముందస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రైతులకు ఎలాంటి నష్టం జరగనివ్వమని స్పష్టం చేశారు.రెవెన్యూ, సివిల్ సప్లై, రవాణా శాఖలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ ధాన్యం సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కోఆర్డినేటర్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

## ప్రపంచ రికార్డు గుర్తింపుతో

## పాటు అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న బి.రాజ్‌కుమార్



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మే 27: గురువారం సామాజిక సేవా, సాంస్కృతిక కార్యక్రమాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బి.రాజ్‌కుమార్ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు "అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు--2026" ప్రదానం చేశారు. కళానిలయం సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ అబిడ్స్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్‌లో నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమంలో ఒకే వేదికపై 135 మంది కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించిన సందర్భంగా ఏర్పాటుచేసిన విశేష కార్యక్రమానికి రాజ్‌కుమార్ అందించిన సేవలను గుర్తిస్తూ గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం సర్టిఫికేట్‌ను అందజేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమం ప్రపంచ రికార్డు స్థాయిలో గుర్తింపు పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ... తనకు లభించిన ఈ గౌరవాలు సమాజ సేవకు మరింత ప్రేరణనిస్తాయని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తూ సామాజిక అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, సాంస్కృతిక రంగ ప్రముఖులు పాల్గొని బి.రాజ్‌కుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. కాగా, రాజ్‌కుమార్ కుమారుడు, ఎన్ఎస్‌యూఐ నాయకుడు బి.వినయ్ కుమార్ కూడా అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ప్రదానం చేసిన "అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు--2026" అందుకోవడం విశేషం. తండ్రి, కుమారుడు ఒకే కార్యక్రమంలో ప్రతిష్టాత్మక అవార్డులు అందుకోవడంతో కుటుంబ సభ్యులు, మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు, ప్రశంస పత్రాలు మరిన్ని అందుకోవాలని పలువురు ఆకాంక్షించారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620


## ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా మెగా బ్లడ్ క్యాంపు, మెగా హెల్త్ క్యాంపు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 103 వ పుట్టినరోజు సందర్భంగా గోకుల్ ప్లాట్స్ మధుర బాంకెట్ హాల్లో ఏర్పాటుచేసిన మెగా బ్లడ్ క్యాంప్ , హెల్త్ క్యాంప్ లను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ మెగా క్యాంపు కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఏమ్ ఎల్ ఏ అరెకపూడి గాంధి , మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహనరావు , బండి రమేష్ , రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ, మహా న్యూస్ సి.ఎం.డి మరెళ్ళ వంశి కృష్ణ , శేర్లింగంపల్లి జోన్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ , మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మాదాపూర్ ట్రాఫిక్ ఏ సి పి చంద్ర శేఖర్ రెడ్డి శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ , హైదర్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు , ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్, గురుమూర్తి , గోనుగుంట్ల వెంకట్రావు , బండారు బాబు, కిలారు కోటి రాఘవులు, ఏం నాగార్జున , జి.అభినాష్, జి. స్వాములు, కె. వెంకటేష్, మన్నె రాధాకృష్ణ, కె.రాంబాబు, ఏం జనార్దన్, జే. శ్రీకాంత్, కె. రత్నం, కె. హరికృష్ణ, జి. అశోక్, కె హనుమంతరావు, పాల్గొన్నారు. యెన్ టి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, శ్రీ లీలా ప్రసాద్ గారి ఆధ్వర్యంలో 17 వ బ్లడ్ డొనేషన్, ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఆర్ ట్రస్ట్, మెడికవర్ హాస్పిటల్స్, హోలిస్టిక్ హాస్పిటల్స్, పాల్గొన్నాయి. సుమారు బ్లడ్ 411 యూనిట్స్ కలెక్ట్ చేయడం జరిగింది, దాదాపు 800 మంది వైద్య పరీక్షలు చేయించు కోవడం జరిగింది. అందరికి ఎన్ టి ఆర్ ట్రస్ట్ తరుపున సర్టిఫికెట్స్, ఎన్ టి ఆర్ 2026 క్యాలెండర్ మరియు కిట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి టిఫిన్స్, భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, సహకరించిన ప్రతి ఒక్కరికి, ఎన్ టి ఆర్ ట్రస్ట్ కి వారి సిబ్బంది కి,బాంక్వెస్ట్ హాల్ అధిపతి గోనుగుంట్ల వెంకట్రావు కి వారి సిబ్బంది కి, మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది కి, యాజమాన్యానికి, హోలిస్టిక్ హాస్పిటల్ సిబ్బంది కి, యాజమాన్యానికి, వైద్యులకు, ముఖ్యంగా ఆర్గనైజర్స్ అందరి, బ్లడ్ డోనర్స్ కి పేరు పేరున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియ చేసిన ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్.



## ఘనంగా ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..:ఎన్టీఆర్ 103 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ,మియాపూర్ యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్.తెలుగు జాతి గర్వకారణం, పద్మశ్రీ పురస్కార గ్రహీత, మహానటుడు, దూరదృష్టి కలిగిన మహానేత డాక్టర్ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి వేడుకలు మియాపూర్ పరిధిలోని జేపీ నగర్ , దీప్తి శ్రీనగర్ డివిజన్‌లలో ఘనంగానిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ , మియాపూర్ యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ , నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు తెలుగు ప్రజలకు ఆత్మగౌరవాన్ని తీసుకువచ్చిన మహానేతను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా ఓ మహా విప్లవం, తరతరాలకు స్ఫూర్తిగా నిలిచే మహనీయుడని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తి హక్కులు, వికేంద్రీకృత పాలన, పేదలకు గృహాల కల్పన, రూ.2 కిలో బియ్యం పథకం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు.సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అనే ఎన్టీఆర్ సిద్ధాంతం నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో మన్నేపల్లి సాంబశివరావు, కావూరి ప్రసాద్,కట్ల శేఖర్ రెడ్డి,సునీల్ ,గిరి,అశోక్,బాలకృష్ణ,కృష్ణ గౌడ్,శ్రీనివాస్, నాని, గురువులు, రాధాకృష్ణ, చారి, రామ్, వెంకటేష్, ప్రవీణ్, సాయి తదితరులు పాల్గొని ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించారు.

## ఘనంగా సామాజిక సేవకులు లీలా ప్రసాద్ జన్మదినోత్సవ వేడుకలు

మియాపూర్ నేటి శుభోదయ .. బుధవార



ప్రసాద్ స్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ జన్మ దినోత్సవ వేడుకలు మియాపూర్ తరంగా బ్యాంకెట్ హాల్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు వారి శ్రీమతి తులసి, వారి కుమార్తె కార్తీక , తల్లి ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మొవ్వ సత్యనారాయణ, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి రమాదేవి, మణికొండ



కమ్మ సంఘం అధ్యక్షులు బ్రహ్మాజీ. పటాన్చెరువు, లింగంపల్లి కమ్మ సంఘం ప్రధాన కార్యదర్శి కొల్లి వెంకటేశ్వరరావు, బీరంగూడ కమ్మ సంఘం అధ్యక్షులు రమేష్, నిజాంపేట కమ్మ సంఘం అధ్యక్షులు రాము. నిజాంపేట్ కార్పొరేషన్ టిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ రవి కిరణ్, వశిష్ట కాలేజీ చైర్మన్ లింగమనేని ప్రమీల, హోలిస్టిక్ హాస్పిటల్ చైర్మన్ రామచంద్ర , ప్రసాద్స్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు వివిధ కాలనీల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ఆంధ్రుల ఆత్మ గౌరవం ఎన్టీఆర్- తెలుగు జాతి ముద్దుబిడ్డ

- పేద ప్రజల సంక్షేమ ధీరుడు : ఎండి జమాల్ ఖాన్



చింతూరు, నేటి శుభోదయ ::: ఆంధ్రుల ఆత్మ గౌరవం అంటేనే నందమూరి తారక రామారావు అని ఎండి జమాల్ ఖాన్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు చింతూరు మండలం నిమ్మలగూడెంలో జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. . తోలుత చింతూరులోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పలువురు నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేశారు . జెకె సిటీ మీటింగ్ హాల్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ దేశ రాజకీయాలలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు ఇచ్చిన తరువాత మార్పు మొదలైందని తెలిపారు. సీఎం చంద్రబాబు తీసుకువచ్చిన ఎస్‌హెచ్‌జీ గ్రూప్‌లు మహిళల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వెల్లడించారు. మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు తీసుకువస్తే కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని మండిపడ్డారు. బిల్లుతో సంబంధం లేకుండా టీడీపీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కలిపిస్తూ తీర్మానం చేశార న్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి అన్న ఎన్టీఆర్అని . మారుమూల గ్రామం నుంచి వచ్చి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని.. సినిమాల్లో తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ బిరుదును పొందారన్నారు. ఎన్టీఆర్ 1982లో టీడీపీ పార్టీని స్థాపించారని.. 100 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకిలించి విజయం సాధించారని తెలిపారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ముందుకు వెళ్లారన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్నారని, మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని తెలిపారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో ఏపీ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తోందన్నారు. కార్యకర్తల కోసం లోకేశ్ సంక్షేమ నిధిని ఏర్పాటు చేశారన్నారు. హైబ్రిడ్ విధానంలో మహానాడు దిగ్విజయంగా జరుగుతోందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమండల టిడిపి నాయకులు, ఇలా చిన్నారెడ్డి, ఎం వెంకటేశ్వరరావు, రామారావు, ముత్యాల శ్రీరామ్, శ్రీరామ్ మూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ నరసింహారావు, సురేష్(యస్ టి డి ), మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాల్మన్ రాజు,రియాజ్,మహిళా నాయకులు మంగ వేణి, సావిత్రి,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చలో కలెక్టరేట్ కార్యాలయంకు బయలుదేరునున్న సిద్దాపూర్ గ్రామస్తులు

సిద్దాపూర్ నుండి ప్రారంభం

జూన్ 1న ఉదయం 7 గంటల 30 నిమిషాలకు యాత్ర ప్రారంభం.

ప్రభుత్వం డంపింగ్ ప్రతిపాదన వెనక్కు తీసుకున్నంత వరకు ఉద్యమం ఆగదు.



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 28 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ డంపింగ్ పోరాట వ్యతిరేక కమిటీ కలెక్టరేట్ వరకు యాత్ర చేపట్టాలని నిర్ణయించింది. జూన్ 1 సోమవారం రోజున ఉదయం 7 గంటల 30 నిమిషాలకు యాత్ర ప్రారంభం అవుతుందని బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ పోరాట కమిటీ కన్వీనర్ బొజ్జ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తూరు మండల పరిధిలోని వివిధ గ్రామల ప్రజలు పార్టీలకతీతంగా ఇదే మా ఆహ్వానంగా భావించి యువకులు, మహిళలు, రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గురువారం డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సిద్దాపూర్ లో చలో కలెక్టరేట్ కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై దిశా నిర్దేశం చేశారు. తదుపరి అయన చలో కలెక్టరేట్ యాత్ర షెడ్యూల్ విడుదల చేశారు.

షెడ్యూల్ ఇలా...

సిద్దాపూర్ హనుమాన్ దేవాలయం నుండి ఉదయం 7 గంటల 30 నిమిషాలకు యాత్ర ప్రారంభమై 8 గంటల 30 నిమిషాలకు ఎస్ బి పల్లి, 9 గంటలకు దిలవర్ గూడా, 9:15 నిమిషాలకు సుభాన్ పూర్, 9:30 నిమిషాలకు దుబ్బచర్ల, 10 గంటలకు మన్సాన్ పల్లి, 11 గంటలకు మహేశ్వరం, 11:30 నిమిషాలకు తుక్కుగూడా మీదుగా 12 గంటల 30 నిమిషాలకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుంటుంది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ కోఆర్డినేటర్ కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజర్ లు భాతుక దేవేందర్ యాదవ్, మెండే కృష్ణ యాదవ్, పెంట నోళ్ల యాదగిరి, సభ్యులు గోపాల్ నాయక్, వడ్డే బాలయ్య, దన్నాడ జంగయ్య యాదవ్, దేశాల భీమయ్య, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ ముఖ్యమంత్రి.

-నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మే 28:మంచాల మండలం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు క్రీస్తుశేషులు నందమూరి తారక రామారావు 103 వ జయంతివేడుకలు తెలుగుదేశం పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు కొంగర వెంకట్ రెడ్డి మంచాల మండల అధ్యక్షుడు గారి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలు నిర్వహించారుఈసందర్భంగా నాయ కులు మాట్లా డుతూఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా నికి స్వర్గీయ ఎన్టీఆర్ గారు ప్రజల కు చేసిన సేవలు మరువలే నివి అన్నారు ఈకార్యక్రమంలోతెలుగు దేశంపార్టీ ఇబ్రహీంపట్నం మాజీ ఇం చార్జ్ చింతకింది చక్రపాణి ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు వంగల కృష్ణ మండల ఉపాధ్యక్షులు మం గవారం శంకర్ మంగళవారం రాములు సమన్వయ కమిటీ సభ్యులు ఊదరి సుదర్శన్ నల్ల రా ములు మల్లేష్ గడ్డం జంగయ్య ఏరుకొండ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## యావత్ తెలంగాణ ప్రజానీకానికి, బక్కని నర్సింలు క్షమాపణలు చెప్పాలి

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి

ఆత్మ బలిదానాలతో, పోరాటాలతో,తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది.ఆంధ్ర పాలకుల మెప్పు కోసం, పదవుల కోసం,తెలంగాణను అవమానించడం సరైనది కాదు




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 28: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యావత్ తెలంగాణ ప్రజానీకం పోరాటాలతో ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా పేరు ప్రఖ్యాతాలను నిలిచిపోయాయని ఆంధ్ర పాలకుల మెప్పు కోసం పదవుల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని అవమానించడం సరైనది కాదని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, టిడిపి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలుపై మండిపడ్డారు వెంటనే యావత్ తెలంగాణ ప్రజానీకానికి ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు తెలంగాణ పదం డిక్షనరీలో లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన మాట్లాడడం విడ్డూరమన్నారు బక్కని నర్సింలు మాటలపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు స్పందించాలన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే ఈ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రులు ఎమ్మెల్యేలు అయ్యారని అది గుర్తుపెట్టుకోవాలన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఉంటు తెలంగాణ రాష్ట్రాన్ని అవమానించే విధంగా మాట్లాడడం హాస్యాస్పదమన్నారు..


## త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్

: రాష్ట్ర మంత్రి కొండా సురేఖ-మురళీధర్ రావు

--బక్రీద్ వేడుకల ప్రార్థనల్లో పాల్గొన్న కొండా దంపతులు



వరంగల్ ప్రతినిధి, మే 28 (నేటి శుభోదయ)మైనార్టీల సంక్షేమానికి, అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తెలిపారు.గురువారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని వరంగల్ 21వ డివిజన్ ఎల్బి నగర్, ఈద్గాలలో నిర్వహించిన ప్రార్థన కార్యక్రమాల్లో మంత్రి కొండా సురేఖ,మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సురేఖ-మురళిని ఈద్గా కమిటీ అధ్యక్షులు మహమ్మద్ సాధిక్ అబ్దుల్లా శాలువాతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బక్రీద్ అనేది త్యాగానికి ,విశ్వాసానికి అల్లాహ్ కి విధేయతకు ప్రతీక అని తెలిపారు.తమ కుటుంబ సభ్యులుగా భావించి తమరిని ఈద్గా ప్రార్థన కార్యక్రమాలకు ఆహ్వానించిన, ఈద్గా కమిటి సభ్యులకు, ప్రజలకు కొండా సురేఖ మురళీధర్ రావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ మహమ్మద్ ఫుర్ఖాన్,ఈద్గా అధ్యక్షులు,మహమ్మద్ సాధిక్,ప్రధాన కార్యదర్శి మహమ్మద్,అబ్దుల్లా కమిటీ సభ్యుల షేక్ హుస్సేన్ ఖాదర్ వాజీద్ మత పెద్దలు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## కొత్తూరులో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ గళ్ళ రంజిత్ కుమార్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 28: కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని టిడిపి మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగగళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా ముఖ్య కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ..తెలుగు సినీ రంగంలో మకుటంలేని మహారాజుగా ఎన్టీఆర్ అన్ని పాత్రలను పోషించి ప్రేక్షకుల మన్ననలు పొందారని అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజల ఆశీస్సులతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగారని ఆయన కొనియాడారు.రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదల సంక్షేమ పథకాల అమలులో ఎన్టీఆర్ దేశంలోని పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు.ఎన్టీఆర్ అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమం,అభివృద్ధి కోసం పలు పథకాలను అమలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల అధ్యక్షుడు గురుకుంట గణేష్ గౌడ్,టిఎన్టియుసి మండల అధ్యక్షుడు కమ్మరి యాదగిరి చారి,ఎండి నవాబ్,బుచ్చయ్య, అర్జునయ్య గౌడ్,మంగలి కృష్ణయ్య,పిట్టల బాలరాజ్ గౌడ్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## - విద్యుత్ షాక్ తో గొర్రె మృతి - తృటిలో తప్పించుకున్నరైతు

- మరో నాలుగు గొర్రెలను కాపాడిన రైతు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: విద్యుత్ షాక్ తో ఓ గొర్రె మృతి మృతి చెందగా...రైతు నాలుగు గొర్రెలను కాపాడి..ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు...వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం గ్రామానికి చెందిన లింగనబోయిన హుస్సేన్ గొర్రెల మంద ను రోజు మాదిరిగానే గురువారం గ్రామ శివారులోకి మేతకు తీసుకెళ్లాడు. గత రెండు రోజుల క్రితం ఆకాల వర్షం. గాలి దుమారం కు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. కానీ విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన ఆ తీగలను పైకి లాగకుండా అలానే వదిలివేశారు. మేతకు వెళ్లిన గొర్రెలు ప్రమాదవశాత్తు నేల వాలిన విద్యుత్ తీగ ను తగిలాయి. ఐదు గొర్రెలు ఒకేసారి ప్రమాదం కు గురైయ్యాయి. రెప్ప పాటు లో తీగనుతాకకుండా ప్రమాదం ను గ్రహించి రైతు అప్రమతమయ్యాడు. కర్ర సహాయంతో నాలుగు గొర్రెలను కొట్టి కాపాడాడు. ఒక గొర్రె అక్కడిక్కడే మృతి చెందింది. దీంతో రైతు కు దాదాపు రూ.40 వేల వరకు నష్టం వాటిల్లింది. విద్యుత్ అధికార్ల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగింది. తృటిలో పెను ప్రమాదం తప్పింది. బాధిత రైతుకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

### షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ ను

## పరిశీలించిన అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

**వర్షాలకు తడిసిన ధాన్యం కొనుగోళ్ల పరిస్థితిపై**

**అధికారులను అడిగి తెలుసుకున్న జిల్లా అదనపు కలెక్టర్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 28 :రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డును అదనపు జిల్లా కలెక్టర్ చంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాపారులతో సమావేశమై, తడిసిన ధాన్యం విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. అదనంగా, డీఎం సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ( సిఎస్సి) మరియు జిల్లా పౌర సరఫరాల అధికారి ( డి సి ఎస్ ఓ)లకు ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, వారం రోజుల్లోగా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారి ( డీఏవో)కు సన్నరకం ధాన్యాన్ని రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ( పిపిసిఎస్) లో విక్రయించేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నందున, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి,వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,డైరెక్టర్ కరుణాకర్,వ్యవసాయ శాఖ అధికారులు ఆర్థిదారులు పాల్గొన్నారు.

## వనపర్తి కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా ఎన్ టి రామారావు జయంతి వేడుకలు

**ఎన్టీ రామారావు సినీ మధుర గీతాలను ఆలపించిన వనపర్తి గాయకులు**



వనపర్తి జిల్లా: నేటి శుభోదయ:వనపర్తి పట్టణ కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో కళాకారుల ఐక్యవేదిక వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ ఎన్ టి రామారావు 103 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఆయన సినీ జీవితంలో ఎన్నో కష్టాలు ఒడిదుడుకులను ఎదుర్కొని సైకిల్ పై పాలు అమ్ముకునే స్థాయి నుండి మహానటుడిగా ఎదిగిన చరిత్ర ఆయనది. సినీ పరిశ్రమలో సాంఘిక, జానపద, పౌరాణిక పాత్రలో నటించి ఔరా అనిపించాడు హిందువులు ఆరాధ్య



దైవంగా కొలిచే శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, ఎలా ఉంటారో తెలియదు కానీ ఎన్టీ రామారావు వేసిన ఆ పాత్రలు (శ్రీరాముడు, శ్రీకృష్ణుడు) మాత్రం తెలుగు ప్రజలకు ఎన్టీ రామారావే దేవుడు అన్నంతగా అ పాత్రలో జీవించాడు. తెలుగు ప్రజల జీవన విధానాన్ని మార్చే విధంగా ఎన్నో మంచి చిత్రాలు తీసి ఆయన చిత్రాల ద్వారా ప్రజలను చైతన్య పరచారు. భక్తి సినిమాలు, అభ్యుదయ సినిమానులు తీసి తెలుగు రాష్ట్రాల్లో ఎందరో అభిమానులను సంపాదించుకున్నారు. ఇలా ఆయన గురించి చెప్పాలంటే ఒక గ్రంథమే అవుతుంది. ఇలాంటి గొప్ప కళాకారులను (మహనీయులను) స్మరించుకోవడం తెలుగు ప్రజలపై ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు. కార్యక్రమంలో వనపర్తి కళాకారులు (గాయకులు) పాల్గొని ఎన్టీ రామారావు సినిమాలోని ఎన్నో మధురమైన పాటలను పాడి శ్రోతలను అలరించారు రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలను ప్రజల సహకారంతో పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు నందిమల్ల రాములు (గాయకులు), డి రవిప్రసాద్ (జర్నలిస్టు ఽ గాయకులు), గంధం రాజు (హెల్త్ అసిస్టెంట్ ఽ గాయకులు), గంధం రవి మరియు గెస్ట్ గా విచ్చేసిన ఆర్ఎమ్ఓ రవిశంకర్ (గాయకులు), ఎస్ రవిప్రసాద్ గౌడ్ టీచర్ ఽ గాయకులు, హెచ్ గోవింద్ టీచర్ ఽ గాయకులు, వెంకట్ టీచర్ ఽ గాయకులు, నందిమల్ల సాంబయ్య, ఎం సంజీవ్, డీఎస్పీ నాయకులు భీముడు, సూర్య ప్రకాష్, డి గట్టయ్య, బి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ మనుషుల మధ్య ప్రేమ,సహనం,సోదరభావాన్ని పెంపొందిస్తుంది


**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నగరకుంట నవీన్ రెడ్డి**

**ఉమ్మడి పాలమూరు,షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.మామిడిపల్లిలో బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 28:బక్రీద్ మనుషుల మధ్య ప్రేమ, సహనం,సోదరభావాన్ని పెంపొందిస్తుందని ఉమ్మడి పాలమూరు మరియు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి.బక్రీద్ పర్వదిన సందర్భంగా నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలో ఈద్గా వద్ద మైనార్టీ సోదరుతో కలిసి బక్రీద్ వేడుకలలో పాల్గొన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ బక్రీద్ పండుగ ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన పండుగలలో ఒకటని,ఈ పండుగ త్యాగం,భక్తి,దానధర్మాల గొప్పతనాన్ని తెలియజేస్తుంది పేదలతో ఆనందాన్ని పంచుకోవాలని,అవసరమైన వారికి సహాయం చేయాలని ఈ పండుగ సందేశం ఇస్తుందని అన్నారు.ఈ వేడుకలలో మామిడిపల్లి సర్పంచ్ మోత్కూరి హనుమంత్ రెడ్డి,మొదల్లగూడ సర్పంచ్ పెంద్యాల అరుణరాజు, శ్రీనివాసులగూడ సర్పంచ్కుమ్మరి పద్మమ్మ క్రిష్ణయ్య,మామిడిపల్లి మాజీ ఎంపీటీసీ కాట్న రవీందర్,మామిడిపల్లి ఉపసర్పంచ్ మామిళ్ళపల్లి రాజు,మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ,వార్డు మెంబర్లు,బీఆర్ఎస్ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మధుబాబు మృతి పట్ల సంతాపం తెలిపిన వడ్డెబోయిన నరసింహారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉదారి మధుబాబు ఆకస్మిక మరణం చాలా బాధాకరం అని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన ఇందిరా నరసింహారావు పేర్కొన్నారు . గురువారం మధుబాబు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి, వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని నింపారు. ఖమ్మం బాలభవన్లో ఆర్ట్ టీచర్ గా పని చేస్తూ, ఎంతోమంది చిన్నారులకు చిత్రలేఖనంలో శిక్షణ ఇచ్చి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారని, ఆర్ఎంపీ డాక్టర్ గా కూడా సేవలందించారు అని తెలిపారు. మధుబాబు మరణం తీవ్ర మనస్థాపానికి గురి చేసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతుని వేడుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 25 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి పూర్ణ, నగర డిసిసి కార్యదర్శి నాగిశెట్టి రాధాకృష్ణ, నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు శ్రీనివాస్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.


# ఆయన జీవితం సమాజానికే అంకితం

**– నిఖార్సయిన ఉద్యమ యోధుడు 'క్రాంతికార్'**

**శాస్త్రీయ దృక్పథంతో మూడు దశాబ్దాల పయనం**




ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: విప్లవ రచయితల సంఘం(విరసం)తొలి తరం నేత,ఆ సంఘం పూర్వ రాష్ట్ర నేత,ప్రముఖ ఇంద్రజాలికుడు,లోకాయత చార్వాక,హేతువాద పత్రికల సంపాదకుడు క్రాంతికార్ (86) ఇక లేరన్న వార్త దిగ్భ్రమకు గురిచేసింది.అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం ఆయన చివరి శ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని గోకినేపల్లికి చెందిన మచ్చా లక్ష్మయ్య ఉరఫ్ క్రాంతికార్ విద్యార్ధి దశలోనే నక్సల్బరీ విప్లవోద్యమం వైపు ఆకర్షితుడై 1970 దశకంలో నక్సల్బరీ మాస పత్రికను నడిపారు. యువకుడిగా విప్లవోద్యమంలోకి అడుగు పెట్టిన క్రాంతికార్ నక్సలైట్ ఉద్యమంలో అజ్ఞాత జీవితం గడుపుతూ పార్టీ రహస్య కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నారు. తరువాత హేతువాదం ఉద్యమం నిర్మాణం కోసం నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ భావజాల వ్యాప్తి కోసం చివరి వరకూ అలుపెరుగకుండా పాటుపడ్డారు.దిగంబర కవులతో ఖమ్మంలో సభను నిర్వహించి సంచలనం సృష్టించారు. 1972 లో విరసం తొలి మహాసభ నిర్వహణలో ఆయనది ప్రధానపాత్ర. 1980 దశకం నుంచి హేతువాదం విస్తరణకు ఎనలేని కృషి చేశారు. హేతువాదం పత్రికకు సంపాదకునిగా చాలా కాలం పనిచేశారు. హోమియో వైద్యునిగా ఖమ్మంలో సేవలందిస్తూనే పలు పుస్తకాలు రచిస్తూ సాహితీ సేవలందించారు. హేతువాద మహాసభలకు క్రియాశీలక పాత్ర ఆయన పోషించారు. దేవుడు,దయ్యం,మంత్రాలు,తంత్రాలు,స్వర్గం-నరకాలు వంటి మూఢ నమ్మకాలపై వ్యతిరేక ప్రచారం నిర్వహిస్తూ అద్భుతమైన గారడీ ప్రదర్శనలతో బాబాల బురిడీ భాగోతాలను బండారాన్ని బట్టబయలు చేస్తూ తూర్పారబట్టారు. నిప్పులపై నడక వంటి ప్రదర్శనలిచ్చారు. మతాలు,మత మౌఢ్యాలకు వ్యతిరేకంగా పోరాడి పలుమార్లు జైలు శిక్షలనుభవించారు.



**- నడిచే గ్రంధాలయం**

క్రాంతికార్ పుస్తక ప్రియుడు.పుస్తక పఠనం ఆయనలో ఎక్కువ. పుస్తక రచన ఆయన తపన.ఎన్నో రచనలు చేశారు. మహాకవి శ్రీశ్రీ తో కలిసి జనత పుస్తకాల షాపు నిర్వహించారు. తన ఇంటినిండా పుస్తకాలు కనిపిస్తాయి. ఇంటినే ఒక గ్రంధాలయంగా తీర్చిదిద్దారు. ఎక్కడ ఏ సభ జరిగినా పుస్తకాలతో ప్రత్యక్షమై కారిడార్లలో పుస్తక ప్రదర్శనలు చేసేవారు.ఆయనను ఒక నడిచే గ్రంధాలయంగా అభివర్ణించవచ్చు.

**- నిరాడంబరుడు**



నిరుపమానమైన చరిత్ర కలిగి,అనన్య సామాన్యమైన అక్షర జ్ఞాన సంపత్తి వుండి కూడా సాదాసీదా గా నిరాడంబరంగా కన్పిస్తారు క్రాంతికార్. ఒక రచయితగా,శాస్త్రీయ భావాలను సమాజంలో వ్యాప్తిజేసే సామాజికవేత్తగా, తొలితరం విప్లవనేతగా ప్రసిద్ధుడైన ఆయన నిరాడంబర జీవితం అందరికీ ఆదర్శం.నిన్న మొన్నటి వరకు ముఖాన చెరగని చిరునవ్వుతో కనిపించిన ఆయన ఇకలేరు అన్న చేదు నిజం జీర్ణించుకోలేనిదని ఆయన సన్నిహితులు వాపోయారు. క్రాంతికార్ జీవిత భాగస్వామి చావా ఝాన్సీరాణి ఖమ్మం డిగ్రీ కళాశాల అధ్యాపకురాలిగా పనిచేశారు.ఆయనకు ఒక కుమారుడు,కుమార్తె వైద్యులుగా విదేశాలలో స్థిరపడ్డారు.క్రాంతికార్ భార్య కాలం చేశాక ఒంటరిగా మిగిలినప్పటికీ ఆయన సామాజిక సేవను చివరి శ్వాస వరకూ కొనసాగించిన ఆదర్శప్రాయుడు ఈ అభ్యుదయవాది.

# త్యాగాల పునాదులపైనే ఇస్లాం నిలిచింది షాద్ నగర్ సదర్ ఖాజీ సయ్యద్ ముక్తదీర్ అలీ

**షాద్ నగర్ ఫరూక్ నగర్ లో ఘనంగా బక్రీద్ ప్రార్థన వేడుకలు. ఖుర్బానీ విషయంలో నిబంధనలు పాటించాల్సిందే. ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 28:ఎందరో మహానుభావుల త్యాగాల పునాదులపై ఇస్లాం మతం నిర్మించబడిందని త్యాగం, విశ్వాసం, దానానికి ప్రతిరూపం ముస్లిం సమాజమని షాద్ నగర్ సదర్ ఖాజీ సయ్యద్ ముక్తదీర్ అలీ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ఈద్గా వద్ద ఈద్-ఉల్ అదా నమాజ్ ప్రార్థనలు ఘనంగా జరిగాయి. ముస్లిం సమాజాన్ని ఉద్దేశించి షాద్ నగర్ సదర్ ఖాజీ సయ్యద్ ముక్తదీర్ అలీ బక్రీద్ ప్రార్ధనల సందర్భంగా ప్రసంగిస్తూ ముస్లిం సమాజం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ బక్రీద్ పండుగనీ, పవిత్ర మక్కా యాత్ర హజ్ ఈ బక్రీద్ పండుగ నెలలోనే ఉంటుందని తెలిపారు. దైవానికి కావాల్సింది చిత్తశుద్ధి, సంకల్ప శుద్ధి. దీనిని చూడటం కోసమే అన్నట్లు దైవం సర్వ మానవాళికి వివిధ రూపాల్లో రకరకాల పరీక్షలు వస్తాయని అన్నారు. అల్లా కరుణ ఎంతో గొప్పదని కొనియాడారు. అల్లాను ఎప్పుడూ ప్రసన్నం చేసుకునే విధంగానే మన ప్రవర్తన ఉండాలని అన్నారు. అదేవిధంగా హాఫ్ ఏజ్ సయ్యద్ మునవ్వర్ అలీ మాట్లాడుతూ బక్రీద్ పండగ విశిష్టతను తెలిపారు. అల్లాపై ఉన్న భక్తితో ప్రవక్త ఇబ్రహీం తన కుమారుడిని బలి ఇవ్వడానికి సిద్ధపడగా, ఆయన త్యాగానికి మెచ్చి అల్లా ఒక జంతువును బలిగా స్వీకరించినట్లు గ్రంథం ద్వారా పేర్కొనబడిందని వివరించారు. త్యాగాలు ఎంతో గొప్ప వని ముస్లింలు ఎల్లప్పుడూ త్యాగనిరతిని ప్రదర్శించాలని అన్నారు.

**ఖుర్బానీ పై కీలక వ్యాఖ్యలు**

బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు అన్ని నిబంధనలు పాటించాలని ముస్లిం సమాజానికి చెడ్డ పేరు వచ్చే



విధంగా ప్రవర్తించే రాదని సదర్ ఖాజీ సయ్యద్ ముక్తదీర్ అలీ సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జంతుబలి జరగాలని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కుర్బాని ఇచ్చేందుకు గోవులను వధించకూడదని నిషేధాజ్ఞలు జారీ చేశారు. ఇతర మతాలను చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత ముస్లిం సమాజంపై ఉందన్నారు. అదేవిధంగా ఖుర్బానీ సమయంలో వీధుల్లో రక్తం ప్రవహించేలా ఉండకూడదని, వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయరాదని పారిశుద్ధ్యం నెలకొనేలా చూడాలని సూచించారు. జంతు బల్లుల సందర్భంగా స్థానిక ముస్లింలు కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన రాష్ట్రాల వారు నిబంధనలను పాటించడం లేదని ఆపవాదు స్థానిక ముస్లింల పైన పడుతుందని దయచేసి ఈ విషయంలో వలస వచ్చిన బతుకుదెరువు కోసం ఇక్కడ ఉన్న ముస్లింలు నిబంధనలు పాటించాలని ఖుర్బానీ సమయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. చట్టానికి ప్రభుత్వ నిబంధనలకు సహకరించాల్సిన అవసరం అందరికీ ఉందని అన్నారు. గోవులను ఎక్కడ వధించరాదని సూచించారు. ఎవరైనా హద్దు దాటితే తామే ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్‌నగర్ పట్టణంలోని ఫరూక్‌నగర్ ఈద్గా వద్ద బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేకంగా హాజరయ్యారు. ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసేందుకు షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే భీష్వ కిష్టయ్య ఈద్గా వద్దకు చేరుకున్నారు. ప్రార్థనల అనంతరం వారు మత పెద్దలను, ముస్లిం సోదరులను కలిసి ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. త్యాగానికి, భక్తికి నిదర్శనం బక్రీద్ పండుగ అని కొనియాడారు. సమాజంలో మనుషులంతా కలిసిమెలిసి ఉండాలనే గొప్ప సందేశాన్ని ఈ పండుగ ఇస్తుందన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు అన్నదమ్ముల్లా, గంగా-జమునా తెహజీబ్ సంస్కృతితో జీవిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, మాజీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబార్ అలీ ఖాన్,చెంది తిరుపతి రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, కౌన్సిలర్ మురళీ మోహన్, కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్, దిలీప్,రాజు నాయక్, ముబారక్ అలీ ఖాన్, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్ శ్రీశైలం గౌడ్, కరుణాకర్, చందు నాయక్, తుపాకుల శేఖర్, సీతారాం, బాల గంధర్ తిలక్, బీరప్ప, శ్రీనివాస్ , శంకర్,యాదగిరి యాదవ్, రవితేజ, జయప్రకాష్ , సుదర్శన్, గంగమోని సత్తయ్య జగదీష్, మంగ మధు, మంగ అశోక్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# చివరి గింజ వరకూ మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తాం

**వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధరతోనే కొనుగోలు**

**ఇసుక రవాణా వాహనాలను ధాన్యం కొనుగోలుకు వినియోగించాలి**

**డిఫాల్ట్ రైస్ మిల్లులు బకాయిలు చెల్లిస్తే ధాన్యం కేటాయింపు**

**మే నెలాఖరులోగా యాసంగి కొనుగోళ్లు పూర్తి చేయాలి**

**ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**





పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , మే 28, నేటి శుభోదయ:ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో చివరి గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.గురువారం పెద్దపల్లి ఐడిఓసీలో నిర్వహించిన యాసంగి ధాన్యం కొనుగోళ్ల సమీక్ష సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు గత ప్రభుత్వంతో పోలిస్తే 25 నుంచి 30 శాతం అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 8 లక్షల మంది రైతులకు రూ.11 వేల కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. 15 నుంచి 17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు.వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ఎలాంటి కోతలు లేకుండా పూర్తి మద్దతు ధరతోనే కొనుగోలు చేసి బాయిలర్ మిల్లులకు తరలిస్తామని తెలిపారు. మిల్లర్లకు ఏవైనా నష్టాలు వచ్చినా ప్రభుత్వం భరిస్తుందని, రైతులకు మాత్రం నష్టం జరగనివ్వమన్నారు. రైతుల చివరి గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లులు బకాయిలు, వడ్డీలు చెల్లిస్తే తిరిగి ధాన్యం కేటాయింపులు ఇస్తామని తెలిపారు. రాబోయే 4 నుంచి 5 రోజుల పాటు ఇసుక రవాణా నిలిపివేసి వాహనాలను పూర్తిగా ధాన్యం రవాణాకు వినియోగించాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సుమారు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తుండగా, ఎఫ్‌సీఐ కేవలం 51 లక్షల మెట్రిక్ టన్నులకే పరిమితమైందన్నారు. ఎఫ్‌సీఐ కేటాయింపులకు మించి అదనంగా 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు.డిసెంబర్ 2023 తర్వాత కనీస మద్దతు ధర విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తూ రైతులకు ఇప్పటివరకు అదనంగా రూ.16,479 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం వర్షాల కారణంగా కేవలం 9 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే తడిసిందని, ఆ ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. అవసరమైతే అదనపు గోదాములు అద్దెకు తీసుకుంటామని చెప్పారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదు సార్లు ధాన్యం కొనుగోళ్లు జరిగినప్పటికీ ఎక్కడా ఒక్క కిలో ధాన్యానికి కూడా తరుగు పేరుతో కోత విధించలేదన్నారు.జిల్లాలో ఎక్కడైనా రైతుల నుంచి ఒక్క కేజీ ధాన్యం తరుగు తీసినట్లు తెలిసినా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా మిల్లర్ల చేత రైతులకు పరిహారం ఇప్పిస్తామని హెచ్చరించారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ ఇతర జిల్లాల నుంచి కూడా పెద్దఎత్తున ధాన్యం పెద్దపల్లికి వస్తోందని, అందుకు అనుగుణంగా రైస్ కేటాయింపులు పెంచాలని కోరారు. రైతులను ఇబ్బంది పెట్టే మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో యాసంగిలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు రూ.788 కోట్ల విలువైన 3.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. జూన్ 5 నాటికి 100 శాతం కొనుగోళ్లు పూర్తి చేస్తామని వెల్లడించారు.ఆన్‌లైన్ ఎంట్రీలు, ట్రక్ షీట్ జనరేషన్, రైతుల చెల్లింపుల్లో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. జిల్లాలో 6.9 లక్షల మెట్రిక్ టన్నుల మిల్లింగ్ సామర్థ్యం ఉండగా ప్రస్తుతం 5.7 లక్షల మెట్రిక్ టన్నులు వినియోగంలో ఉన్నాయని, ఇంకా 1.2 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం అందుబాటులో ఉందన్నారు.మొక్కజొన్న కొనుగోళ్లు కూడా సమర్థవంతంగా కొనసాగుతున్నాయని, ఇప్పటివరకు 22 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసి అవసరమైన నిల్వ సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ యాసంగి సీజన్ లో లక్షా 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 185 కొనుగోలు కేంద్రాల ద్వారా 65 వేలు మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. భూపాలపల్లి జిల్లాకు సంబంధించి పెద్ద పల్లిలో 20 వేల వరంగల్ లో 20 వేల మెట్రిక్ టన్నుల, హన్మకొండ లో 10 వేల మెట్రిక్ టన్నులు మిల్లింగ్ కొరకు పౌరసరఫరాల శాఖ అలాట్మెంట్ చేసిందని తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో హర్వెస్టింగ్ కొన్ని ప్రాంతాలలో ఆలస్యంగా జరుగుతుందని, చాలా మండలాలో ఇంకా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రావాల్సి ఉందని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు 100 మట్టి, ఇసుక రవాణా వాహనాలను కూడా ధాన్యం కొనుగోళ్ల కోసం వినియోగిస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో స్టోరేజీ ప్లేస్ తక్కువగా ఉన్నందున ఇతర జిల్లాల మిల్లులకు కూడా ట్యాగ్ చేయాలని కోరారు. అంతకుముందు పెద్ద కలవల్ల ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి గంగయ్య సురేష్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్ జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని కాలిందిని జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి సంబంధిత అధికారులు రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణతో పాటు రైతుల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

**: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**– మోడల్ సోలార్ గ్రామాల పథకంలో తొలి విడతగా రాష్ట్రంలో 81 గ్రామాల ఎంపిక**

**పీక్ డిమాండ్ 18,542 మెగావాట్లకు చేరినా కోతలు లేకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా**

**– తడిసిన 9214 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు**

**– కేంద్రం నిర్దేశించిన లక్ష్యానికి మించి తెలంగాణలో ధాన్యం కొనుగోలు**

**– తెలంగాణ కొనుగోలు చేసిన మొత్తం ధాన్యాన్ని ఎఫ్‌సీఐ ద్వారా కేంద్రం తీసుకోవాలి**

**– బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో వ్యవసాయ పంప్ సెట్ లకు ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్స్ ప్రారంభించి మీడియా సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం**

ఖమ్మం, బోనకల్, నేటి శుభోదయ ::: పర్యావరణ పరిరక్షణతో పాటు రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గురువారం బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో మోడల్ సోలార్ గ్రామాల పథకంలో భాగంగా వ్యవసాయ మోటార్లకు ఏర్పాటు చేసిన 7.5 కిలోవాట్ సోలార్ ప్లాంట్లను ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్రంలో మోడల్ సోలార్ గ్రామాల కార్యక్రమం క్రింద రాష్ట్రంలో తొలి విడతలో 81 గ్రామాలను ఎంపిక చేసి ప్రతి గృహానికి 2 కిలోవాట్ల సోలార్ ప్యానెల్లు, వ్యవసాయ మోటార్లకు 7.5 కిలోవాట్ల సోలార్ ప్యానెల్లను మొత్తం 1380 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 27 గ్రామాల పరిధిలో 445 కోట్ల వ్యయంతో 16,837 గృహాలు, 4,371 వ్యవసాయ మోటార్లకు సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా ద్వారా వ్యవసాయం, మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీస్ రంగాలు మరింత అభివృద్ధి చెందుతాయని, తద్వారా రాష్ట్ర పురోగతి వేగవంతంఅవుతుందని పేర్కొన్నారు. 2023-24లో రాష్ట్ర పీక్ విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లు మాత్రమే ఉండగా ప్రస్తుతం అది 18,542 మెగావాట్లకు చేరుకుందని, కేవలం రెండున్నర సంవత్సరాల్లో 3 వేల మెగావాట్లకు పైగా డిమాండ్ పెరిగినా ఎక్కడా చిన్న అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందిస్తున్నామని తెలిపారు. విద్యుత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి ఉత్పత్తి పెంపు, అదనపు లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టడం వల్ల విద్యుత్ గ్రిడ్ ఎక్కడా కుప్పకూలకుండా సరఫరా జరుగుతోందన్నారు. పీక్ డిమాండ్ ఎంత పెరిగినా అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా కారణంగా రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, అంచనాలకు మించి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేస్తోందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. అకాల వర్షాల కారణంగా కొన్నిచోట్ల ధాన్యం తడిసినా ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 9214 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని గుర్తించి




చివరి గింజ వరకు మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు చేస్తామని, ఆ ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తామని తెలిపారు. రైతులు కన్నీళ్లు పెట్టుకోకుండా ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు మార్లు కేంద్ర పౌరసరఫరాల మంత్రితో పాటు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కలిసి తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేసిన మొత్తం ధాన్యాన్ని ఎఫ్‌సీఐ ద్వారా స్వీకరించాలని కోరినా సానుకూల స్పందన రాలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంలో భారత ఆహార సంస్థ కేవలం సగం మాత్రమే కొనుగోలు చేస్తోందని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసేలా భాజపా నాయకులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఖరీఫ్ 2025-26లో కేంద్ర ప్రభుత్వం 60 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం ఇవ్వగా తెలంగాణ ప్రభుత్వం 71.86 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. రబీ సీజన్‌లో కేంద్రం 51.60 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం నిర్దేశించగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, మరో 75 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేసిన మొత్తం ధాన్యాన్ని భారత ఆహార సంస్థ ద్వారా కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని డిప్యూటీ సీఎం డిమాండ్ చేశారు. కేంద్రం నిర్దేశించిన లక్ష్యానికి మించి ధాన్యం కొనుగోలు చేయడం వల్ల తెలంగాణ ప్రభుత్వం రైతులకు 17 వేల కోట్లు మద్దతు ధర కింద చెల్లించిందన్నారు. గత పాలకులు 2014 నుంచి 2023 వరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారో, గత రెండున్నర సంవత్సరాల్లో తమ ప్రభుత్వం ఎంత కొనుగోలు చేసిందో లెక్కలతో సహా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని, మహానేత వైఎస్సార్ ఈ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్నరకం వడ్లకు అదనంగా రూ.500 బోనస్ అందిస్తోందన్నారు. మొక్కజొన్న పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయడం వల్ల ప్రతి రైతు 20 వేల నుంచి 25 వేల వరకు లాభపడ్డారని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలకు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రాగా, 2 లక్షల 67 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించడం జరిగిందన్నారు. చింతకాని, ముదిగొండ, బోనకల్ మండలాల్లో ధాన్యం కొనుగోలు కొంత మేరకు పెండింగ్‌లో ఉందని, మరో వారం రోజుల్లో పూర్తిస్థాయిలో కొనుగోళ్లు పూర్తి చేస్తామని తెలిపారు. ధాన్యం రవాణా కోసం ఎవరికి ఎలాంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సీరియల్ నెంబర్ వారీగా లారీలను పంపిస్తూ రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి చేసుకునే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ధాన్యం రవాణా కోసం డబ్బులు అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రెడ్కో ఎండీ అనిల, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువాళ్ళ దుర్గాప్రసాద్, ఎన్‌పీడీసీఎల్ ఎస్ ఈ శ్రీనివాస చారి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుజాతి గౌరవాన్ని చాటిన మహానేత ఎన్‌టీఆర్...

**– మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని, మే -28, నేటిశుభోదయ :తెలుగుజాతి గౌరవాన్ని చాటిన మహానేత స్వర్గీయ ఎన్‌టీ రామారావు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని మంథని బొక్కలవాగుపై ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. సినీ రంగంలో నటనకు కొత్త నిర్వచనం ఇచ్చిన ఎన్టీఆర్, రాజకీయాల్లో సామాన్యుడి స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికి తెలుగుప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప నాయకులు ఎన్‌టీఆర్ అని, ఆయన సేవలను మరిచిపోరని ఆయన ఈసందర్బంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో శంకర్ లాల్, పుప్పాల తిరుపతి, శంకర్ గౌడ్, సమ్మయ్య, వంశీ, తెలుగు దేశం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చింతూరులో ఘనంగా ఎన్. టి. ఆర్. 103 వ జయంతి



చింతూరు, నేటి శుభోదయ :: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలను చింతూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి ఘన నివాళి అర్పించారు. ఎన్. టీ. ఆర్ ఆశ సాధనకోసమం, పెద ప్రజల అభ్యున్నతి కోసం అందరూ కృషి చేయాలని ప్రతి కార్యకర్త పార్టీ ఎదుగుదలను కృషి అని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో మాజి మండల అధ్యక్షులు ఓబిల్లనేని రామారావు చౌదరి, ఇళ్ల చిన్నరెడ్డి, మండల కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు క్లస్టర్ ఇంచార్జి నరసింహారావు, పొదిలి రామారావు, ముత్యాల శ్రీరామ్ ముత్యాల భవాని , మంగవేణి, జానీ, సురేష్, ప్రసంగి, సోడే శ్రీను, సల్మాన్ రాజు, సాయిబాబా,కట్ట శంకర్, సత్యవతి, రాములమ్మ,ఫాతిమా శాంతా, అప్పలరాజు, నూకచారి, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐలుగా ప్రమోషన్ పొందిన నరసింహులు శెట్టి, శ్రీనివాస్

**అభినందనలు తెలిపిన షాద్‌నగర్ డీసీపీ శిరీష రాఘవేందర్**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 28:కేశంపేట్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐలుగా విధులు నిర్వహిస్తున్న నరసింహులు శెట్టి మరియు శ్రీనివాస్‌లకు ప్రభుత్వం ఎస్ఐలుగా ప్రమోషన్ కల్పించింది. ఇటీవల నిర్వహించిన పోలీస్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం వీరిని హైదరాబాద్‌లో ఎస్ఐలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా షాద్‌నగర్ డీసీపీ శిరీష రాఘవేందర్ గురువారం నరసింహులు శెట్టి, శ్రీనివాస్‌లను ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, ప్రజలకు అందించిన సేవలు, పోలీస్ శాఖ పట్ల అంకితభావంతో పనిచేసినందుకు ఈ ప్రమోషన్ దక్కడం ఆనందకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రమోషన్ పొందిన అధికారులు మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ శాఖ ప్రతిష్ఠను నిలబెట్టే విధంగా నిబద్ధతతో పనిచేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సహచర పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు నరసింహులు శెట్టి మరియు శ్రీనివాస్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్

**– ఆయన సేవలు అజరామరం**

**– పేదల పక్షపాతిగా చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించిన మహానేత– ఖమ్మంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు– ఘనంగా నివాళులర్పించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, అటు వెండితెరపై, ఇటు రాజకీయాల్లో మకుటం లేని రారాజుగా వెలుగొందిన విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సేవలు తెలుగు జాతి ఉన్నంతకాలం చిరస్మరణీయంగా నిలిచిపోతాయని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు కీర్తించారు. ఆ మహనీయుని జయంతిని పురస్కరించుకుని గురువారం ఖమ్మం నగరంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి, భక్తిశ్రద్ధలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పీఠం వరకు సగర్వంగా చాటిచెప్పిన ఆదర్శమూర్తి అని ప్రశంసించారు. సినీ రంగంలో ఎన్నో పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాల్లో అద్భుతమైన పాత్రలు



పోషించి విశ్వవిఖ్యాత నట సార్వభౌముడిగా కీర్తి గడించారని, అదే స్ఫూర్తితో రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజానాయకుడిగా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ పేరు సంపాదించుకున్నారని ఉద్ఘాటించారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎన్టీఆర్ అప్పట్లో ప్రవేశపెట్టిన విప్లవాత్మకమైన పథకాలు నేటికీ ఆదర్శనీయమని ఆయన గుర్తుచేశారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా గృహాలు, పేదలకు వస్త్రాల పంపిణీ వంటి పథకాల ద్వారా ఆయన ప్రజల మనిషిగా, పేదల పక్షపాతిగా నీరాజనాలు అందుకున్నారని పేర్కొన్నారు. అలుపెరగని ఆ మహానేత జీవితం, ఆయన ఆశయాలు, క్రమశిక్షణ నేటి యువతరానికి, భావి నాయకులకు ఎంతో స్ఫూర్తిదాయకమని పిలుపునిచ్చారు. ఆయన చూపిన బాటలో నడిచి సమాజ శ్రేయస్సుకు కృషి చేయడమే ఎన్టీఆర్‌కు మనం అర్పించే అసలైన నివాళి అని నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోంగూర వెంకటేశ్వరావు, రుద్ర ప్రదీప్, మందడపు సుబ్బారావు, నక్క రవి గౌడ్, బోయినపల్లి సురేష్, ఆర్ వి ఎస్ యాదవ్, దనేకుల వెంకటనారాయణ, రుద్ర గాని మాధవ్ ,శాసనాల సాయిరాం, బోయినపల్లి సురేష్ శెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణప్రాంతం పై తప్పుడు ప్రచారం మానుకోండి!

**–బక్కని నరసింహులు తెలంగాణప్రాంతం పై తప్పుడు ప్రచారం మానుకోండి ...మీ గౌరవాన్ని కాపాడుకోండి ..**



నేటిశుభోదయ: తలకొండపల్లి: తెలంగాణ అనే పదం డిక్షనరీలో లేదని, అవహేళనగా మాట్లాడి మూడు కోట్ల మంది తెలంగాణ ప్రజల మనసును గాయపరిచిన మాజీ శాసనసభ్యులు బక్కని నరసింహులును తెలంగాణ ప్రజలు క్షమించరని బిఆర్ఎస్ యువ నాయకుడు వానరాసి వెంకటేష్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతంలో పుట్టి పెరిగి ఈ ప్రాంతంలో శాసనసభ్యులుగా చేసి సకల శాస్త్రాలు తమరికి తెలిసిన ఏమి లాభం పదవుల కోసం, ఆంధ్రా నాయకుల మెప్పుకోసం భజనలు చేయడం మీ వ్యక్తిగతం, కానీ మీ స్వార్థం కోసం తెలంగాణ పై విష ప్రచారం మానుకోవాలని, ఎంతోమంది తొలిదశ మరియు మలిదశ తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ కోసం పోరాటం చేసి అమరులయ్యారు., మరియు తెలంగాణ సాయుధ పోరాటం చేసి తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసినటువంటి వారి ఆత్మ క్షో భిస్తుందని వానరాసి వెంకటేష్ అన్నారు. ప్రాంతాలు భేదాలు మరిచి అన్యోన్యంగా కలిసి ఉన్న ఈ సందర్భంలో రాజకీయ నాయకుల స్వలాభం కోసం తెలంగాణ ప్రాంతంలో చిచ్చు పెట్టొద్దని హి తవు పలికారు. షాద్నగర్ నియోజకవర్గం శాసనసభ్యులుగా పని చేసినటువంటి బక్కని నర్సింలు అంటే పార్టీలకతీతంగా మంచి గౌరవం ఉంది. అందరితో ఆప్యాయంగా మాట్లాడే నాయకులు తెలంగాణ ప్రాంతం పై కాకుండా మిగతా విషయాలు మాట్లాడి రాజకీయ పదవులు పొందవచ్చునని మాకు అభ్యంతరం లేదని వానరసి వెంకటేష్ తెలిపారు.

## ఘనంగా బి ఆర్ ఎస్ నేత మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు..

**పాల్గొన్న బేరి రామచందర్ యాదవ్.**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు పాపి రెడ్డి కాలని లో గల మల్టీ పర్పస్ పంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారబోయిన రవి యాదవ్ మునుముందు ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా భగవంతుని వేడుకొంటూ రవి యాదవ్ యువతరం రాజకీయంలోకి రావాలి మంచి పరిపాలన అందించాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ బహుజనులకు రాజ్యాధికార ఫలాలు అందాలని అన్నారు భేరి రామచంద్ర యాదవ్. యువతకు రాజకీయలో ముందుకు రాణించాలని నేటి సమాజంలో యువత మంచి ఆలోచన తోటి మంచి రాజకీయంతో పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, గోపి నగర్ బిసి నాయకులు నరసింహ గౌడ్ వెంకటేష్ మేస్త్రి, సందీప్ యాదవ్, రాజు గౌడ్, మేదరి మహేంద్ర సంఘం వెంకట్, గోపాల్ యాదవ్, రాజు యాదవ్, కిరణ్ ముదిరాజ్, శేరిలింగంపల్లి డివిజన్ లో ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు మహిళా సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని మార బోయిన రవికుమార్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రాబోవు కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి అవసరం

**:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.**



రాజేంద్రనగర్,మే28(నేటి శుభోదయ):రాబోవు కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఘనంగా గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. గురువారంమైలార్దేవ్‌పల్లిలోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో కాటేదన్,మైలార్దేవ్‌పల్లి డివిజన్ స్థాయి నాయకులు,మహిళా నాయకురాళ్లతో ఒక ముఖ్యమైన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో నాయకులు,కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. ప్రతి బూత్ లెవెల్ మెంబర్లను గుర్తించి, బూత్ కమిటీలను వేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. రానున్న ఎన్నికల్లో పార్టీ నిలబెట్టే అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి ఖచ్చితంగా తగిన గుర్తింపు, మంచి స్థానాలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి,రాబోయే ఎన్నికల్లో విజయానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి. శ్రమించిన ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుంది. ఈ కార్యక్రమంలో మైలార్దేవపల్లి డివిజన్ ప్రెసిడెంట్ ఎన్ ధనుంజయ,టి ప్రేమ్ గౌడ్,మాధవరెడ్డి,సరికొండ వెంకటేష్,సుధాకర్ గౌడ్,సాయి రెడ్డి,నరసింహ యాదవ్,భాషా,శ్రీనివాస్ సుధాకర్,సనావుల,అడిగే అర్జున్ సానం జీవన్ గౌడ్ హరిచరణ్ గట్టయ్య యాదయ్య,రాజ్ కుమార్,సోమ శ్రీనివాస్, ఓం ప్రకాష్, గోపి, బాబురావు, జగదీష్,గణేష్, జైపాల్, నారాయణ, అనంతం గౌడ్, పూరి గోపాల్, కృష్ణ, శ్రీనివాస్, సోమశిల అనిల్,పూల వెంకటేష్,పవన్, అనిల్, పెంటి మల్లేష్,ఏసు శేఖర్, నాని, కిషోర్, రాంబాబు, జగదీష్, సురేష్, బండారి యాదగిరి,రాము, ప్రభాకర్ నాయుడు,యాదిరెడ్డి,శ్రీకాంత్ యాదవ్,అర్జున్, సహదేవ్, బాబన్న, మధుకర్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, కిషోర్, ఆంజనేయులు,శరణమ్మ, లలిత,లావణ్య,నిర్మల, బూదిలేవి రాధా,నీలం అనిత, మన్నెమ్మ, సుగుణమ్మ, ఇతర ముఖ్య నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గజ్వేల్ లో బిజెపి బలోపేతం చేయాలి..

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు**



గజ్వేల్, 28 మే 2026 : నేటి శుభోదయ:తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు శ్రీ రాంచందర్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది తెలంగాణ రైతన్న కష్టాలు చూసి కదిలిన బిజెపి నాయకుల బృందం చేసిన "రైతు గోస – బీజేపీ భరోసా" కార్యక్రమం మూడు రోజులుగా విజయవంతమైన సందర్భంగా బిజెపి రాష్ట్ర రథసారధి శ్రీ రాం చందర్ రావును శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా రాం చందర్ రావు గజ్వేల్ నియోజకవర్గం బీజేపీని బలోపేతం చేయాలనీ సూచించారు నియోజకవర్గంలో సమస్యలపై పార్టీ నాయకులు పోరాడుతున్నా తీరుని ఆయన అభినందించారు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే ప్రజల మద్దతు లభిస్తుంది అది బిజెపి బలోపేతానికి దోహదం చేస్తుందిని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మాజీ సర్పంచ్ నత్తి మల్లేశం ముదిరాజ్, గజ్వేల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, బిజెపి గజ్వేల్, తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్లు రోట్టెల శ్రీనివాస్, చందా అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న దుద్దిళ్ళ శ్రీను బాబు



మంథని, మే 28, నేటి శుభోదయ: మంథని పట్టణంలోని నృసింహ శివ కిరణ్ గార్డెన్స్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మంథని నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, రాబోయే పార్టీ కార్యక్రమాలు, గ్రామ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసే అంశాలపై నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు. అలాగే నియోజకవర్గంలోని బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) మరియు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో బీఎల్ఏల బాధ్యతలు, ఓటరు జాబితా పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో చేర్చడం, తప్పుల సవరణ, డూప్లికేట్ మరియు అనర్హ ఓట్ల గుర్తింపు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.అదేవిధంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు–చేర్పులు,



తొలగింపుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇంటింటి పరిశీలనలో బీఎల్ఏలు పాటించాల్సిన విధానాలపై చర్చించారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని, ఎస్ఐఆర్ ప్రక్రియలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని దుద్దిళ్ళ శ్రీను బాబు సూచించారు. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఓటరు నమోదు ప్రక్రియను సులభతరం చేయడంలో బీఎల్ఏలు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై ప్రత్యేక దృష్టి సారించాలని దుద్దిళ్ళ శ్రీను బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఎల్ఏలు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# రామగోపాల్‌పేట్ ఏఎస్ఐ రమణాచారి రిటైర్మెంట్

**సంతోషంగా విశ్రాంత జీవితం గడపాలని డీసీపీ సూచన**



సికింద్రాబాద్ : రామగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రమణాచారి విశ్రాంత జీవితాన్ని సంతోషంగా గడపాలని అదనపు డీసీపీ నర్సయ్య ఆకాంక్షించారు. గురువారం రామగోపాల్‌పేట్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన ఏఎస్ఐ రమణాచారి రిటైర్మెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 35 సంవత్సరాలు పోలీస్ శాఖలో సేవలందించి విడుదలైన రమణాచారి ఇకపై కుటుంబ సభ్యులతో గడపాలని సూచించారు. ఒకే వేళ ఇంట్లో ఉండి బోర్ ఫీలైతే ఎస్పీఓగా తిరిగి విధుల్లోకి రావచ్చని ఆయన చమత్కరించారు. విధుల్లో ఇప్పటి వరకు 25 అవార్డులను సాధించడం గొప్ప విషయమని కొనియాడారు.కార్యక్రమంలో ఏసీపీ శ్రీధర్, సుబ్బయ్య, యాదగిరి, సీఐలు సురేష్ కుమార్, రవి కుమార్, ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలతోనే యువతలో నూతనోత్తేజం

- పెద్దమారూర్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్సై, తహసీల్దార్
- చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపు



వనపర్తి జిల్లాచిన్నంబావి, మే 28 : (నేటి శోభోదయ ప్రతినిధి)క్రీడలు యువతలో నూతనోత్తేజాన్ని నింపుతాయని, గ్రామీణ క్రీడాకారులు తమ ప్రతిభను చాటి ఉన్నత స్థాయికి ఎదగాలని స్థానిక ఎస్సై రామన్ గౌడ్, తహసీల్దార్ శ్రీనివాస్ ఆకాంక్షించారు. మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో ఆర్గనైజర్లు రాజ్‌కుమార్, లోకేష్ ఆధ్వర్యంలో, స్పాన్సర్ల సహకారంతో ఏర్పాటు చేసిన "పెద్దమారూర్ ప్రీమియర్ లీగ్" క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం వారు గ్రామ సర్పంచ్ కేతపగ జయమ్మ–లక్ష్మయ్యలతో కలిసి ఘనంగా ప్రారంభించారు.ముందుగా మైదానంలో టాస్ వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించిన అధికారులు, అనంతరం క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై, తహసీల్దార్ కాసేపు బ్యాటింగ్ చేసి యువతను ఎంతగానో ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎస్సై రామన్ గౌడ్ మాట్లాడుతూ.. నేటి యువత మద్యం, ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని హితవు పలికారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల క్రీడాకారుల్లో స్ఫూర్తి పెరుగుతుందన్నారు. యువకులు క్రీడా నైపుణ్యంతో గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు మరియు స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్న

**ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్**

వరంగల్ ప్రతినిధి, మే 28 (నేటి శుభోదయ(తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగాన్ని పటిష్టం చేసేందుకు అధిష్టానం కీలక నాయకులను నియమించింది. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ఐదు జిల్లాలకు (వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్, ములుగు) కొత్త ఎస్సీ సెల్ (విభాగం) చైర్మన్లను నియమించారు. రాష్ట్రంలో వెనుకబడిన షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలనుసారంతో హైదరాబాద్ గాంధీ భవన్‌లోని 21న శుక్రవారం మానకొండూరు ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్రంలోని 33 జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్.జిల్లా చైర్మన్ల నియామకం చేశారు. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా నుంచి 14వ డివిజన్ పరిధిలోని మధుర నగర్ కాలనీకి చెందిన చిలువేరు శ్రీనివాస్ ను ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులుగా ప్రకటించారు.అనంతరం జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ పాల్ గౌతమ్ నేతృత్వంలో ఏఐసీసీ సెంట్రల్ ఢిల్లీ కార్యాలయంలో ఒక్కరోజు జాతీయ సదస్సు నిర్వహించారు, ఈ సదస్సుకు జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, పార్టీ భవిష్యత్తు ప్రణాళిక, మరియు దళితుల పాత్ర పై సుదీర్ఘ ఉపన్యాసం చేశారు, ఈ నేపథ్యంలో, ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులుగా చిలువేరు శ్రీనివాస్ కు నియమక పత్రాన్ని అందించారు.

మంత్రి, ఎమ్మెల్యేల, ఎమ్మెల్సీ డిసిసికి ధన్యవాదాలు

ఈ సందర్భంగా శ్రీనివాస్ తనకు ఈ పదవికి సహకరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజ్ మంత్రి, కొండా దంపతులు,మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య,మరియు పరకాల ఎమ్మెల్యే,రేవూరి ప్రకాష్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎమ్మెల్యేలందరికీ,



అలాగే ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు చిలువేరి శ్రీనివాస్ గురువారం హనుమకొండ సుబేదారిలో ఎమ్మెల్యే కార్యాలయంలో కె ఆర్ నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఎమ్మెల్యే. శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీటు అందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు. సయ్యద్ ఇంతియాజ్, మణికంఠ కాలనీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచ శ్రీనివాస్, సాయి గణేష్ నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుసా మహేష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.అనంతరం చిలువేరు శ్రీనివాస్ మాట్లాడుతూ..ఎస్సీ విభాగంలో పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిబద్ధతతో కష్టపడి పనిచేయడం మా లక్ష్యం. పార్టీ సిద్ధాంతాలను,, ప్రజల్లోకి తీసుకెళ్తూ, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషిచేయడం

అభినందనీయమన్నారు.

పార్టీలో సమర్థవంతంగా పనిచేయడానికి కొన్ని ముఖ్యమైన సూచనలు:

### సమన్వయం:

పార్టీలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమన్వయంతో పనిచేస్తాని తెలిపారు.

### ప్రజా సమస్యలపై పోరాటం:


ఎస్సీ వర్గాలకు సంబంధించిన సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.

### కార్యకర్తల భాగస్వామ్యం:

క్షేత్రస్థాయిలో యువతను, కార్యకర్తలను భాగస్వామ్యం చేస్తూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లడం.మరియు మండల, గ్రామాల ఎస్సీ విభాగం కమిటీలను పునరుద్ధిస్తామని అన్నారు.సామాజిక న్యాయం, బడుగువర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ పదవితో మరింత బాధ్యత నాపై పెరిగిందని నాకు సహయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు ఆయన తెలియజేశారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం విజయవంతం

**– జిల్లా కార్యవర్గ సభ్యులుఏనుగు గాంధీ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా బోనకల్ మండలం పరిధిలో గల బ్రాహ్మణపల్లి గ్రామంలో పార్టీ సభ్యత్వాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఏనుగు గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం బడుగు బలహీన వర్గాలు అయిన కార్మిక, కర్షక వర్గాలను దేశంలో ఉన్న అన్ని వెనకబడిన వర్గాలు అన్నిటిని కూడా మోసం చేస్తూ ప్రకటనలకే పరిమితం అవుతూ పరిపాలన కాలం ఎల్లబుచ్చుతున్నారు అని తెలిపారు. ఒకవైపు ఆర్థికమాంద్యం , పేదలపై మరింత భారం పడే విధంగా గ్యాస్, డీజిల్, పెట్రోల్ నిత్యావసర వస్తువు ధరలు నిరంతరం పెంచుకుంటూ జిఎస్టి ల పేరుతో ప్రజల సొమ్మును దోచుకుంటున్న కేంద్ర ప్రభుత్వం ఒకవైపు, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కూడా పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. కేవలం ఆర్టీసీ ఉచిత బస్సు తప్ప ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేని ప్రభుత్వంగా ప్రజా ప్రభుత్వం ప్రజల నుండి వ్యతిరేకత మూటగట్టుకుంది అని చెప్పారు. రెండున్నర సంవత్సరం కాలవ్యవధిలో 6 గ్యారంటీలు అమలు చేయలేక చేతులు పైకెత్తింది. ఈ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండో కూడా ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తూ ఒకవైపు విద్యార్థినీ, విద్యార్థులు పోస్ట్ గ్రాడ్యేటు పూర్తిచేసుకుని ఉద్యోగం కోసం నోటిఫికేషన్లు విడుదల కాక నిరుద్యోగం పెరుగుతూ నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక నిరంతరం పెరుగుతూ చెడు వ్యసనాల వైపు ఆకర్షితులవుతూ గంజాయి స్మార్టింగ్ మత్తు పదార్థాలకు బానిసలు అవుతూ రాష్ట్రంలో దొంగతనాలు ఆడపిల్లలపై దాడులు, లా అండ్ ఆర్డర్ పూర్తిగా వైఫల్యం చెందాయి అని తెలిపారు. ప్రతి పౌరుడు బాధ్యతగా దేశంలో జరుగు తున్నటువంటి రుగ్మతలను ఎప్పటికప్పుడు నిరంతరం అధ్యయనం చేస్తూ ప్రభుత్వాల పనితీరును ప్రజల వద్దకు చేర్చే విధంగా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అందరూ కూడా సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యంగల ఆనంద్రావు , బ్రాహ్మణపల్లి శాఖ కార్యదర్శి గుడిదె కృష్ణ,సహాయ కార్యదర్శి చావా గోపాలకృష్ణ, ఉప సర్పంచ్ ఏలూరి రమేష్, మాజి ఎంపిటిసి కొంగర రామారావు, సిపిఐ సభ్యులు మడుపల్లి వెంకటేశ్వర్లు, మందడపు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.


# రూ.1.50కోట్లతో చింతల చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు

**చెరువును మరింత ఆధునీకరించి, సుందరంగా తీర్చిదిద్దుతాం.**

**ప్రాంత ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేలా ప్రణాళికలు.**

**చెరువు అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం.**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 28,( నేటి శుభోదయ),చుంచుపల్లి మండల, విద్యానగర్ పంచాయతీ పరిధిలోని చింతల చెరువు చుట్టూ రూ.1.50కోట్లతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి జరుగుతోందని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే ప్రభుత్వానికి పంపి అనుమతులు మంజూరు చేయించడం జరిగిందని, నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం ఆయన చింతల చెరువును క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతల చెరువును మరింత ఆధునీకరించి, అద్భుతంగా సుందరీకరిస్తామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. స్థానికులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి, సర్పంచి శాంతి శ్రీ, భాగం నాగమణి, మాధవరావు, తాటి కృష్ణవేణి, ఏపూరి కృష్ణమూర్తి, కె రామారావు, కృష్ణ, నర్సింహారావు, సురేష్, గంగయ్య, భద్రం, ప్రసాద్, చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# త్యాగాలకు చిహ్నామే బక్రీద్ పండుగ

**– త్యాగలకు సదా సిద్ధంగా ఉండాలి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పట్టణ త్రీ టౌన్ ప్రాంతంలో బక్రీద్ పండుగ సందర్భంగా వేలాది మందిగా ప్రార్థనలో పాల్గొన్నారు. హఫీస్ మహమ్మద్ సర్దార్ రాజా ఇమామ్ ఖదీవ్ గా ప్రార్థనలు చేయించారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు బక్రీద్ ప్రార్థనలో పాల్గొని యావత్ ముస్లిం సోదరులు త్యాగాలకు గుర్తుగా బక్రీదు పండుగ దేశ వ్యాప్తంగా జరుపుకుంటారని ప్రపంచ మానవాళి సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాల వలన మానవాళికి విపరీతమైన నష్టం జరుగుతుందని శాంతి సౌభ్రా తృత్వాలు నెలకొలిపి శాంతియుతంగా ప్రజలు జీవనం సాగించే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. బక్రీద్ ప్రార్థనల స్థలాలను మరియు కబరస్థానను ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ వారి ఆదేశానుసారం సిబ్బంది గత ఐదు రోజులుగా శ్రమించి ప్రార్థనల కు అనుకూలంగా అందించిన కార్పొరేషన్ సిబ్బందికి పోలీసు వారికి రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రీన్ ఎనర్జీ హబ్ గా తెలంగాణ

**ప్రజా పాలనలో 'సౌర' క్రాంతి'**

**బోనకల్, కొడంగల్ మండలాల్లో సంపూర్ణ సోలరైజేషన్**



రాథోడ్, బోనకల్, మే, 28 :: రాష్ట్రవ్యాప్తంగా పర్యావరణ హిత ఇంధన వనరులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం గర్లపాడు గ్రామంలో మీడియాతో మాట్లాడారు. అంతకుముందు చిన్నబీరవల్లి గ్రామంలో మోడల్ సోలార్ విలేజ్ లో భాగంగా ఈ ఇంటింటి పైకప్పు పై ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్తుని ప్రారంభించారు. తరువాత గార్లపాడు గ్రామంలో రైతు వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసుకున్న సోలార్ పంపుసెట్లను ఆయన ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా బోనకల్, కొడంగల్ మండలాలను పైలట్ ప్రాజెక్టు కింద సంపూర్ణ సోలరైజేషన్ మండలాలుగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రైతుల పొలాల్లో ఏర్పాటు చేసిన సోలార్ పవర్ పంప్ సెట్ల పనితీరును ఆయన పరిశీలించారు. ఇవి కేవలం నీటిని అందించడమే కాకుండా, మిగులు విద్యుత్ ద్వారా రైతులకు అదనపు ఆదాయాన్ని అందిస్తాయని డిప్యూటీ సీఎం చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటును తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. దీనివల్ల కరెంటు ఖర్చు తగ్గడమే కాకుండా, నెలవారీగా సుమారు ?500 వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు. రెడ్కో సంస్థ రూపొందించిన ప్రత్యేక సోలార్ షెడ్లను ఆయన అభినందించారు. ఇవి పొలాల్లో విద్యుత్ ఉత్పత్తి చేయడమే కాకుండా, రైతులకు విశ్రాంతి గదులుగా, సామాగ్రి దాచుకునే షెడ్లుగా ఉపయోగపడతాయన్నారు. రైతులకు సాగుతో పాటు విద్యుత్ ద్వారా ఆదాయం రావాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని.. ఆ సంకల్పంతోనే పని చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. బోనకల్ మండలంలో రూఫ్ టాప్ సోలార్ పనులు 40% నుంచి 50% వరకు పూర్తయ్యాయని అన్నారు. అగ్రికల్చర్ పంప్ సెట్ల ఏర్పాటు ప్రక్రియ వేగంగా జరుగుతోందని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చే దిశగా ఈ ప్రాజెక్టులు మైలురాళ్లుగా నిలుస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత:ఎర్రుపాలెం మండలంలోని వెంకటాపురం గ్రామంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మరొకసారి ఆయన గుర్తు చేశారు. ఈ ప్లాంట్ల నిర్వహణ, యాజమాన్య బాధ్యతలను మహిళలే చూసుకుంటూ స్వయం సమృద్ధి సాధించేలా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని చెప్పారు. ఈ సోలార్ ప్రాజెక్టు ద్వారా మహిళా సంఘాలకు ఏడాదికి 4.5 నుంచి 5 లక్షల రూపాయల వరకు ఆదాయం వస్తుందని ఆయన తెలిపారు. (రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో రెండు 1,000 మెగావాట్ల సోలార్ విద్యుత్తును ఇందిరా మహిళా శక్తి సంఘాలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.) సోలార్ మోడల్ గ్రామాలు:రాష్ట్రంలో దాదాపు 81 గ్రామాలను మోడల్ సోలార్ గ్రామాలుగా ప్రకటించి, అక్కడ పనులు వేగంగా చేపడుతున్నారు. రైతులు, గృహ వినియోగదారులు ఈ సోలార్ పథకాలను వినియోగించుకుని, పంటతో పాటు విద్యుత్ ద్వారా ఆదాయం పొందాలని ఆయన పిలుపునిచ్చారు.విద్యుత్ రంగంలో సంస్కరణలు:నాణ్యమైన విద్యుత్తును అందించడం ద్వారా వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో ఉత్పత్తిని పెంచాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ప్రజాప్రభుత్వం విద్యుత్ రంగంలో నిరంతరం పరిశోధనలు చేస్తూ, అధునాతన సాంకేతికతను ప్రజలకు చేరువ చేస్తోందని తిప్పారు. ముఖ్యంగా రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రాధాన్యతని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ వినియోగం: రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగినప్పటికీ ప్రభుత్వం తీసుకున్న పకడ్బందీ చర్యల వల్ల ఎక్కడా అంతరాయం కలగలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. 2023-24లో విద్యుత్ పీక్ డిమాండ్ 15,000 మెగావాట్లు ఉండగా, ప్రస్తుతం అది 18,542 మెగావాట్లకు చేరుకుందన్నారు. కేవలం రెండున్నర ఏళ్లలోనే సుమారు 3,542 మెగావాట్ల అదనపు డిమాండ్ పెరిగినా.. ప్రజలకు ఎక్కడ పవర్ కట్లు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన వివరించారు. ముందస్తు ప్రణాళిక: ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను బలోపేతం చేయడం, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, విద్యుత్ ఉత్పత్తిని అంచనాలకు అనుగుణంగా పెంచడం జరిగిందని ఆయన చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్ల వల్ల ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించగలుగుతున్నామని ఆయన తెలిపారు.వ్యవసాయ అభివృద్ధి: నాణ్యమైన విద్యుత్ సరఫరా వల్ల రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి భారీగా పెరిగిందన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ దార్శనికతకు నిదర్శనమని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది: ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారు.